

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


పారిశ్రామిక రంగానికి భారీ ప్రోత్సాహకం
10



2



# కలెక్టర్లే.. బ్రాండ్ అంబాసిడర్లు!

- ప్రభుత్వ విధానం.. 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్'
- నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు
- విమర్శలకు బెదిరేది లేదు... పీపీపీతోనే మెరుగైన వైద్యసేవలు
- 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




*జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలి. ప్రభుత్వంపై సానుకూలతకు అధికారులే కీలకపాత్ర వహించాలి. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకునేలా... ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాల్సిన బాధ్యత మీదే. పొలిటికల్ గవర్నెన్సు అనేది పాలనకు కీలక ఘట్టం. కలెక్టర్లు తమ ప్రతిభతో ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పని చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఇకనుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ఆశిస్తున్నా. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నాను. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరుకు స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానం. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉంది. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలనూ వినియోగించుకోండి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలి. నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడి కాకూడదు. అర్థవంతమైన సమీక్షలు, చర్చలు సాగాలి. అంతిమంగా.. ప్రజల్లో సంతృప్తస్థాయి పెరిగేలా పౌరసేవలు అందించాలి.*


సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైన 5వ జిల్లా కలెక్టర్ల సదస్సుకు హాజరైన మంత్రులు


సమావేశానికి హాజరైన కార్యదర్శులు, హెచ్‌వోడీలు, వివిధ జిల్లాల కలెక్టర్లు


9

## పట్టు రైతుకు కూటమి అండ

- పెండింగ్ నిధుల విడుదలతో మేలు: మంత్రి అచ్చెన్న


9

## ఫిబ్రవరిలో నేషనల్ టూరిజం మార్ట్


- ఏడీటీవోలతో ప్రభుత్వం ఎంవోయూ: మంత్రి దుర్గేష్

## హిందూ సమాజానికి జగన్ క్షమాపణ చెప్పాలి



- చిన్న కేస్ అని అవహేళన చేస్తారా?
- లక్షల కోట్లు కొల్లగొడితేనే పెద్ద నేరమా?
- ఏ ఉద్దేశంతో అన్నారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

10



మహిళల వన్డే ప్రపంచ కప్‌లో అద్భుత ప్రదర్శన ఇచ్చిన మహిళా క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తోన్న విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్. -కథనం 6వ పేజీలో

### కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్యాంశాలు

## పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీలు



- ప్రభుత్వమే నిబంధనలు పెడుతుంది... నిర్దేశిస్తుంది
- విమర్శలకు భయపడం.. ప్రజలకు వాస్తవాలు చెబుతాం
- 5వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు స్పష్టత

## పరీక్ష రాసిన విద్యార్థిలా ఫలితాలకై ఎదురు చూస్తా

- సర్వీస్ సెక్టార్ల త్రైమాసిక ఫలితాలపై సీఎం వ్యాఖ్య
- శాఖల ప్రగతిపై ప్రజెంటేషన్లు ఇచ్చిన ఉన్నతాధికారులు




## లక్ష్యం.. జీరో టాలరెన్స్!

- ఇక జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు
- గ్రీవెన్స్‌లు తగ్గితే.. పాలన బాగున్నట్లు...
- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సీఎం చంద్రబాబు

మరిన్ని కథనాలు లోపలి పేజీలలో..

చైతన్యరథం

# కలెక్టర్లే.. బ్రాండ్ అంబాసిడర్లు!





- ప్రభుత్వ విధానం.. 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్'
- నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు
- విమర్శలకు బెదిరేది లేదు... పీపీపీతోనే మెరుగైన వైద్యసేవలు
- 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని, ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్రగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకునేలా... ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం సూచించారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నానని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇకనుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజులపాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో బుధవారం వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని, నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడిగా సాగకుండా... అర్థవంతమైన సమీక్షలు, చర్చలు జరపాలన్నారు. ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరారు.

## ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి

ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్దతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటంలాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం. రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుపెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది.

ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్దనుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి, సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి" అని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు.

## పరిపాలనలో పవన్, లోకేష్ భేష్

ఇళ్లులేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలా చర్చించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమన్నారు. మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నాం... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోటుపాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం అన్నారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డులేదని ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే... అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ.3.9 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి వేరే రంగంనుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని, మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని ప్రశంసించారు. గత పాలకుల నిర్వాకంవల్ల నిర్వీర్యమైన కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ పునరుద్ధరించామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## సూపర్ సిక్స్... సూపర్ సక్సెస్

"సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో ఒక్కో రైతుకు రూ.14 వేలు ఇచ్చాం. దీపం-2.0, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేశాం. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీ4 ద్వారా పేదలకు చేయూత అందించటమే లక్ష్యం. ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

## వేగంగా అనుమతులు మన లక్ష్యం

విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటివరకు రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయన్నారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూకేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సీఎం సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చామని... పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రంగాల్లోనూ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ అమలైతే జీఎస్డీపీలో 15 శాతం వృద్ధి సాధ్యమేనని సీఎం స్పష్టం చేశారు. నీటి భద్రత, ఉద్యోగాల కల్పన, అగ్రిటెక్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఈ వృద్ధిని సులభంగా సాధించవచ్చన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుస్థిరమైన పాలన అందిస్తున్నారని, ఇప్పుడు ప్రపంచం అంతా భారత్ గురించి ఆలోచన చేయకుండా ముందుకు వెళ్లటంలేదని సీఎం అన్నారు. నాలెడ్జ్ ఎకానమీకి వెన్నుముక ఐటీ రంగమని... ఇందుకు అవసరమైన ఐటీ నిపుణులకు రాష్ట్రంలో లోటు లేదని సీఎం స్పష్టం చేశారు.

## పీపీపీలో నిర్మిస్తే.. ప్రైవేట్‌పరం కాదు

జిల్లా కలెక్టర్ల సమావేశంలో పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం స్పష్టతనిచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటుపరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని... అయితే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని స్పష్టం చేశారు. 70 శాతంమందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లోనే అందుతున్నాయని, సీట్లు కూడా పెరిగినట్టు వివరించారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని, అవే డబ్బులతో రెండు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి ఉండేదన్నారు. రుషికొండ ప్యాలెస్ నిర్వహణ ఇప్పుడు ప్రభుత్వానికి భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోందని వివరించారు. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారని... అలాగని అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా? అని సీఎం ప్రశ్నించారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని, వాస్తవాలన్నీ ప్రజలకు తెలియచేయాలన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు చాలా ఉన్నాయని, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేవారని సీఎం ఎద్దేవా చేశారు. 13, 14 శాతంమేర అత్యధిక వడ్డీలతో అప్పులు తెచ్చి సమస్యలు సృష్టించారని, అనాలోచిత విధానాలతో అనవసరపు ఖర్చు పెరిగిందన్నారు. ఇప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులు రీ-షెడ్యూలు చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. చివరికి గత ప్రభుత్వంనుంచి వారసత్వంగా వచ్చిన 70శాతం ధ్వంసమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో మరమ్మతులు చేసి, కొత్తగా రోడ్లు వేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం

**ప్రభుత్వమే నిబంధనలు పెడుతుంది... నిర్దేశిస్తుంది**

**పీపీపీ పద్ధతిలో రోడ్లువేస్తే.. ప్రైవేట్ రోడ్లవుతాయా?**

**విమర్శలకు భయపడం.. ప్రజలకు వాస్తవాలు చెబుతాం**

**5వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు స్పష్టత**



అమరావతి (చైతన్య రథం): పీపీపీ విధానంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలపై జరుగుతున్న దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు స్పష్టతనిచ్చారు. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నా... అవి ప్రభుత్వ కాలేజీల పేరిటే నడుస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బుధవారం 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజీల నిర్మాణంపై స్పందించారు. "పీపీపీ విధానంలో మెరుగైన సేవలు అందుతాయి. వైద్య కళాశాలలు ప్రైవేటుపరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారు. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయి. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది. 70 శాతంమందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లో సీట్లు అందుతాయి. సీట్లు కూడా పెరుగుతాయి. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారు. ఆ డబ్బుంటే రెండు మెడికల్ కాలేజీలను నిర్మించుకునేవాళ్లం. రుషికొండ ప్యాలెస్ ఇప్పుడు ఓ వైట్ ఎలిఫెంట్‌గా మారింది. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోంది. విమర్శలు చేస్తే భయపడేది లేదు. వాస్తవాలన్నీ ప్రజలకు తెలియాలి. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారు. కానీ అవి ప్రైవేటు వ్యక్తులవి అయిపోతాయా?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

చైతన్యరథం

# పరీక్ష రాసిన విద్యార్థిలా..
# ఫలితాలకై ఎదురు చూస్తా

- సర్వీస్ సెక్టార్ల త్రైమాసిక ఫలితాలపై సీఎం వ్యాఖ్య
- వివిధ శాఖల పనితీరుపై చంద్రబాబు సమీక్ష
- శాఖల ప్రగతిపై ప్రజంటేషన్లు ఇచ్చిన ఉన్నతాధికారులు



అమరావతి (చైతన్య రథం): వ్యవసాయం, పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై తాను పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని సీఎం చంద్రబాబు అన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని, మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్టీపీ పెరుగుతుందని తెలిపారు. లైవ్ స్టాక్, మ్యానుఫ్యాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలన్నారు. జీఎస్టీపీ సాధనలో జిల్లాస్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయాలని దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ.. దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్న సీఎం.. దీనిని తిరిగి గేరప్ చేసి అగ్ర స్థానానికి చేర్చాలని అన్నారు. రూ.70 వేల కోట్ల ప్రయివేట్ పెట్టుబడులు ఉద్యానపంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల తొలిరోజు సమావేశం సాగింది. వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి.. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారుల నుంచి ప్రజంటేషన్లు తీసుకున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని, జిల్లాస్థాయిలో పక్కా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని అంటూనే, ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని ఆదేశించారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందని, వ్యవసాయరంగంపై మరింతగా ఫోకస్ పెట్టాలన్నారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అంటూ.. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయస్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని, ఉద్యాన రంగంలోనూ భారీఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందన్నారు. “రబీ, ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10-15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలి. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్‌లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలి. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1గా ఉన్నాం. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నాం. 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుంది. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్‌లాంటి సంస్థల సేవల్ని వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోండి. దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలి. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలి. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకం. బాపట్లలోని సూర్యలంకలాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడండి” అని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంలో ఐటీ, విద్యా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... “విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూకేటాయింపులు చేసుకోవాలి. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలి. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నాం” అని స్పష్టం చేశారు.

# లక్ష్యం.. జీరో టాలరెన్స్



- ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతరంగా విభజించండి
- ఇక జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు
- గ్రీవెన్సులు తగ్గితే.. పాలన బాగున్నట్టు
- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఉద్బోధించారు. 5వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై దిశానిర్దేశం చేస్తూ.. ఫిర్యాదులపై కలెక్టర్లు వేగంగా స్పందించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులకు సంబంధించి జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్టు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కలెక్టర్లకు మార్గదర్శనం చేస్తూ.. “జీరో టాలరెన్సు విధానంలో ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాల్సిందే. గ్రీవెన్సులు తక్కువ వస్తే పాలన బాగున్నట్టే. విభాగాల వారీగా గ్రీవెన్సులపై విశ్లేషణ చేస్తాం. మురుగు కాల్వలను శుభ్రపరచేందుకు కార్యాచరణ చేపట్టాలి. ముడు నెలల్లోగా నగరాలు, పట్టణాల్లో మురుగు కాలువలు శుభ్రపర్చాలి. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సమస్య ఎక్కడున్నా.. తక్షణం జలవనరుల శాఖ పరిష్కరించాలి. నీటి భద్రత గురించి మాట్లాడుతుంటే తాగునీటి సమస్యలు తలెత్తే పరిస్థితి ఉండకూడదు. వచ్చే త్రైమాసికానికి జీరో గ్రీవెన్సులు ఉండేలా చర్యలు చేపట్టాలి” అని ఆదేశించారు. అలాగే, భోజన విరామానంతరం సాగిన సదస్సులో సీఎం చంద్రబాబు శాఖలు, జిల్లాలవారీగా కలెక్టర్ల పనితీరును సమీక్షించారు. వివిధ అంశాలపై కలెక్టర్లు, ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేసిన సీఎం, నిర్దేశిత గడువులోగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లుండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవలి కాలంలో సుమారు 3 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించామని గుర్తు చేస్తూనే.. ఉగాదినాటికి మరో 5 లక్షల గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించబోతున్నామని ప్రకటించారు. ప్రతి మూడు నెలలకు టార్గెట్ పెట్టుకుని ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని, గతంలో ఊళ్లకు దూరంగా ఇళ్ల స్థలాలు కేటాయించారు. కొందరు లబ్ధిదారులు వెళ్లడానికి ఇష్టపడడం లేదు. తిరుపతి లాంటి నగరాల్లో ఈ సమస్య ఉంది. లబ్ధిదారులతో సంప్రదించి ఇతర ప్రాంతాల్లో వారికి స్థలాలు కేటాయించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

అలాగే, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ.. “వాట్సాప్ గవర్నెన్సు సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలి. డిజి వెరిఫై -ఏపీ ద్వారా ధృవపత్రాలను స్టోర్ చేసుకునే అవకాశం ఉంది. ఏపీపీఎస్సీకి కూడా లింక్ చేశాం. గ్రామవార్డు సచివాలయాల ఉద్యోగులు, క్షేత్రస్థాయి ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించండి. క్షేత్రస్థాయిలో పాలనా యంత్రాంగం రోజువారీ విధులకు హాజరు కావాల్సిందే... నిర్లక్ష్యం చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటాం. 4జీ టవర్లు మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టు మార్చినాటికి పూర్తి కావాలి. బీఎస్ఎన్ఎల్, జియో టవర్లను ఏర్పాటు చేసేందుకు కలెక్టర్లు సహకరించాలి. మారుమూల గ్రామాల్లో బ్యాండ్ విడ్త్ కనెక్టివిటీ త్వరితగతిన పూర్తి కావాలి. ఉద్యోగుల సామర్థ్యం పెంచేందుకు ఆన్ లైన్ కోర్సులు అందిస్తున్నాం. ఇప్పటికే 4 లక్షలమందికి పైగా ఉద్యోగులకు సామర్థ్యం పెంపుదల కోసం కోర్సులను నిర్వహిస్తున్నాం. స్కిల్ డెవలప్మెంట్, కెపాసిటీ బిల్డింగ్‌లో ఉద్యోగులకు మరిన్ని కోర్సులు అందుబాటులోకి తెస్తాం” అని సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు స్పష్టం చేశారు.

# పాలనా సమీక్షకు కలెక్టర్ల సదస్సే భూమిక

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**



అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ పాలనా సమీక్షకు కలెక్టర్ల సదస్సులే కీలక భూమిక వహిస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో గురువారం నుంచి రెండు రోజులపాటు జరిగే కలక్టర్ల సమావేశం బుధవారం ప్రారంభమైంది. సమావేశానికి ముందుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ స్వాగతోపన్యాసం పలుకుతూ.. పాలనా సమీక్షకు కలెక్టర్ల సదస్సు కీలక భూమిక పోషిస్తుందన్నారు. మొంథా సైక్లోన్ సమయంలో వేగంగా స్పందించిన జిల్లా కలెక్టర్లందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సహా మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తుకున్నామని సమావేశంలో వివరించారు. ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక లక్ష్యాలు, జిల్లాల అభివృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, ప్రజల్లో సంతృప్తస్థాయివంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగే రెండు రోజుల సమావేశంలో చర్చించనున్నట్టు వెల్లడించారు. ఆరు జిల్లాల కలెక్టర్లు తాము అవలంభించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను సదస్సులో ప్రెజెంట్ చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా ఈ-ఆఫీస్, ఫైళ్ల క్లియరెన్స్, పీజీఆర్ఎస్, కేంద్ర ప్రాయోజిత పథకాలపైన సదస్సులో ప్రథమ భాగంగా చర్చించనున్నట్టు ప్రకటించారు. వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు తదితర అంశాలపై సమీక్షించనున్నట్టు సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు. రహదారి భద్రతపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూనే.. ఆ అంశంపైనా సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ప్రారంభమైన కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి కె పవన్‌కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, డీజీపీ హరీష్‌కుమార్ గుప్త, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర అధికారులు హాజరయ్యారు.

# కేంద్ర నిధులపై తాత్సారమేంటి?

- ప్రాయోజిత పథకాల నిధుల వినియోగంపై దృష్టిపెట్టండి
- జనవరి 15నాటికి నిధులు ఖర్చుపెట్టి తీరాల్సిందే..
- కేంద్ర ప్రాయోజిత పథకాలపై వెనుకబాటెందుకు?
- కలెక్టర్లు, ఉన్నతాధికారులను నిలదీసిన సీఎం చంద్రబాబు
- అదనపు నిధులు రాబట్టడంపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): కేంద్ర ప్రాయోజిత పథకాలు, నిధుల వినియోగంపై ఉన్నత యంత్రాంగం మొత్తం దృష్టి కేంద్రీకరించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కేంద్ర నిధుల వినియోగంలో తాత్సారాన్ని ప్రశ్నించిన ముఖ్యమంత్రి.. కొన్ని శాఖలు, కొన్ని జిల్లాల్లో కేంద్ర నిధుల్ని పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖర్చు పెట్టకుండా మిగిలిపోయిన కేంద్ర నిధులను జనవరి 15నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఖర్చు చేసి తీరాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల 5వ సమావేశంలో కేంద్ర నిధుల వినియోగాన్ని లోతుగా సమీక్షించిన సీఎం చంద్రబాబు –నిధుల వినియోగంలో తాత్సారం జరిగితే రాష్ట్రం ఎలా నష్టపోతుందో కలెక్టర్లకు వివరించారు. దీనిపై ఐటీ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. "సమగ్ర శిక్షా పథకం కింద రూ.1363 కోట్లకు రూ.1259 కోట్లు ఖర్చు పెట్టా"మని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పెండింగులోవున్న నిధులను కూడా త్వరితగతిన ఖర్చు పెడతామని లోకేష్ వివరించారు. అలాగే, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి రూ.1200 కోట్లు అడిగామని సీఎంకు వివరించారు. పీఎంఏవై–అర్బన్ నిధులు ఖర్చు పెట్టే అంశాన్ని పర్యవేక్షించాలని మంత్రి కొలుసు పార్థసారథిని సీఎం చంద్రబాబు ఆదేశించారు. గతంలో విజిలెన్స్ విచారణ కారణంగా పనులు నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలకు వెసులుబాటు కల్పించే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. తద్వారా పీఎంఏవై –అర్బన్ ఇళ్లకు మరింతగా ఖర్చు పెట్టే అవకాశం దొరుకుతుందన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "వివిధ సీఎస్ఎస్ పథకాల ద్వారా రూ.24,513 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉండగా... ఇంకా రూ.6,252 కోట్ల నిధులు ఖర్చు పెట్టలేదు. ప్రభుత్వ శాఖలు కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకోవటంలో ఎందుకు వెనుకపడుతున్నాయి..? ఏడాది చివరిలో కేంద్రంలోని వివిధ శాఖలవద్ద నిధులు ఉండిపోతున్నాయి. వాటిని సమర్థంగా వినియోగించుకోవాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్‌లో కేవలం 38 శాతం మాత్రమే ఖర్చు చేయడమేంటీ? జనవరి నాటికి పీఎంఏవై అర్బన్‌లో 75 శాతం నిధులు ఖర్చు చేస్తే అదనంగా కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవచ్చు. జిల్లా కలెక్టర్లు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ నిధులను త్వరితగతిన ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలి. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు, రాష్ట్ర కృషీ వికాస్ యోజన కింద కూడా త్వరితగతిన నిధులు వినియోగించుకోవాలి. వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన మిగతా నిధులను కూడా కేంద్రం నుంచి సాధించే అవకాశం ఉంటుంది. నిధులులేక ఓవైపు ఇబ్బందులు పడుతుంటే.. కేంద్ర పథకాల్లో ఉన్న నిధులను ఖర్చు చేయకపోవడమేంటీ..?" అని అధికారులను నిలదీశారు. "ఎట్టిపరిస్థితుల్లో కేంద్రం కేటాయించిన రూ.24513 కోట్లు ఖర్చు చేయాల్సిందే. కేంద్ర నిధులు ఖర్చు చేస్తే మరో రూ.5 నుంచి రూ.6 వేల కోట్లు అదనంగా తెచ్చుకుందాం. ఈ ఏడాది కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రూ.30 వేల కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకోండి. కేంద్రంలోని సంబంధిత మంత్రులతో టచ్‌లోకి వెళ్లండి. బడ్జెట్ ప్రిపరేషన్ సమయంలోనే కలిస్తే ఏపీకి అదనంగా నిధులు సాధించుకునే అవకాశం ఉంటుంది. ఈ నెలలోనే బడ్జెట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలూ తయారీ మొదలుపెడతాయి. 63 వేల ప్రభుత్వ ఖాతాలు ఇన్‌యాక్టివ్‌గా ఉన్నాయి. ఇన్ యాక్టివుగా ఉన్న ఖాతాల్లో రూ.155 కోట్ల మేర నిధులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. ఆ నిధులను విత్ డ్రా చేయించండి. బ్యాంకుల్లో ఉండిపోయిన నిధులకు సింపుల్ వడ్డీ అయినా వచ్చేలా చూడండి. నిర్మాణ సంస్థలను మరియు ఏజెన్సీలను ప్రతి పది రోజులకు ఒకసారి పిలిచి సివిల్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కలెక్టర్లను ఆదేశించారు. "వారాల తరబడి స్పందించకపోతే, వాళ్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి" అని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఆడిట్స్ త్వరలోనే పూర్తి కావాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఆర్థికాభివృద్ధికి పర్యాటక చుక్కాని!

- విశాఖలో 50 ఎకరాల్లో వండర్‌లా థీమ్ పార్క్
- తిరుపతిలో 20 ఎకరాల్లో ఇమాజికా వరల్డ్
- ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో 209 టూరిజం ఎంవోయూలపై సంతకం
- రూ.28,977 కోట్ల పెట్టుబడులు.. ఇప్పటికే 27 ప్రాజెక్టులు మొదలు
- రూ.5,820 కోట్ల పెట్టుబడి.. 10,645 ప్రత్యక్ష, 18,030 పరోక్ష ఉద్యోగాలు
- హెూటళ్లకు ప్రాధాన్యతనివ్వడం పెద్ద గేమ్ చేంజర్: సీఎం చంద్రబాబు
- రూ.11,092కోట్ల విలువైన 66 ప్రతిపాదనలతో విశాఖ ప్రథమం
- రూ.5,321కోట్ల విలువైన 27 ప్రతిపాదనలతో తిరుపతి ద్వితీయస్థానం





అమరావతి (చైతన్య రథం): దేశంలోని ప్రధాన థీమ్ పార్కుల నిర్వాహకులను ఆకర్షించడంలో ఏపీ విజయాలు సాధించిందని పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ వివరించారు. బుధవారంనాటి 5వ కలెక్టర్ల సమావేశంలో టూరిజం రంగంపై సమగ్ర వివరణ అందిస్తూ.. ఏపీని ప్రముఖ టూరిస్ట్ గమ్యస్థానంగా తీర్చిదిద్దే ప్రతిష్టాత్మక ప్రణాళికలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు సమీక్షిస్తూ... పర్యాటకాన్ని రాష్ట్ర మొదటి ప్రాధాన్యత రంగంగా ప్రకటించారు. "టూరిజానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి, తర్వాత ఐటీకి. మొదట బస చేయడానికి, తర్వాత పని చేయడానికి హెూటళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం పెద్ద గేమ్ చేంజర్" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి వ్యూహంలో ఆతిథ్య మౌలిక సదుపాయాల ప్రాథమిక ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు బలంగా సమర్థించారు. అయితే, ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ ఈ అంశంపై వివరణ ఇస్తూ.. భారతదేశంలోని ప్రముఖ వినోదకేంద్రాలైన వండర్‌లా అమ్యూజ్‌మెంట్ పార్క్‌ను విశాఖపట్నంలో, ఇమాజికా వరల్డ్‌ను తిరుపతిలో విజయవంతంగా ఆకర్షించామన్నారు. "దేశంలోని అతిపెద్ద, అత్యంత ప్రజాదరణ పొందిన థీమ్ పార్క్ చైన్‌లలో ఒకటైన వండర్‌లాకు విశాఖ పట్నంలో 50ఎకరాల భూమి అవసరం.ప్రపంచస్థాయి వినోద సదుపాయాలకు పేరుగాంచిన ఇమాజికా వరల్డ్‌కు తిరుపతిలో 20ఎకరాల అవసరం ఉంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రెండు ప్రాంతాల్లో టూరిజం మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచుతాయి. గణనీయమైన ఉద్యోగావకాశాలు సృష్టిస్తాయి" అని అంచనా వేశారు. అయితే, టూరిజం ప్రాజెక్టులకు భూమి కేటాయింపుపై ప్రిన్సిపల్ సెక్రటరీ కీలక సమస్యను లేవదేశారు.తగిన భూమినిగుర్తించి పారిశ్రామిక వేత్తలకు తెలియజేసిన తర్వాత, అదే భూమి ఇప్పటికే ఇతర శాఖలకు కేటాయించబడిందని తెలిసిన సందర్భాలున్నాయని అన్నారు. "టూరిజం ప్రాజెక్టుల సామర్థ్యం ఆధారంగా,టూరిజం శాఖకు ప్రాధాన్యతతో భూమి కేటాయించాలి. భూమిని గుర్తించి పారిశ్రామిక వేత్తలకు తెలియజేసిన తర్వాత, అదే భూమి మరో శాఖకు కేటాయించబడిందని తెలుసుకునే పరిస్థితులు ఎదురవుతున్నాయి" అని అజయ్ జైన్ చెప్పారు.

ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో టూరిజం శాఖ మొత్తం 26జిల్లాల్లో రూ.28,977కోట్ల విలువైన 209 అవగాహనా ఒప్పందాలపై సంతకం చేసిందని అజయ్ జైన్ ఆసక్తికర గణాంకాలు అందించారు. "ఇవి రాష్ట్రమంతటా టూరిజం మౌలిక సదుపాయాలను అభివృద్ధిచేయడంలో విస్తృత ఆసక్తినిచూపిస్తుంది. విశాఖపట్నం రూ.11,092కోట్ల విలువైన 66 ప్రతిపాదనలతో ముందుంది. తిరుపతి రూ.5,321కోట్ల విలువైన 27 ప్రతిపాదనలతో రెండోస్థానంలో ఉంది. గుంటూరు(అమరావతితో కలిపి) రూ.3,960కోట్ల విలువైన 17ప్రతిపాదనలతో ఉంది"అని వివరించారు.

ఇప్పటికే 27 ప్రాజెక్టులు మొదలయ్యాయని, మొత్తం రూ.5,820కోట్ల పెట్టుబడిని సూచిస్తున్నాయని ప్రిన్సిపల్ సెక్రటరీ హైలైట్ చేశారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రం అంతటా 4,597 హెూటల్ గదులను జోడించనున్నాయి. 10,645 మందికి ప్రత్యక్షంగా, 18,030 మందికి పరోక్షంగా ఉద్యోగాలు సృష్టిస్తాయి. విశాఖపట్నం రూ.2,916.47 కోట్ల పెట్టుబడితో 1,880 గదులు జోడించే 9 హెూటళ్లతో మొదలైన ప్రాజెక్టులలో ముందుంది. తిరుపతి రూ.1,123 కోట్ల విలువైన 1,003 గదులు జోడించే 6 ప్రాజెక్టులతో తర్వాతి స్థానంలో ఉంది"అని పేర్కొన్నారు."ముఖ్యంగా తీరప్రాంత గమ్యస్థానాలు గణనీయమైన పెట్టుబడిని ఆకర్షించాయి. బాపట్ల (సూర్యలంక, చీరాల మరియు రామపురంతో కలిపి) రూ.1,761 కోట్ల విలువైన 20 ప్రతిపాదనలను పొందింది. కొండప్రాంత క్లస్టర్ అయిన అల్లూరి సీతారామరాజు జిల్లా (అనంతగిరితో కలిపి) రూ.868 కోట్ల విలువైన 8 ప్రతిపాదనలను ఆకర్షించగా, వై.ఎస్.ఆర్. కడపలోని చారిత్రక ప్రదేశం గండికోట రూ.643 కోట్ల విలువైన 14 ప్రతిపాదనలను ఆకర్షించింది" అని పేర్కొన్నారు.

అమరావతిలో (గుంటూరుతో కలిపి) మొదలైన ప్రాజెక్టులు 891 గదులతో 6 హెూటళ్లను కలిగి ఉన్నాయి. రూ.884.59 కోట్ల పెట్టుబడిని సూచిస్తూ 1,675 ప్రత్యక్ష ఉద్యోగాలను వాగ్దానం చేస్తున్నాయి. వై.ఎస్.ఆర్. కడప జిల్లాలోని వ్యూహాత్మక గండికోట ప్రాజెక్ట్ రూ.250 కోట్ల పెట్టుబడితో 120 గదులను కలిగి ఉంది. 150 ప్రత్యక్ష మరియు 1,350 పరోక్ష ఉద్యోగావకాశాలను సృష్టిస్తుందని అంచనా. భూమి కేటాయింపు మరియు ప్రాజెక్ట్ అమలును వేగవంతం చేయడానికి జిల్లా కలెక్టర్లతో కలిసి పని చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ వివరించారు.

# భూకేటాయింపులపై కలెక్టర్లదే చొరవ





- సదస్సులో స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- విజయవాడ, విశాఖలో భూవివాద పరిష్కారానికి ట్రైబ్యునల్స్
- వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ మన లక్ష్యం
- అందుకు, ఎంస్ఎంఈలతో సమావేశాలు ఏర్పాటు
- పెట్టుబడులపై సమీక్షలో ముఖ్యమంత్రి దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): 18 నెలల్లో రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదం తెలిపామని, ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో కొన్ని సివిల్ పనులు ఇప్పటికే మొదలైనట్టు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ మరింత వేగంగా ముందుకెళ్లాలంటే -భూ కేటాయింపులకు సంబంధించిన అంశాల్లో కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సూచించారు. విజయవాడ, విశాఖలో భూవివాదాల పరిష్కారానికి ట్రైబ్యునల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బుధవారం నిర్వహించిన రెండు రోజుల కలెక్టర్ల సదస్సులో వివిధ రంగాల్లో వచ్చిన పెట్టుబడులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన కంపెనీలకు భూకేటాయింపులపై చర్చించారు. ఏపీఐఐసీలో ఏమేరకు భూమి అందుబాటులో ఉందనే అంశంపై సమావేశంలో ప్రస్తావన సాగింది. ఏపీఐఐసీకి చెందిన సుమారు 82 వేల ఎకరాల భూములు 22ఏ పరిధిలోకి వెళ్లాయని అధికారులు చెప్పడంతో.. ఆ భూమికి సంబంధించిన సాంకేతికాంశాలు పరిశీలించాలని సీఎం ఆదేశించారు. సాంకేతిక ఇబ్బందులు లేకుంటే 22ఏ పరిధినుంచి భూములను తప్పించేలా కెబినెట్ సమావేశానికి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. పెట్టుబడులు పెట్టే కంపెనీలకు చేసే భూకేటాయింపుల్లో టూరిజం శాఖకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత ఐటీ కంపెనీలకు భూములివ్వాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడుల ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేస్తూ.. "రాంప్ పథకంలో ఎంస్ఎంఈల వృద్ధిని నమోదు చేయండి. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యం సాధించేందుకు ఎంస్ఎంఈలతో సమావేశాలు ఏర్పాటు చేయండి. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్రాజెక్టులకు భూ కేటాయింపులు పూర్తి చేయండి. ఆసైన్డ్ భూములకు కూడా రూ.31 వేలు లీజు చెల్లించండి. నెడ్ క్యాప్ ద్వారా ఈ భూములు లీజుకిచ్చే అవకాశం ఉంది. భోగాపురంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీకి ఫౌండేషన్ చేసుకున్నాం. విశాఖ, తిరుపతి, అమరావతి ప్రాంతాల్లో మంచి విద్యా సంస్థలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలి. హెూటళ్లు, టూరిజం ప్రాజెక్టులు పెద్దఎత్తున చేపట్టేలా చర్యలు చేపట్టండి" అని సూచించారు.

### రాష్ట్రవ్యాప్తంగా 3 వేల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

డ్వాక్రా గ్రూపుల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా కలెక్టర్లు ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కనీసం రూ.లక్ష కోట్లమేర పెట్టుబడులు రావాలన్నారు. రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమైతే.. 22 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. దావోస్‌కు వెళ్లేముందుగా 538 ఎంఓయూలు, రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండింగ్ ప్రాసెస్ మొదలు కావాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు పిలుపునిచ్చారు. "175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తాయి. మంత్రులు, కలెక్టర్లు సంయుక్తంగా ఈ ప్రాజెక్టులను లాంచ్ చేసేలా కృషి చేయాలి. ఈ ప్రాజెక్టులన్నిటికీ భూసేకరణ అత్యంత కీలకం. మేం ప్రభుత్వంలో ఉండగా ఎప్పుడూ భూవివాదాలు రాలేదు. భూములిచ్చే వారు కూడా సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. భూసేకరణలో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలి. సేవల రంగం కూడా మరింతగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. చాలా ప్రాంతాల్లో పర్యాటకం అభివృద్ధి చెందాలంటే హెూటళ్లు కూడా పెద్దఎత్తున నిర్మితం కావాలి. గిగ్ వర్కర్ల కోసం వర్క్ ఫ్రమ్ హెూం సదుపాయాలు కల్పించేలా కలెక్టర్లు కృషి చేయాలి. యువతలో నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగాల కల్పన ఎలా చేయగలం అనే అంశంపై యాక్షన్ ప్లాన్ చేయండి. ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభిసీతారామయ్య స్మారకానికి మచిలీపట్నంలో 2 ఎకరాల భూమిని కేటాయించండి. భోగాపురం ఎయిర్ పోర్టు సమీపంలోనే టౌన్ షిప్ అభివృద్ధి చేయండి" అని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు.

# 'సంక్షేమం' అమలుకు క్యాలెండర్



- సంక్షేమ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష...
- జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్య రథం): సూపర్ సిక్స్, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి క్యాలెండర్ రూపొందించాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజలు సంతృప్తి చెందాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో జరుగుతోన్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలన్నారు. కలెక్టర్ల సదస్సులో సంక్షేమ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తూ.. "హాస్టళ్లలో విద్యార్థులకు ఏం జరిగినా ముందు సస్పెండ్ చేస్తాను. తర్వాత మాట్లాడతాను. జిల్లా కలెక్టర్లు సంక్షేమ హాస్టళ్లలో నిద్రచేయాలి. విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ చేయండి. రక్తహీనత సహా వేర్వేరు ఇబ్బందులు గుర్తించండి. 7, 8, 9, 10, ఇంటర్ విద్యార్థులకు వారిలో ఒత్తిడిని తగ్గించేందుకు వీలుగా యోగా, ధ్యానంవంటి వాటిని అమలు చేయండి. పాఠశాలల్లో క్రీడలు తప్పనిసరి. రోజూవారిని ఆడించేలా చర్యలు తీసుకోవాలి. గిరిజన విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీలకు ఎంపికయ్యారు. సంక్షేమ శాఖల ద్వారా వెనుకబడిన విద్యార్థుల కెరీర్ ప్లానింగ్ చేస్తే విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. ఏజెన్సీలోని ఆర్గానిక్ ఉత్పత్తులను ఫుడ్ పార్కు ద్వారా ప్రాసెసింగ్ చేసి ఇతర మార్కెట్లకు తరలించేలా చూడండి. గిరిజన కార్పోరేషన్ ద్వారా కొన్ని హెూటళ్లు కట్టి.. వాటి మెయింటెనెన్సును కార్పొరేట్లకు ఇస్తే పర్యాటకులు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉంటుంది. ప్రకృతితో మమేకం కావడానికి, గిరిజన సంప్రదాయాలను చూసేందుకు పర్యాటకం పెరిగే అవకాశం ఉంటుంది. బ్రాహ్మణ కార్పొరేషన్‌లోనూ మంచి ప్రయోగం చేశారు.

ప్రభుత్వ నిధులతోపాటు కమ్యూనిటీ నిధులతో ఆదుకునే ప్రయత్నం చేశారు. ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ద్వారా ఉత్పత్తుల మార్కెటింగ్ పెద్దఎత్తున జరగాలి. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో అటవీ, ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్, మార్కెటింగ్ కోసం 250 ఎకరాలను కేటాయిస్తాం. ఇది ఫుడ్ పార్కుగా అభివృద్ధి కావాలి. పీ4 కింద సంక్షేమ హాస్టళ్లను ఆడాప్ట్ చేసుకునే అంశాన్ని పరిశీలించండి" అని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## మీ కృషి అభినందనీయం

### : లోకేష్

అమరావతి (చైతన్య రథం): కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఎదురైన అడ్డంకులను అధిగమించడంలో హోంమంత్రి వంగలపూడి అనిత, అధికార యంత్రాంగం కృషికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "యువగళం పాదయాత్రలో కానిస్టేబుళ్ల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చాను. కానిస్టేబుల్ పోస్టుల భర్తీని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. నా హామీని నెరవేర్చేందుకు కానిస్టేబుళ్ల ఎంపిక ప్రక్రియను ఒక యజ్ఞంలా చేపట్టి పూర్తి చేసిన హెూం మంత్రి వంగలపూడి అనితకు హృదయపూర్వక కృతజ్ఞతలు.



ఈ పోస్టుల భర్తీని అడ్డుకునేందుకు వేసిన కుట్రపూరిత కేసులను అత్యంత చాకచక్యంగా పరిష్కరించడం వెనుక అధికార యంత్రాంగానికి హెూంమంత్రి పూర్తి సహాయ, సహకారాలు అందించారు. సీఎం, డిప్యూటీ సీఎం చేతుల మీదుగా కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హెూంమంత్రికి. అధికార, పోలీసు యంత్రాంగానికి ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.

చైతన్యరథం



# కృష్ణా కలెక్టర్‌కు సీఎం ప్రశంస

## ఈ-కార్యాలయ దస్త్రాల పరిష్కారంలో మెరుగైన పనితీరు

మచిలీపట్నం (చైతన్య రథం): కొన్ని గంటల్లో ఈ-కార్యాలయ దస్త్రాలను పరి ష్కరించడంలో నలుగురు జిల్లా కలెక్టర్లు మెరుగైన పనితీరు ప్రదర్శించగా.. అందులో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అగ్రస్థానంలో నిలిచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. ముఖ్యమంత్రి గత 3 నెలలుగా జిల్లాలవారీగా ఈ-కార్యాలయ దస్త్రాల పరిష్కారంపై సమీక్షిస్తూ కృష్ణా జిల్లా కలెక్టర్‌తోపాటు నలుగురు జిల్లా కలెక్టర్లు ఒకరోజుకంటే తక్కువగా కొన్ని గంటల్లోనే ఈ-కార్యాలయ దస్త్రాలను పరిష్కరించారన్నారు.అందులో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.క్షేత్రస్థాయి కార్యాలయాల్లో సిబ్బంది ముఖ్యంగా వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు రీసర్వే కార్యక్రమంలో భాగంగా ఉదయమే గ్రౌండ్ ట్రూతింగ్ కోసం వెళ్తుంటారని.. వారికి విధుల హాజరునుండి మినహాయింపు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్యమంత్రిని కోరారు. అంతకుముందు క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరుపై సమీక్షిస్తూ 74శాతం విధులకు హాజరవు తున్నారని, 26శాతం హాజరు వేయడం లేదని, కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉండడంలేదన్న ప్రజాభిప్రాయం ఉందని ఐటిఈ అండ్‌సి ఆర్టీజియస్ కార్య దర్శి కాటంనేని భాస్కర్ చెప్పడంతో..జిల్లా కలెక్టర్ పైవిధంగా స్పందించారు. ఈవిష యమై ముఖ్యమంత్రి స్పందిస్తూ కార్యాల యానికి రానివారిపట్ల కలెక్టర్లు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, క్షేత్ర పర్యటనకు వెళ్లినవారికి మినహాయింపునిచ్చే విధంగా ఏర్పాట్లుచేయాలని సూచించారు.

భూగర్భ జలాలపై సీఎం జిల్లాల వారీగావిశ్లేషిస్తూ..కృష్ణాజిల్లాలో ఈఏడాది జూన్ 1నాటికీ 9.45 మీటర్ల లోతులో నీరుంటే ప్రస్తుత నవంబర్ 25నాటికి 7.69 మీటర్ల లోతుకు వచ్చిందన్నారు. పంచాయతీరాజ్ శాఖతో ప్రణాళిక సిద్ధం చేసుకుని వచ్చే వర్షాల తర్వాత పెంపుదల చేయాలని సూచించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బాపులపాడు, గన్నవరంవంటి నాలుగు మండలాలు అప్‌లాండ్‌లో ఉన్నాయని, అక్కడ 3 నెలల్లో భూగర్భ జలాలు పెంపుదలకు తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రికి వివరించారు.





# ఎన్టీఆర్ రాజు సేవలు చిరస్మరణీయం

## మృతికి నివాళి ప్రకటించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు బి రామచంద్ర రాజు మరణం విచారకరమని సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు వీరాభిమానిగా, అఖిలభారత ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పనిచేసి 'ఎన్టీఆర్ రాజు'గా పిలిపించుకున్న రామచంద్ర రాజు పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన మరణం విచారకరం. ఆయన ఆత్మశాంతికై ప్రార్థిస్తూ... వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

### లోకేష్ సంతాపం

ఎన్టీఆర్ వీరాభిమాని, అఖిలభారత ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు బి రామచంద్ర రాజు మృతిపట్ల ఐటీ మంత్రి నారా లోకేష్ తీవ్ర సంతాపం ప్రకటించారు. "తెలుగు రాష్ట్రాల్లో అన్న అభిమానులందరికీ ఎన్టీఆర్ రాజుగా రామచంద్ర రాజు సుపరిచితం. ఆయన మృతి తీవ్ర విచారాన్ని కలిగించింది. రామచంద్రరాజు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి" అని ఎక్స్ పోస్టులో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

### సంతాపం..

మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు మాతృమూర్తి కంభంపాటి వెంకటనరసమ్మ మృతిపట్ల విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ తీవ్ర సంతాపం ప్రకటించారు. 'ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి' అని ఎక్స్ పోస్టులో విద్య, ఐటి మంత్రి లోకేష్ పేర్కొన్నారు.


## మహిళా క్రికెటర్ శ్రీచరణికి

# భారీ నగదు ప్రోత్సాహం

### రూ.2.5 కోట్ల చెక్ అందజేసిన మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్య రథం): మహిళల వన్డే ప్రపంచ కప్‌లో అద్భుత ప్రదర్శన చేసిన రాష్ట్రానికి చెందిన మహిళా క్రికెటర్ శ్రీచరణికి కూటమి ప్రభుత్వం రూ. 2.5 కోట్ల నగదు ప్రోత్సహకాన్ని అందజేసింది. ఈమేరకు ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణిని కలిసిన విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ స్వయంగా ఆమెకు చెక్‌ను అందజేశారు. కడప జిల్లాకు చెందిన శ్రీచరణి అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్నారు. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించింది. రూ. 2.5 కోట్లమేర నగదు ప్రోత్సాహంతోపాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణంగల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈమేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### జగన్ అరాచకపాలనపై తొడగొట్టిన సిక్కోలు శివంగి...!

### చంద్రబాబు ప్రసంగం విని రాజకీయాల్లోకి వచ్చా

# తెలుగుదేశం మాకు తల్లిలాంటిది!



కావలి గ్రీష్మ, ఎమ్మెల్సీ



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

అది 2022 మే 27వతేదీ... అడుగడుగునా నాటి అధికారపార్టీ అడ్డంకుల నడుమ లక్షలాది పసుపు సైనికులు ఉప్పెనలా తరలిరావడంతో ఒంగోలు మహానాడు ప్రాంగణం కిటకిటలాడింది. మహానాడు వేదికపై ఓ యువ మహిళా కెరటానికి మాట్లాడే అవకాశం దక్కింది. అధికార వైసిపి దాష్టీకాలపై శివంగిలా విరుచుకుపడుతూ ఆమె చేసిన ప్రసంగానికి అరుపులు, కేకలు, చప్పట్లతో ప్రాంగణమంతా మారుమోగింది. జగన్ అరాచక పాలనను ఎండగడుతూ మాటల తూటాలతో తొడగొట్టి మరీ ఆమె విసిరిన సవాల్... వైసిపి నేతల వెన్నులో వణుకు పుట్టించింది. ఆమె పేరు కావలి గ్రీష్మ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి మహిళా స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులు, యువనేత లోకేష్ అండదండలతో 42ఏళ్ల గ్రీష్మ ఈ ఏడాది మార్చిలో శాసనమండలిలో అడుగు పెట్టారు. 2016లో అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చి ఒక్కో మెట్టు ఎదుగుతూ ఎమ్మెల్సీ స్థాయికి చేరి తెలుగుమహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న గ్రీష్మ అంతరంగం ఆమె మాటల్లోనే...!

## బాబు గారి మాటలే స్ఫూర్తినిచ్చాయి!

నేను హైదరాబాద్‌లోని బెల్ల మేరీ కాలేజీలో బీఎస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేశాను. ఆ తర్వాత లండన్‌లో ఎంఎస్సీ హ్యూమన్ మాలిక్యులర్ జెనిటిక్స్ చేశాను. సైన్స్ చదవడం వల్ల ప్రతి అంశంలోనూ లోతుగా, విశ్లేషణాత్మకంగా చూడటం అలవాటైంది. అదే అలవాటు ఇప్పుడు రాజకీయాల్లో నాకు ఉపయోగపడుతోంది. చదువు పూర్తయ్యాక ఆస్ట్రేలియా వెళ్లి, రెండేళ్లు అక్కడ ఒక యూనివర్సిటీలో ల్యాబ్ అనలిస్టుగా పనిచేశాను. ఆ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొలిట్ బ్యూరో సమావేశంలో మాట్లాడుతూ "ఇంట్లో ఆడవాళ్లకు ఆస్తుల్లో వాటా ఇస్తాం%% కానీ రాజకీయాల్లో ఎందుకు అవకాశం ఇవ్వకూడదు?" అన్న మాటలు నన్ను రాజకీయాలవైపు ఆకర్షించేలా చేశాయి. ఆయన మాటలను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నా. వెంటనే నా నిర్ణయాన్ని అమ్మకు చెప్పి ఆస్ట్రేలియా నుంచి ఇండియా వచ్చాను.

## కుటుంబంలో నాలుగోతరం నాయకురాల్ని

మా కుటుంబం నుంచి నాలుగో తరం రాజకీయ నాయకురాలిని నేను. మా ముత్తాత, మా తాత ప్రజాజీవితంలో కొనసాగారు. మా అమ్మ ఎచ్చెర్ల నుంచి 1983 నుంచి 2004వరకు వరుసగా 5 సార్లు



ఎమ్మెల్యేగా ఎన్నికై, రాష్ట్రమంత్రిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ తొలి మహిళా స్పీకర్‌గా సమర్థవంతంగా సేవలందించారు. మా తాత జస్టిస్ పున్నయ్య గారు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా దళితుల అభ్యున్నతికి ఎనలేని సేవలందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆలోచనలు, దూరదృష్టి, పాలనా విధానం నాలాంటి కొత్తతరం రాజకీయనాయకులకు మార్గదర్శకం. పార్టీ పట్ల, అధినేత చంద్రబాబు పట్ల మా కుటుంబం చూపిన అచంచల విశ్వాసం, నిబద్ధతే మమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చింది. పార్టీ సిద్ధాంతాలను తు.చ తప్పకుండా అమలుచేస్తూ...కేడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి దన్నుగా నిలవడంవల్లే శ్రీకాకుళం జిల్లాలో నాలుగు దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో నిలబడ్డాం. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, కష్టకాలంలో వెనుకడుగు వేయకుండా కార్యకర్తలకు ధైర్యం, ఆత్మవిశ్వాసం కల్పిస్తున్నాం.

## ఆ ఓటమి నాకు ఒక గుణపాఠం

రాజాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014 ఎన్నికల్లో అమ్మ పోటీచేయగా, ఎన్నికల ప్రచారం మొత్తం నేనే దగ్గరుండి చూసుకున్నాను. ప్రతిరోజూ ప్రజలతో మమేకం కావడం, సమస్యలు






వినడం, రాజకీయ వాతావరణం అర్థం చేసుకోవడం అప్పుడే మొదలైంది. కొన్ని కారణాల వల్ల ఆ ఎన్నికల్లో మా అమ్మ ఓడిపోయారు. ఆ ఓటమి మాకు ఒక గుణపాఠం లాంటిది. తర్వాత 2016లో రాజాం టౌన్ ప్రెసిడెంట్ బాధ్యతలు నాకు అప్పగించారు. అది నా రాజకీయ జీవితానికి పునాది. తెలుగుదేశం పార్టీ మాకు తల్లిలాంటిది. ఆ తల్లిని కాపాడుకోవడమే మా బాధ్యతగా భావిస్తూ గెలుపు,ఓటములతో సంబంధం లేకుండా 1983నుంచి ఇప్పటివరకు పార్టీలోనే ఉంటూ ప్రజాసేవకు అంకితమైన కుటుంబం మాది. గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ రాష్ట్ర చైర్‌పర్సన్‌గా నాకు అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత 2025 మార్చిలో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో బాబు గారి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే కోటా అభ్యర్థిగా ఎన్నికయ్యాను. రాష్ట్రంలో యువత, మహిళా సమస్యలపై చట్టసభలో గళాన్ని విన్పించేందుకు ఇదొక అవకాశంగా భావిస్తున్నాను. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాను.

## టిడిపి రాకతోనే ఆడబిడ్డలకు అవకాశాలు

తెలుగుదేశంపార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలో మహిళలకు అన్నిరంగాల్లో పెద్దఎత్తున అవకాశాలు లభించాయి. తొలుత అన్న ఎన్టీఆర్ మగవారితో సమానంగా ఆస్తిహక్కు కల్పించారు. తిరుపతిలో తొలి మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. చంద్రబాబునాయుడు తొలిసారిగా మహిళా కమిషన్ ఏర్పాటు చేశారు. డ్వాక్రా సంఘాల ద్వారా లక్షలాది మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషిచేశారు. దేశంలోనే తొలి మహిళా స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం కల్పించారు. మొదటిసారిగా మహిళా పార్లమెంటు సదస్సును విజయవంతంగా నిర్వహించారు. మహిళల పేరుపై ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం చేపట్టారు. మహిళా కండక్టర్ల నియామకం, రైతు బజార్లు, జనరిక్ షాపులు, ఇసుక ర్యాంపులు నిర్వహణ బాధ్యతలు మహిళలకే అప్పగించారు. దీపం పథకం ప్రవేశపెట్టి 61 లక్షల మంది పేదింటి మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. నవజాత శిశువులకు ఎన్టీఆర్ బేబీకిట్లు, తల్లీ బిడ్డా ఎక్స్ ప్రెస్, చిన్నారులకు బాలామృతం - తల్లీబిడ్డా చల్లగా పథకం కింద గర్భిణులకు ఆర్థిక సాయం అందించారు. 8,9,10వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. మహిళా సంక్షేమం, మహిళా సాధికారతకు నిలువెత్తురూపం తెలుగుదేశం పార్టీ. 2014-19 నడుమ ఐదేళ్లలో చంద్రబాబు గారు మహిళలకు రూ.లక్ష కోట్ల సంక్షేమం అందించారు. నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాక కీలకమైన హెూం, బిసి సంక్షేమం, గిరిజన, మహిళాసంక్షేమ శాఖలను మహిళలకు అప్పగించారు. నాలాంటి ఔత్సాహికులకు ఎందరికో బాబు గారు రాజకీయాల్లో అవకాశాలు కల్పించారు.


## ఉత్తరాంధ్రను కబ్జాలకేంద్రం చేసిన వైసిపి

గత వైసిపి ప్రభుత్వంలో ఉత్తరాంధ్రను భూ కబ్జాల కేంద్రంగా మార్చేశారు. సామంతరాజులను ఏర్పాటుచేసుకొని వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూములు, నిరుపేదలు, సామాన్య ప్రజల ఆస్తులను కొట్టేశారు. రాష్ట్రాన్ని అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారు. పరిపాలనను గాలికొదిలేసి ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కుంభకోణాల్లో మునిగితేలారు. రాష్ట్రాన్ని 30ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేస్తే, ఇప్పుడు వాటిని తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోంది. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. మా యువనేత నారా లోకేష్ గారి చొరవతో విశాఖనగరం గ్లోబల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, ఆర్సెలర్ మిట్టల్ వంటి అంతర్జాతీయ సంస్థలను విశాఖకు రప్పిస్తున్నారు. అభివృద్ధి దిశగా ఉత్తరాంధ్ర అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కొనసాగితేనే రాష్ట్రానికి, మన పిల్లల భవిష్యత్తుకు భరోసా ఉంటుంది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలంతా గుర్తించి ఆయన కృషికి అండగా నిలవాలి.



# పీపీపీలో అదనంగా 220 మెడికల్ సీట్లు

- వైద్యవిద్యలో నూతన ఒరవడి
- పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు
- తెలుగు విద్యార్థులు విదేశాలకు వలస వెళ్లకుండా ఉపయోగం
- స్పష్టం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అండ్ ఎన్ఎంసీ
- అయినా స్వార్థ రాజకీయంతో బుద్ధిమారని జగన్
- నకిలీ కోటి సంతకాలతో జగన్నాటకం




పచ్చ కామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది అన్నట్లు.. కూటమి ప్రభుత్వంపై కత్తిగట్టిన జగన్‌కు ప్రభుత్వం చేసే మంచిపనులు కూడా ఘోర తప్పిదాలుగానే కనిపిస్తున్నాయి. మెడికల్ కాలేజీల పీపీపీ విధానంవల్ల చాలా లాభాలున్నాయని ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నా.. ఏదో అన్యాయం జరిగిపోతోందని జగన్ రాద్ధాంతం చేస్తున్నాడు. తాజాగా కేంద్ర పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన నివేదికలో పీపీపీ మెడికల్ కాలేజీల విధానానికి మద్దతు తెలిపింది. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో, ఎక్కువమంది విద్యార్థులకు మెడికల్ విద్య అందించాలంటే పీపీపీ విధానం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని కేంద్రం స్పష్టం చేసింది. నిధుల కొరత కారణంగా వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయిస్తే తప్పెలా అవుతుందని ఇటీవల ఏపీ హైకోర్టు సైతం ప్రశ్నించింది. ఇలాంటి విషయాల్లో అంతా నిర్మాణాత్మకంగా ఆలోచించాలని, లేకపోతే ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులు ఎప్పటికీ అభివృద్ధి చెందవని హితవు పలికింది. అయినా బుద్ధిమారని జగన్ పీపీపీపై అన్నీ అసత్యాలు ప్రచారం చేస్తూ కోటి సంతకాల పేరిట డ్రామాకు తెరతీశారు.

## అంతా ప్రభుత్వం చేతిలోనే

పీపీపీ విధానంలో వైద్యకళాశాలకు "ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి" అనే పేరు తప్పనిసరిగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కళాశాలలకు కేటాయించిన భూములను ఎలాంటి వాణిజ్యపరమైన, వైద్యేతర కార్యక్రమాలకు వినియోగించకూడదు. కేటాయించిన భూముల్లో 625 పడకల ఆసుపత్రి, 150 యుజి, 24 పీజీ సీట్లతో కూడిన కాలేజీ నిర్మాణం, వసతి గృహాలు, బోధన, ఇతర సిబ్బంది నివాసాల కల్పనకు ప్రాధాన్యమిచ్చారు. భవిష్యత్ అవసరాల మేరకు దంత వైద్య, నర్సింగ్ కళాశాలలు, టెలీమెడిసిన్, ఇతర శిక్షణ, ఆయుష్ కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చు. ఆ అదనపు కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయంలో 3శాతం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. పీపీపీ విధానంలో ఆయా కాలేజీలకు సంబంధించిన బోధనాసుపత్రుల్లో ప్రస్తుతం పని చేస్తున్న వైద్య, ఇతర సిబ్బంది జీతాలను రెండేళ్లపాటు ప్రభుత్వమే భరిస్తుంది. ఇలా అంతా ప్రభుత్వ నిర్దేశంలోనే ఉంటే, అంతా ప్రైవేటు పరం అవుతోందని జగన్ లేనిపోని రచ్చ చేస్తుండడం హేయం. ఇది జగన్ దుర్మార్గపు మనస్తత్వానికి నిదర్శనం.

## జగన్ దుష్ట క్రీడ

2014-19 మధ్య చంద్రబాబుగారి పాలనలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 15శాతం కేంద్ర కోటా పోగా మిగిలిన అన్ని మెడికల్ సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటా లోనే ఉండేవి. రూ.10వేల ఫీజు చెల్లిస్తే సరిపోయేది.ఈ విధానాన్ని జగన్ మారుస్తూ జీఓ107,108, 133విడుదలచేసి 50శాతం మెడికల్ సీట్లు ప్రైవేటుకు కేటాయించాడు. ఫీజులు కూడా భారీగా పెంచాడు. సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరిని రూ.12 లక్షలకు పెంచాడు. ఎన్నారై కేటగిరి ఫీజు రూ. 20 లక్షలకు తీసుకెళ్లాడు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సగం సీట్లు ప్రైవేటుకు కేటాయించిన జగన్ నేడు ఏమీ ఎరగనట్లు మొసలి కన్నీరు కారుస్తున్నాడు.జగన్ అమలుచేసిన విధానంలో50శాతం సీట్లు ప్రైవేటుకు వెళ్లడమే కాక మరో 15శాతం సీట్లు కేంద్ర కోటాలో ఇతర రాష్ట్రాలకు దక్కుతాయి. ఒంటెత్తు పోకడతో తోచినట్లు నిర్ణయాలు తీసుకోవడం తప్ప వైద్య విద్య బాగు గురించి జగన్ ఏనాడు పట్టించుకున్న పాపానపోలేదు.

## జగన్ జమానాలో అంతా తిరోగమనమే

జగన్ ఐదేళ్ల పాలనలో రూ.8,480కోట్లు ఖర్చు చేస్తే మెడికల్ కాలేజీలు పూర్తి అయి ఉండేవి. కానీ ఖర్చు చేసింది కేవలం రూ.1550 కోట్లు మాత్రమే. ఇందులో రాష్ట్ర నిధులు ఒక్క రూపాయి కూడా జగన్ వెచ్చించలేదు. ఖర్చు చేసిన రూ.1550 కోట్లు పూర్తిగా కేంద్ర నిధులే. పీజీ మెడికల్ సీట్ల కోసం కేంద్రం ఇచ్చిన 700 కోట్లు కూడా దారి మళ్లించి స్పెషలిస్టు వైద్య విద్యకు అన్యాయం చేశాడు. జగన్ ఐదేళ్ల పాలనలో 18 శాతం మెడికల్ కాలేజీల నిర్మాణాలే పూర్తి అయ్యాయి. నిజాలు దాచి 17 కాలేజీలు నిర్మించినట్లుగా జగన్మోహన్ రెడ్డి నమ్మబలుకుతున్నాడు. క్లాసులు ప్రారంభమైన 5 కాలేజీల్లో కూడా అరకొర సౌకర్యాలే కల్పించాడు. ఇవన్నీ వదిలిపెట్టి ఇప్పుడు పీపీపిని తప్పు పట్టడానికి జగన్ కు నైతిక హక్కు ఎక్కడుంది? రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి ప్రజాధనం వృథా చేశాడు. అదే డబ్బుతో కనీసం రెండు మెడికల్ కాలేజీలను నిర్మించవచ్చు. రుషికొండ ప్యాలెస్ ప్రజలకు ఉపయోగం లేకుండా వైట్ ఎలిఫెంట్‌గా మారింది. అభివృద్ధికి పనికిరాని నిర్మాణాలే మిగిలాయి. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం వైద్య, ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు పాలన (2014 -19) లో 4 వ స్థానంలో ఉన్న ఏపీ రాష్టం, జగన్ పాలన (2019- 2024)లో 10 వ స్థానానికి పడిపోయింది. ఐదేళ్ల పాలనలో విషపూరిత మద్యం పోసి లక్షలాది పేదల ఆరోగ్యాలు గుల్ల చేసిన జగన్ కు పేదల పేరు చెప్పే అర్హత ఉందా? పీపీపీ విధానంలోనే మెడికల్ సీట్లు పెరుగుతాయి. త్వరగా కాలేజీ నిర్మాణాలు పూర్తవుతాయి. ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయి.

## ఎప్పటికైనా ప్రభుత్వపరం

నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) 2022 నాటి నిబంధనల ప్రకారం రాష్ట్రంలో 5 మెడికల్ కాలేజీల్లో నిర్మాణాలన్నీ 33 శాతమే పూర్తి కావడంతో 2023-24లో కాలేజీల ప్రారంభానికి అనుమతిచ్చారు. 2023లో ఎన్.ఎం.సీ గైడ్ లైన్స్ మార్చారు. వాటి ప్రకారం నిర్మాణాలు అన్నీ పూర్తి కావాలి. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలి. వీటికి అనుగుణంగా లేని పులివెందుల మెడికల్ కాలేజీతో పాటు, ఇతర కాలేజీలకు 2024 లో అనుమతి ఇవ్వలేదు. పాడేరు కాలేజీకి నిధులు పూర్తిగా కేంద్రం ఇస్తున్నందున కూటమి ప్రభుత్వ అండర్ టేకింగ్ తో దానికి అనుమతించారు. 150 సీట్లకు బదులుగా 50 సీట్లకే పర్మిషన్ ఇచ్చారు. జూన్ 2024 లో ఎన్.ఎం.సీ. ఇన్స్పెక్షన్ రిపోర్ట్ ప్రకారం పులివెందల కాలేజీకీ హాస్పిటల్ నిర్మాణం పూర్తికాలేదు. సిబ్బంది నియామకం కూడా 50 శాతం లోపే జరిగింది. రెండేళ్లల్లో 2500 ఎం.బి.బి.ఎస్. సీట్లు పొందాలంటే పీపీపీ ఒక్కటే సరైన మార్గం. ప్రభుత్వ నిధులతో కాలేజీలు నిర్మించాలంటే 15 ఏళ్లకు పైగా పడుతుంది. కర్నాటకలో 12 కాలేజీలు, ఉత్తరప్రదేశ్ లో 12 కాలేజీలు పీపీపీ మోడల్లో నిర్మిస్తున్నారు. ఏపీలో 10 నిర్మిస్తారు. 33 సంవత్సరాల్లో అవన్నీ తిరిగి ప్రభుత్వ పరమౌతాయి. కరెంట్ కోతల నివారణకు గతంలో పీపీపీ విధానంలో జేగురు పాడు విద్యుత్ ప్లాంట్ ను నిర్మించారు. 33 ఏళ్లు పూర్తి అయినందున నేడు అది తిరిగి ప్రభుత్వ స్వాధీనమైంది. జగన్ పాలనలో గంగవరం పోర్టును ప్రైవేట్ వారికి అమ్మేశాడు. విశాఖ స్టీలు ప్లాంటు భూములు అమ్మివేయమని కేంద్రానికి జగన్ సలహా ఇచ్చాడు. అలాంటి జగన్ ఎన్నో ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన పీపీపీని తప్పుపడుతుండటం తన వికృత మనస్తత్వానికి నిదర్శనం.

## చంద్రబాబు దార్శనికత

1995-2004 మధ్య చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవిన్యూ డివిజన్‌కొక ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించింది. అందువల్లనే నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో 18, ప్రైవేట్ రంగంలో 18, మొత్తం 36 మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో నడుస్తున్నాయి. దీనివల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు ఎక్కువమంది డాక్టర్లు కాగలిగారు. రాష్ట్రంలో వైద్యుల కొరత తీర్చేందుకు అది తోడ్పడింది. నాడు జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవెన్యూ డివిజన్‌కొక ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించకుంటే.. నేడు ప్రతి నలుగురు ఎన్నారైలలో ఒకరు తెలుగువారు ఉండేవారు కాదు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో 40శాతం మహిళలు ఉండేవారు కాదు. మన డాక్టర్లు, ఫార్మాసిస్టులు, నర్సులు ప్రపంచవ్యాప్తంగా భారీ సంపాదనతో రాణించేవారు కాదు. అవన్నీ తెలిసీ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతూ జగన్ నేడు నానా యాగీ చేస్తున్నాడు. ఆరోజు చంద్రబాబు హైబ్రిడ్ విధానంలో ప్రభుత్వ, ప్రయివేట్ కాలేజీలు పెద్దసంఖ్యలో నిర్మించడంవల్లే నేడు డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది సంఖ్య పెరిగి ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయి. హైబ్రిడ్ విధానాలు అమలుపరిచిన చైనా, వియత్నాం విశేష ప్రగతి సాధించాయి. క్యూబా, ఉత్తరకొరియా హైబ్రిడ్ విధానం అనుసరించలేదు. అందుకే వెనకపడ్డాయి.

## జగన్‌కు తప్పని భంగపాటు

జగన్ విధ్వంస పాలనవల్ల నేడు కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటుంది. ఉన్న కొద్దిపాటి నిధులు రెండేళ్లలో మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే అభివృద్ధి.. సంక్షేమ పథకాలకు కోత పడవా? రోడ్లను కూడా పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారు అంటే అవి కూడా ప్రైవేట్ వ్యక్తులదే అయిపోతాయా? అన్నీ తెలిసి కూడా వైసీపీ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం గుంట నక్కను మించి జిత్తులు ప్రదర్శిస్తోంది. హైకోర్టు హితవు చెప్పినా జగన్ ముఠా బుద్ధి మారట్లేదు. కానీ, క్షేత్ర స్థాయిలో జగన్ ఎత్తులు ఏమాత్రం పారట్లేదు. ఆయన కల్లబొల్లి కబుర్లు నమ్మడానికి జనం సిద్ధంగా లేరు. అందుకే కోటి సంతకాల సేకరణ అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఏ నియోజకవర్గంలోనూ యాభైవేల సంతకాలు రాలేదు. అందుకే గవర్నర్ కు వాటిని సమర్పించే తేదీని ఎప్పటికప్పుడు మారుస్తున్నారు. పీపీపి పై జగన్ డ్రామా జనానికి అర్థమయ్యింది కాబట్టే తన పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్ళడానికి జంకుతున్నారు. జనావళి స్పందనను గుర్తించి ఇప్పటికైనా జగన్ పీపీపీ మీద తన దుష్ట ప్రచారాన్ని మానుకోవాలి.

- శాంతి జలసూత్రం,
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### పేదలకు ఉచితంగా
### కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలు

పీపీపీ విధానంలో రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 మెడికల్ సీట్లు (110- ప్రభుత్వ కోటా, 110 - ప్రైవేట్ కోటా) అంది వస్తాయి. రెండేళ్లలోనే 10 మెడికల్ కాలేజీలు పూర్తయ్యి 2500 మెడికల్ సీట్లు త్వరగా అందు బాటులోకి వస్తాయి. పీపీపీ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు పేదలకు అందుతాయి. పీపీపీ వల్ల కేంద్ర కోటా 15% సీట్లు బయటకు వెళ్లవు. మన విద్యార్థులకు మరిన్ని అవకాశాలు దక్కుతాయి. పీపీపీ విధానంలో ఫీజుల నిర్ణయం ప్రభుత్వ కనుసన్నల్లోనే ఉంటుంది. ఈ విధానంతో వేలాది పేద విద్యార్థులు డాక్టర్లు అయ్యే అవకాశం ఉంటుంది. జగన్ చేసినట్టు చేస్తే ఈ 2500 సీట్లు పొందాలంటే 15 నుంచి 20 ఏళ్లయినా ఎదురు చూడాలి. ఇక పీపీపీ విధానంలో 50 శాతం మెడికల్ సీట్లు ప్రభుత్వ(కన్వీనర్)కోటా లోనే ఉంటాయి. జగన్ తన హయాంలో ప్రైవేటుకు కేటాయించిన సీట్లే పీపీపీ పద్ధతిలో భర్తీ చేస్తారు. ఈవిధానంలో కాలేజీల యాజమాన్య హక్కులన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంటాయి.ప్రభుత్వనిబంధనలే అమలవుతాయి. ఇవన్నీ తెలిసీ అడ్డగోలుగా అసత్యాలు ప్రచారం చేస్తున్న జగన్‌ను మించిన అభివృద్ధి నిరోధకులు ఇంకెవరుంటారు?



20న కెఎల్‌యులో

## డిజిటల్ మారథాన్ ముగింపు

**- మంత్రి లోకేష్‌ను ఆహ్వానించిన మంత్రి మండిపల్లి**

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న "ఆంధ్ర యువ సంకల్ప్ 2కె25" డిజిటల్ మారథాన్ ముగింపు కార్యక్రమాన్ని 20న కెఎల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావలంటూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కలిసి మంత్రి మండిపల్లి ఆహ్వానించారు. యువత ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ వికసిత్ భారత్-2047 లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి వెల్లడించారు. ముగింపు కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడంతోపాటు, ఎంపికైనవారికి ఆంధ్ర యూత్ బ్రాండ్ అంబాసడర్-2025గా అవకాశం కల్పించనున్నట్టు మంత్రి ప్రకటించారు.

## గురుమూర్తికి జన్మదిన శుభాకాంక్షలు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి జన్మదినం సందర్భంగా నందమూరి రామకృష్ణ శుభాకాంక్షలు వెల్లడించారు. తల్లిదండ్రులు, దేవదేవుని ఆశీస్సులతోపాటు శ్రేయోభిలాషుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయంటూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం గురుమూర్తి చేపట్టే అన్ని కార్యాలూ విజయవంతమై.. విధేయుడిగా ముందుకు సాగాలని నందమూరి కుటుంబం తరపున ఆశీర్వదిస్తూ.. నందమూరి రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్టీఆర్ రాజు మృతిపట్ల నందమూరి రామకృష్ణ విచారం



అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్ వీరాభిమాని, తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఎన్టీఆర్ రాజు మృతిపట్ల నందమూరి రామకృష్ణ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వరుసగా రెండుసార్లు తితిదే బోర్డుకు సభ్యునిగా నియమితులైన ఎన్టీఆర్ రాజు గురువారం తెల్లవారుఝామున తిరుపతిలో తుదిశ్వాస విడిచారు.

సమాచారం తెలుసుకుని తీవ్ర విచారానికి గురైన నందమూరి రామకృష్ణ.. ఎన్టీఆర్ రాజు ఆత్మకు శాంతి కలగాలని నివాళి అర్పించారు. ఆయన కుటుంబీకులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరుతూ.. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

**వెంకటనరసమ్మ మృతిపట్ల సంతాపం**

మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు మాతృమూర్తి కంభంపాటి వెంకటనరసమ్మ మృతిపట్ల నందమూరి రామకృష్ణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ నందమూరి కుటుంబం తరపున రామ్మోహన్‌రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# పట్టు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**పెండింగ్ నిధుల విడుదలతో మేలు: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం పట్టు రైతుల పక్షాన అండగా నిలిచి గత ప్రభుత్వ హయాంలో పెట్టిన పెండింగ్ నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సిల్క్ సమగ్ర-2 పథకం కింద 2023-24, 2024-25 సంవత్సరాలకు సంబం ధించిన వివిధ పథకాల కోసం పట్టు పరిశ్రమల శాఖకు రాష్ట్ర వాటా (మ్యాచింగ్ స్టేట్ షేర్)గా రూ.14 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ మొత్తంలో నుంచి రూ.13.75 కోట్లకు సంబంధించిన బిల్లులు గుంటూరు పే అండ్ అకౌంట్స్ కార్యాలయానికి సమర్పించగా లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. 2021-22 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న స్టేట్ షేర్ నిధులను క్లియర్ చేశామని తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా రైతుల కోసం



పనిచేసే ప్రభుత్వం తమదని ఆయన స్పష్టం చేశారు. ఈ నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 13,663 మంది సిల్క్ రైతులు లబ్ధి పొందారని, మల్బరీ తోటల అభివృద్ధి, పట్టు పురుగుల పెంప క షెడ్లు, కిసాన్ నర్సరీలు, డిస్ఇన్‌ఫెక్టెంట్లు, రీరింగ్ పరికరాల సరఫరా, ట్విస్టింగ్ యూనిట్లు, బేసిన్ మౌంటెడ్ రీలింగ్ యూనిట్లు, IARM కార్యక్రమాలు వంటి అనేక భాగాల కింద వ్యయం చేసినట్లు తెలిపారు. సకాలంలో నిధుల విడుదలతో పట్టు పరిశ్రమ రంగానికి కొత్త ఉత్సాహం లభించిందని, సిల్క్ రైతుల ఆదాయం పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పట్టు రైతులకు, పట్టు రీలర్లకు అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# ఫిబ్రవరిలో నేషనల్ టూరిజం మార్ట్

- పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం
- ఏడీటీవోఐతో ప్రభుత్వం ఎంవోయూ
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



అమరావతి(చైతన్యరథం): ఏపీ పర్యాటక రంగాన్ని దేశీయంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా (ఏడీటీవోఐ) సహకారంతో 2026 ఫిబ్రవరి 13, 14 తేదీల్లో విశాఖపట్నం వేదికగా 'ఏడీటీవోఐ నేషనల్ టూరిజం మార్ట్ 2025' నిర్వహించనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని తన కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఏడీటీవోఐ ప్రతిని ధులతో ఎంవోయూ (అవగాహన ఒప్పందం) కుదుర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశీయ పర్యాటక రంగంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంవో యూ కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. అద్భుతమైన తీరప్రాం తం, మెరుగైన మౌలిక వసతులు కలిగిన విశాఖ నగరం ఈ జాతీయ స్థాయి ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమ న్నారు. రెండురోజుల పాటు జరిగే ఈ మార్ట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ టూర్ ఆపరేటర్లు, హోటల్ యజమానులు, డెస్టినేషన్ ప్రమోటర్లు, పర్యాటక రంగ వాటాదారులు, ట్రావెల్ నిపుణులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సెక్రటరీ అజయ్‌జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ఏపీ సృజనాత్మక సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, కమ్యూనికేషన్ ఆఫీసర్ పద్మారాణి, అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ వేద్ ఖన్నా, వైస్ ప్రెసిడెంట్ ఆశిష్, ట్రావెల్ మార్ట్ సీఈవో విజయ్‌మోహన్ తది తరులు పాల్గొన్నారు.

# పోష్ చట్టంపై అవగాహన అవసరం

- **ఇబ్బంది పెడితే వెంటనే తెలియజేయాలి**
- **మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ**



శ్రీకాకుళం(చైతన్యరథం): లైంగిక వేధింపులను ఎదుర్కొనేం దుకు మహిళలకు చట్టాలపై అవగాహన అత్యంత కీలకం, భయం వల్ల మౌనం పాటించకుండా ధైర్యంగా ముందుకు రావాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. మహిళలు, బాలికలు గౌరవం, భద్రతతో జీవించే హక్కు రాజ్యాం గం కల్పించిన మౌలిక హక్కని అన్నారు. ఎచ్చెర్ల ఐఐఐటీ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పోష్, లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. లైంగిక వేధింపులు అనేవి కేవలం శారీరకమే కాకుండా మాటలు, సంకేతాలు, అసభ్య వ్యాఖ్యలు, మెసేజ్‌లు, సోషల్ మీడి యా ద్వారా కూడా జరుగుతాయని వివరించారు. గుడ్ టచ్- బ్యాడ్ టచ్ పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులను నిరోధించేందుకు 2013లో ూూూ చట్టం అమలులోకి వచ్చింది. ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు తప్పనిసరని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన మహిళపై ఒత్తిడి, బెదిరింపులు, ప్రతీకార చర్యలు చట్టరీత్యా నేరమని తెలిపారు. మహిళా కమిషన్ ఫిర్యాదుదారుల గోప్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, విద్యార్థులు అవగాహన పొందేలా సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇబ్బంది ఏదైనా ఉంటే తప్పకుండా తెలియజేయాలని, మహిళా కమిషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉన్నత విద్యాశాఖ చైర్మన్, ఎచ్చెర్ల ఐఐఐటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొత్తా మధుమూర్తి, ఐఐఐటీ డైరెక్టర్ కె.బాలాజీ, పరిపాలనాధికారి రామకృష్ణ, డీన్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజానికి జగన్ క్షమాపణ చెప్పాలి

- పరకామణి చిన్న కేసు అని అవహేళన చేస్తారా
- లక్షల కోట్లు కొల్లగొడితేనే అది పెద్ద నేరమా?
- ఏ ఉద్దేశంతో అన్నారో రాష్ట్ర ప్రజలకు తెలపాలి
- వైవీ, భూమనను రక్షించేందుకే తాపత్రయం
- చంబల్ బందిపోట్లు, కంజర భట్ ముఠాల
- దోపిడీల కంటే పరకామణి చోరీనే పెద్ద కేసు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి (చైతన్యరథం): కోట్లాది హైందవ భక్తులకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. పరకామణి చిన్న చోరీ అనడంతో జగన్ హిందూవుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ గౌరవ హైకోర్టు సైతం పరకామణి కేసు దర్యాప్తు గురించి విస్మయం వ్యక్తం చేసింది.. పరకామణిలో దొంగతనం జరగడానికి వీలు లేదని... ఇది భక్తుల మనోభావా లకు సంబంధించిన అంశమని మరోసారి హైకోర్టు గుర్తు చేసినట్లు వివరించారు. పరకామణి కేసును గమనించిన అడిషన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు అధికారితో క్షుణంగా దర్యాప్తు చేయాలని ఆదేశించిందన్నారు. పరకామణి కేసును అప్పటి అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు గోల్ మాల్ చేశారని ధ్వజమెత్తారు. పరకామణి కేసు నిందితుడు రవికుమార్ నుంచి చట్టానికి వ్యతిరేకంగా రూ.14.5 కోట్లు గిఫ్ట్ రూపంలో స్వీకరించిన విషయం జగన్మోహన్‌రెడ్డికి తెలియదా? ఈ భారీ సొమ్ము వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసేందుకు జరిగిన ప్రయత్నాల వెనుక జగన్ హస్తం ఉందనేది స్పష్టమవుతోంది. ఈ రాజీ వ్యవ హారం ఆయనకు ముందే తెలిసుండొచ్చన్నారు. కోట్లాది మంది భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకల దారి మళ్లింపును జగన్ "చిన్న చోరీ" అని అనడం అత్యంత హేయమైన చర్య. జగన్ దృష్టిలో లక్షల కోట్లు కొల్లగొడితేనే అది పెద్ద నేరమా? సామాన్య భక్తుల నమ్మకాన్ని దోచుకోవడం నేరం కాదా? హిందువులకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పరకామణి చిన్న కేసు అనడంతో కొట్లాది మంది హైందవ భక్తుల మనో భావాలను జగన్ దెబ్బతీశారు.. పరకామణిలో అవకతవకలు జరగడం అంటే అది సదరు మత విశ్వాసాలను అవమానించ డమే. హైందవ పెద్దలు, స్వామీజీలు ఇవాళ జగన్మోహన్‌రెడ్డి క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. "పరకామణిలో ఔట్ సోర్సింగ్ వ్యక్తులను పెట్టొదని హైకోర్టు నిర్దేశించింది. హైకోర్టు ఇవాళ చేసిన వ్యాఖ్యలు జగన్మోహన్‌రెడ్డికి సూటిగా తలగుతున్నా యి. జగన్ వ్యాఖ్యలు కారు చిచ్చులా వ్యాప్తి చెందక ముందే క్షమాపణ చెప్పాలి. ఈ కేసులో అప్పటి పోలీసు అధికారులు, జిల్లా అధికారులు, బోర్డు చైర్మన్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అందరూ తప్పు చేశారు. చివరికి ఈవో ధర్మారెడ్డి సైతం దొంగ తనం చేసిన వ్యక్తికి వత్తాసు పలికారు. వ్యవస్థలన్నీ దొంగకు అనుకూలంగా ఉన్నాయి. గతంలో దేశాన్ని వణికించిన చంబల్ లోయ బందిపోట్ల దోపిడీలు, కంజర భట్ ముఠాల దారిదోపిడీలు, చివరికి స్టువర్టుపురం టైగర్ నాగేశ్వరరావు సాహసించిన దొంగతనాలు లేదా రామంతపూర్ ఇళ్ల దోపిడీ ముఠాల ఆగడాల కంటే ఈ పరకామణి కేసు అత్యంత ప్రమాదకరమైనది. ఎందుకంటే ఇది వ్యవస్థల ముసుగులో జరిగిన నేరం. ఇంతటి తీవ్రమైన కేసులో నిజానిజాలను బయటకు తీయా ల్సింది పోయి, దర్యాప్తు సంస్థలు "తూతూమంత్రంగా" వ్యవహ రించడం క్షమించరాని నేరం. దోషులను కాపాడే ప్రయత్నం జరుగుతోందా? అన్న అనుమానం ప్రజల్లో బలంగా వ్యక్తమవు తోంది. భక్తితో, నమ్మకంతో ముడిపడి ఉన్న పరకామణి అంశంలో అవినీతికి పాల్పడటం అంటే దైవ ద్రోహమే కాకుండా సమాజానికి తీరని అన్యాయం చేయడం. దొంగలు, నేరస్థులు, జైలుకు వెళ్లిన వారి పట్ల జగన్ ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఏదిఏమైనా పరకామణిలో జరిగిన దొంగత నం చాలా పెద్ద నేరమని.. వేగంగా దర్యాప్తు జరగాలని కోరారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఏపీ పారిశ్రామిక రంగానికి భారీ ప్రోత్సాహం

- రెండుచోట్ల ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాలు
- కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తూ నిర్ణయం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): ఏపీ పారిశ్రామికాభివృద్ధికి గణనీ యమైన ప్రోత్సాహాన్ని అందిస్తూ ఎంఎస్ఎంఈ సంస్థలను ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రూపొందించిన రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమం "ఒక కుటుంబం-ఒక పారిశ్రామి కవేత్త"కు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాల ఏర్పాటు కోసం భారత ప్రభుత్వం అనంతపురం, విజయనగరంలో ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని తెలిపారు. కొత్త విస్తరణ కేంద్రాలు విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ మార్గదర్శకత్వంలో పనిచేస్తాయని, హై-ఎండ్ స్కిల్లింగ్: CAD/CAM, సిమ్యులేటర్లు, వర్చువల్ తరగతి గదులలో శిక్షణ అందించటం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్థానిక పరిశ్రమలకు అధునాతన యంత్రాలకు అనుసంధానం చేసే అవకాశం కలుగుతుందన్నారు. ఈ విస్తరణ కేంద్రాలకు ఆమోదం పొందడంపై స్పందించిన ఏపీఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శివశంకరరావు స్థానిక ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ ఈ ఆమోదం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఏపీఎంఎస్ఎంఈ అభివృద్ధి మండలి సీఈవో విశ్వ మనోహర్ ఈ ప్రాజెక్టులను నోడల్ ఏజెన్సీ, మెస్సర్స్ ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌తో సంప్రదించి అమలు చేస్తామని, త్వరలో ఈ విస్తరణ కేంద్రాలు ప్రారంభం అవుతాయని ధృవీకరించారు.

## కోర్టు తీర్పును ప్రభుత్వానికి ఆపాదించడం సిగ్గుచేటు

- జగన్‌రెడ్డి అజ్ఞానానికి నిదర్శనం
- ప్యాలెస్ చుట్టూ వందల ఇళ్లు లేపేశావ్
- నువ్వే ఇప్పుడు నీతులు చెబుతున్నావా?
- భవానీపురంలో పరామర్శ పేరుతో డ్రామాలు
- నాడు ఎందుకు బాధితుల పక్షాన నిలబడలేదు
- బిల్డింగ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ రఘురామరాజు



మంగళగిరి(చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి విజయవాడలో పరామర్శ పేరుతో బల ప్రదర్శన చేశారు. కానీ ఇది అసలు కొత్త ఇష్యూ కాదు. ఈ అంశంపై వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే మీడియా సమావేశం ఏర్పాటు చేశారని గొట్టిముక్కల రఘురామరాజు స్పష్టం చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ భూమి వివాదం 1984 నుంచే కోర్టులో ఉన్న విషయం. ఆ సమయంలో మజీద్ అనే వ్యక్తి నుంచి శ్రీ లక్ష్మీ రామ కో-ఆపరేటివ్ సొసైటీ 2.4 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఒప్పందం ప్రకారం ముందస్తుగా రూ.1.70 లక్షలు చెల్లించారు. మిగతా మొత్తం చెల్లించేందుకు అన్ని పత్రాలు సిద్ధంగా ఉన్నప్పటికీ, మజీద్ ఒప్పం దానికి విరుద్ధంగా వ్యవహరించాడు. దీంతో సొసైటీ కోర్టును ఆశ్రయించింది. కేసు కోర్టులో ఉండగానే మజీద్ అదే భూమిని ప్లాట్లుగా వేసి ఇతరులకు అమ్మడం జరిగింది. ఈ విషయంలో 1995లో కోర్టు సొసైటీకి అనుకూలంగా డిగ్రీ ఇచ్చింది. తర్వాత హైకోర్టు కూడా అదే తీర్పును సమర్థించింది. చివరికి 2023లో హైకోర్టు స్పష్టంగా ఈ భూమి సొసైటీదేనని, రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీనిపై బాధితులుగా చెప్పుకుంటున్న కొంత మంది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఇటీవలే స్పష్టమైన తీర్పు ఇచ్చి అక్టోబర్ 31లోపు భూమిని ఖాళీ చేయాలని ఆదేశించింది. ఇది పూర్తిగా కోర్టు పరిధిలో ఉన్న విషయం. ఇలాంటి అంశాల్లో ప్రభుత్వాలకు జోక్యం చేసే అవకాశం ఉండ దు. ఈ విషయం తెలిసినా కూడా జగన్‌రెడ్డి నిన్న పెద్ద నాటకం ఆడారు. 2023లో హైకోర్టు తీర్పు వచ్చినప్పుడు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వమే ఉంది. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి ఎందుకు బాధితుల పక్షాన నిలబడలేకపోయారు? అప్పట్లో ఎమ్మె ల్యేగా, మంత్రిగా ఉన్న వెల్లంపల్లి శ్రీనివాస్ ఎందుకు సొసైటీతో మాట్లాడలేదు? ఈ ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి. ఇప్పు డేమో ఇల్లు కూల్చేశారు..ఇది కుట్ర అని ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం బాధితుల పక్షాన నిలబడి వారితో మాట్లాడింది. వారికి న్యాయం చేస్తామని, ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇది మాటల ప్రభుత్వం కాదు, బాధ్యతతో పనిచేసే ప్రభుత్వం. తాడేప ల్లిలో 10 ఎకరాల భూమిలో ప్యాలెస్ కట్టుకుని, చుట్టుపక్కల పేదలను తొలగించిన చరిత్ర జగన్‌రెడ్డిదని ధ్వజ మెత్తారు. దావోస్‌కు వెళ్లి పెట్టుబడులు తీసుకురాలేకపోయిన మీరు.. ఈరోజు లోకేష్ లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువస్తుంటే ఓర్వలేకపోతున్నారు. ఈ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభు త్వం. చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి జరుగు తుంటే ఓర్వలేకపోతున్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి అబద్ధాల కాగితాలు చూసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలి. కూటమి ప్రభుత్వం బాధితులకు ఖచ్చితంగా న్యాయం చేస్తుందని స్పష్టం చేశారు.

## స్కేటింగ్‌లో విశాఖ అమ్మాయికి బంగారు పతకం

- క్రీడాకారిణికి మంత్రి మండిపల్లి అభినందన



విజయవాడ(చైతన్యరథం): విశాఖ వేదికగా ఈ నెల 7 నుంచి 8 వరకు నిర్వహించిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపి యన్‌షిప్ పోటీలలో విశాఖపట్నానికి చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి వి.అమృత బంగారు పతకం సాధించడం అభినందనీయమని క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొనియాడారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అమృతను అభినందించారు. రోలర్ డౌన్ హిల్ ఆల్పైన్ విభాగంలో అమృత బంగారు, కాంస్య పతకాలు సాధించడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించేలా ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# మరింత ఉత్సాహంగా పనిచేయాలి

- ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలి
- కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



అమరావతి(చైతన్యరథం): జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేస్తూ కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు. బుధవారం ఉదయం సచివాలయంలో5వ కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రివర్గ సహచరులు, ఉన్నతాధికా రులతో కలిసి పాల్గొన్నారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం ప్రాధాన్యంగా తీసుకున్నామని, అడవి తల్లి బాట పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టును సంబంధిత జిల్లాల కలెక్టర్లు సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నరేగా నిధుల తో గత ఏడాది చేపట్టిన పల్లె పండుగ 1.0 ద్వారా గ్రామాల్లో 4 వేల కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు నిర్ణీత సమయానికి పూర్తి చేయగలిగాం. రైతులకు అందగా 22,500 మినీ గోకులాలు, 15 వేల నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్ నిర్మించాం. 2025- 2026 ఆర్థిక సంవత్స రానికి 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించాం. మొత్తం 15.95 కోట్ల పని దినాల ద్వారా రూ.4,330 కోట్ల వేతనాల రూపంలో చెల్లించాం. మెటీరియల్ కాంపోనెంట్ కింద మరో రూ.1,056. 85 కోట్లు బిల్లుల రూపం లో చెల్లించాం. ఇది గ్రామీణ ప్రజలకు ఆర్థిక చేయూతను ఇచ్చిం దన్నారు. గ్రామ పంచాయతీల స్వయం ఆదాయార్జన మార్గాలపై కూడా దృష్టి సారిస్తాం. టాక్స్, నాన్ టాక్స్ అసైన్‌మెంట్లు డిజిట లైజ్ చేసే కార్యక్రమంపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టిపె ట్టాలి. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ శిక్షణ కార్యక్రమాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచాం. ఉద్యోగుల సామర్థ్యం పెంపునకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో తోడ్పడ్డాయి. జూన్ నెలలో తీసుకువచ్చిన స్వచ్ఛరథం కార్యక్రమం సత్ఫలితాల నిస్తోం ది. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభించగా నేటికి ఆ సంఖ్య 25కి చేరింది. పీఎం జన్మన్ పథకం, నరేగా సాయంతో మారు మూల గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టాం. రహదారుల నిర్మాణానికి అవసరమైన అటవీ అనుమ తుల వ్యవహారంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 98కి 9 అనుమతులు పూర్తి చేసి 100 శాతం ప్రోగ్రెస్ సాధించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ 88కి 79 పనులకు అనుమతులు క్లియర్ చేశారు. అడవితల్లి బాట పనులపై కలెక్టర్లు శ్రద్ధ చూపుతున్నార నడానికి ఇది నిదర్శనం. మరింత ఉత్సాహంగా పనిచేస్తూ

## టీటీడీకి రూ.1.20 కోట్ల విలువైన బ్లేడ్ల విరాళం

- అభినందించిన చైర్మన్ బి.ఆర్.నాయుడు

తిరుపతి(చైతన్యరథం): హైదరాబాద్‌కు చెందిన వర్ధిన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ శ్రీధర్ బోడుపల్లి బుధవారం టీటీడీకి ఏడాదికి సరిపడా రూ.1.20 కోట్లు విలువైన సిల్వర్ మాక్స్ హాఫ్ బ్లేడ్లను విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బి.ఆర్.నాయుడును కలిసి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భక్తులు తలనీలాలు సమర్పించేందుకు బ్లేడ్ల కోసం టీటీడీ ఏడాదికి రూ.1.16 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. రోజుకు 40 వేల హాఫ్ బ్లేడ్లను కల్యాణకట్టల్లో వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఒక ఏడాదికి టీటీడీకి సరిపడా బ్లేడ్లను విరాళం ఇచ్చేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని దాతను చైర్మన్ అభినందించారు. దాత శ్రీధర్ బోడుపల్లి మాట్లాడుతూ వినియో గదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రపంచంలోనే మొట్ట మొదటిసారిగా హాఫ్ బ్లేడ్లను అందుబాటులోకి తీసుకువచ్చిన సంస్థ తమదేనని చెప్పారు. ఈ హాఫ్ బ్లేడ్ల వల్ల కల్యాణకట్టలో భక్తులకు తలనీలాలు తీసేందుకు క్షురకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తమ సంస్థ తయారు చేసిన బ్లేడ్లకు యూరప్, అమెరికాతో సహా 52 దేశాల్లో మంచి డిమాండ్ ఉందని చెబుతూ..7'ఓ క్లాక్ సంస్థ బ్లేడ్లను కూడా తామే ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణకట్ట ఏఈఓ రమాకాంత్ పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు గుడ్ న్యూస్

విజయవాడ నుంచి వెళ్లే వారికి రూ.లక్ష సాయం

న్యాయ, మైనారిటీ మంత్రి ఫరూక్



అమరావతి(చైతన్యరథం): విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి పవిత్రమైన మక్కా హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అంద చేస్తున్న ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కోరారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి హజ్‌కు వెళ్లే వారందరికీ రూ.లక్ష ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయిం చిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఆదాయంతో నిమిత్తం లేకుండా విజయవాడ ఎంబార్కేషన్ నుంచి వెళ్లే యాత్రికులందరికీ మైనారిటీ సంక్షేమ శాఖ రూ.లక్ష సాయం అందిస్తుంద న్నారు. ఇతర రాష్ట్రాల ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి వెళ్లే యాత్రికుల విమాన చార్జీల కంటే ఎక్కువ మొత్తం విజయవాడ నుంచి వెళ్లే వారిపై పడుతున్న భారం తగ్గించేందుకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గన్నవరం విమానాశ్రయం పరిసర జిల్లాల యాత్రికుల సౌకర్యార్థం, ఏపీ రాజధానిగా అమరావతి ప్రాముఖ్యతను మరింత పెంచేందుకు, విజయవాడ నుంచి హజ్‌కు వెళ్లే యాత్రికులందరికీ ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి హజ్‌కు వెళ్లే వారంతా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంచుకుని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మంత్రిని కలిసిన ఎర్నెస్ట్ యంగ్ ప్రతినిధులు

అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో ఆర్అండ్‌బీ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని బుధవారం ఎర్నెస్ట్ అండ్ యంగ్ ఎల్ఎల్‌పీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీ లింక్)ను ఏర్పాటు చేయనుంది. తీరప్రాంత అనుకూలతలను ఉపయోగించుకుని లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపునకు సమగ్ర స్టేట్ లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్, లాజిస్టిక్స్ పాలసీలతో పలు రాష్ట్రాల్లో తమ సేవలు అంది స్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రంలో రోడ్లు, రైల్వే, పోర్టు, విమాన, అంతర్గత జల రవాణా అనుసంధానం పెంచడం ద్వారా లాజిస్టిక్స్ వ్యయాన్ని 6-8 శాతానికి తీసుకురావడం, ఎగుమతులు- దిగు మతులు కనెక్టివిటీకి



పెంపొందించడం, నైపుణ్యాభివృద్ధి పెంచడం వంటి అంశాలపై దృష్టిసారిస్తామని చెప్పారు.

# సుపరిపాలనను ఓర్వలేకే జగన్ విషప్రచారం

- ఆయన క్రిమినల్ క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలేరు
- కానిస్టేబుల్ ఉద్యోగాలు చంద్రబాబు క్రెడిట్
- టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి



మంగళగిరి (చైతన్యరథం): గత 18 నెలలుగా చంద్రబాబు, లోకేష్‌లు రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుంటే.. ఓర్వలేని జగన్ విష ప్రచారం చేస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. 2024 ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమైన పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి... ఆ అవమానాన్ని భరించలేక బెంగుళూరుకు నివాసాన్ని మార్చారు. కానిస్టేబుల్ ఉద్యో గాలను 18 నెలల్లో భర్తీ చేసి 6 వేల మందికి నియామక పత్రాలను చంద్రబాబు, పవన్‌లు అందజేశారు. తన హయాంలో ఒక్క కానిస్టేబుల్ పోస్టు కూడా ఇవ్వని జగన్.. కాని స్టేబుల్ పోస్టుల భర్తీ తన క్రెడిట్‌గా చెప్పుకోవడం దిగజారుడు తనానికి నిదర్శనం. నీ హయాంలో ఎందుకు కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోలేదు. 18 నెలల్లోనే 31 కేసులను క్లియర్ చేసి యువతకు 6 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను అందజేశాం. అది చంద్రబాబు క్రెడిట్..అది కూటమి ప్రభుత్వం ఘనత. జగన్ క్రిమినల్ క్రెడిట్‌ను..లూటీ క్రెడిట్‌ను ఎవ్వరూ చోరీ చేయరు. చేయాల్సిన అవసరం ఎవరికీ లేదు. జగన్‌కు ఉన్నదంతా క్రిమినల్ మైండ్. జగన్ పిన్నమ్మ పుస్తెలు తెంచాడు. చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డిని సొంత మనుషులతో అత్యంత దారుణంగా హత్య చేయించాడు. జగన్‌కు ఉన్నదంతా నేర ప్రవృత్తే. జగన్, అతని సామంతరాజులు రాష్ట్రాన్ని అవినీతికి ఆలవాలంగా మార్చా రు. పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి, సజ్జల, వైవీ సుబ్బారెడ్డిలతో కలిసి లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. చంద్రబాబు సుపరిపాలన సాగిస్తు న్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తున్నారు. నిరుద్యో గులకు ఉద్యోగ కల్పన చేస్తూ ముందుకు సాగుతున్నారు. చంద్ర బాబు హయాంలో 1995-2004 మధ్య 8,109 పోలీసు ఉద్యో గాలు, 2014-19 మధ్య 9,500 పైచిలుకు పోలీసు ఉద్యోగాలు, 2025లో 6 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చారు. మొత్తం 58 వేల పోలీస్ కానిస్టేబుళ్లు రాష్ట్రంలో పనిచేస్తుంటే.. అందులో 23,600 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుది. 2022 నుంచి 2024 వరకు అధికారంలో ఉండి కూడా పోలీసు నియామకాలు జగన్ ఎందుకు జరపలేదు? అని ప్రశ్నించారు. ఉద్యోగాల కల్పనలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. చంద్రబాబు లోకేష్ క్రెడిట్ చూసే ఏపీకి గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. జగన్ క్రెడిట్ వల్ల ఉన్న పరిశ్రమలు కూడా పారిపోయాయన్నారు. రాష్ట్రానికే తలమానికమైన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను కూడా జగన్ అండ్ కో దెబ్బతీశారు. వైసీపీ హయాంలో పరకా మణిలో చోరీ జరిగినా.. ప్రసాదం తయారీకి వాడే కల్తీ నెయ్యిలో అన్యాయం జరిగినా చర్యలు తీసుకోలేదు. హిందువుల మనోభావా లను దెబ్బతీశారు. ఇవన్నీ చిన్న విషయాలు అని జగన్ అనడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు.

# సంక్రాంతి నాటికి 21 లక్షల పాసుపుస్తకాలు



- కలెక్టర్లకు ప్రైవేట్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు అధికారం
- రెవెన్యూ సమస్యలపై జేసీలు అధిక సమయమివ్వాలి
- కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి(చైతన్యరథం): రీ సర్వే చేసిన గ్రామాల్లో వచ్చే సంక్రాంతికి 21 లక్షల పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వే 2.0ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని, అయితే రెండు లక్షల వరకు ఉన్న జాయింట్ ఎల్పీఎంలను సబ్ డివిజన్ చేయించుకునేలా రైతులను, భూయజమానులను చైతన్య వంతు లను చేయాలని కలెక్టర్లను కోరారు. బుధవారం సచివాలయంలో ప్రారంభమైన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడారు. వివిధ శాఖల ద్వారా వస్తున్న ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదులు ఒక్క సోమవారం రోజు మాత్రమే సేకరించే విధంగా కాకుండా ప్రతిరోజూ ప్రజల నుంచి తీసుకునే లా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసు కోవాలని, వారు ఎక్కువ సమయం కేటాయించాలని చెప్పారు. భూముల రీ క్లాసిఫికేషన్‌పై దాదాపు లక్ష ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్ జరిగితే కలెక్టర్లకు వాటిని రద్దు చేసే అధికారం ఇచ్చామని, త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెంపుదల కోసం వివిధ కంపెనీలకు, ప్రాజెక్టులకు ఇచ్చిన భూముల వినియోగం ఎలా ఉందో కలెక్టర్లంతా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

**జీఎస్‌డీపీ లక్ష్యాలను చేరుకోవాలి: పయ్యావుల**

జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడారు. విజనరీ నేత చంద్రబాబు నేతృత్వంలో మన రాష్ట్రం ప్రాధాన్యతలను నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నాం. ప్రతీ ప్రభుత్వ పాలసీ, నిర్ణయం ప్రజలను ప్రభావితం చేస్తుంది. అందుకే అత్యంత బాధ్యతాయుతమైన పాలన అందిస్తున్నాం. క్షేత్రస్థాయిలో వివిధ అంశాలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను. ప్రతి జిల్లా జీఎస్‌డీపీ లక్ష్యాలను చేరుకుని ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.

## గిరిజన గురుకులాల్లో ఆరోగ్య సంరక్షణకు చర్యలు

**ఏఎన్ఎం, జీఎన్ఎం, నర్సులకు ప్రత్యేక శిక్షణ - రాష్ట్ర వ్యాప్తంగా 7 కేంద్రాల్లో ప్రారంభం**



అమరావతి(చైతన్యరథం): ఏపీ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ.. గురుకులం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 199 గురుకుల విద్యాసంస్థల్లో రెగ్యులర్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, సర్వీస్ ఔట్ సోర్సింగ్ ద్వారా విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం, జీఎన్ఎం, నర్సులకు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యార్థుల రోజువారీ సంరక్షణ వంటి అంశాల్లో శిక్షణ ప్రారంభించారు. గురుకులం ఆధ్వర్యంలో బుధవారం నుంచి ఈనెల 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 7 కేంద్రాల్లో వీరికి శిక్షణ ఇస్తారు. మన్యం జిల్లా పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, అల్లూరి జిల్లా పాడేరు, ప్రకాశం జిల్లా యర్రగొండ పాలెం, నంద్యాల జిల్లా మహానంది, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## నేటి నుంచి యువజనోత్సవాలు

విజయవాడ(చైతన్యరథం): యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో ఈ నెల 18 నుంచి 20 వరకు మూడురోజుల పాటు రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు యువజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్.భరణి ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కె.ఎల్ విశ్వవిద్యాలయం, వేదిక గా ఈ కార్యక్రమాలు జరుగనున్నాయని తెలిపారు. యువతలో సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. జిల్లాస్థాయిలో ఎంపికైన వారు వివిధ సాంస్కృతిక, కళాత్మక సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ప్రతి జిల్లాలో ఎంపికైన ప్రతిభావంతులైన యువతకు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను ప్రద ర్శించే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి యువ జన ఉత్సవాల్లో భాగంగా జానపద నృత్యాలు, జానపద గీతాలు, శాస్త్రీయ నృత్యాలు, శాస్త్రీయ సంగీతం, నాటకాలు, చిత్రలేఖనం, కవిత్వం, కథా రచన, ప్రసంగం, క్విజ్, ఫోటోగ్రఫీ వంటి విభా గాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలి పారు. అలాగే ఎంపికైన విజేతలను జాతీయ స్థాయిలో ప్రాతి నిధ్యం వహించే అవకాశం కూడా కల్పించనున్నట్లు వివరించారు.

## పారదర్శకంగా వికసిత్ భారత్ రోజ్‌గార్

**ఉపాధిహామీలో బోగస్ చెల్లింపులకు చెక్: ఇరవై సూత్రాల అమలు ఛైర్మన్ లంకా దినకర్**

అమరావతి(చైతన్యరథం): ప్రస్తుత అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణాత్మక సంస్కరణలు అత్యవసరం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లాలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన అనంతరం ఈ అవసరం మరింత స్పష్టంగా కనిపించింది. పథకాన్ని పునర్వ్యవస్థీకరించే దిశగా చేపట్టిన సంస్కరణలు అనివార్యమైనవే కాక స్వాగతార్హమైన నిర్ణయం. ముఖ్యంగా " వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవిక హామీ మిషన్ (గ్రామీణ) (వీబీ-జీ రామ్ జీ) బిల్లు, 2025" గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కల్పనతో పాటు నాణ్యమైన ఆస్తుల సృష్టికి దోహదపడే విధంగా, నిధుల దుర్వినియోగాన్ని నివారిస్తూ పారదర్శకంగా అమలుకు ఉద్దేశించబడింది. ప్రస్తుతం ఉన్న ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 100 రోజుల ఉపాధి హామీని 125 రోజులకి పెంచడం ఒక కీలక సంస్కరణ. అలాగే, వీబీ=జీ రామ్ జీ కింద పని కోరిన వ్యక్తికి 15 రోజుల్లోగా ఉపాధి కల్పించని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భత్యం చెల్లించాల్సిన నిబంధనను ఈ బిల్లు యథాతథంగా కొనసా గిస్తోంది. వ్యవసాయ కాలంలో రైతులకు కార్మికుల లభ్యతపై ఏర్పడే వాస్తవ సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిలిపివేయడానికి అవకాశం కల్పించడం ఒక అత్యంత ముఖ్యమైన నిబంధన. దీని ద్వారా గ్రామీణ కార్మికులకు ప్రభుత్వ పథకం కింద 125 రోజులు, వ్యవసాయ సీజన్‌లో అదనంగా 60 రోజుల ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుంది. గ్రామీణాభివృద్ధి కోసం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 వ్యయ నిష్పత్తిలో నిధులు సమకూర్చడం వల్ల ఈ పథకం కింద వినియోగించే నిధుల పరి మాణం పెరిగి గ్రామీణ ఉపాధి విస్తరణకు, నాణ్యమైన ఆస్తుల సృష్టికి మరింత అవకాశం కలుగుతుంది. ఇది ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పం వికసిత్ భారత్ లక్ష్య సాధనకు బలమైన పునాదిగా నిలుస్తుందని తెలిపారు.

## పర్యాటక పాలసీతో ప్రోత్సాహకాలు

**- సంవత్సరం పొడవునా ఈవెంట్లు: ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్**

అమరావతి(చైతన్యరథం): జిల్లా కలెక్టర్ల సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ మాట్లాడు తూ నూతన పర్యాటక పాలసీతో పర్యాటక రంగానికి ప్రోత్సా హకాలు ఇస్తున్నట్లు తెలిపారు. కారవాన్ పర్యాటక విధానం, హెూమ్ స్టే, సాహస పర్యాటక కార్యకలాపాలకు మార్గదర్శకాలు జారీ చేసి పలు కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. గత ఏడాది కాలంలో 27 హెూటళ్ల ద్వారా 4,597 గదులను అందుబాటులోకి తెచ్చామన్నారు. గ్రామీణ, సాంస్కృతిక స్టేల కోసం హెూమ్ స్టే విధానాన్ని ప్రారంభించడం జరిగిందని, మొబైల్ ప్రయాణ అనుభవాల కోసం కారవాన్ పర్యాటకాన్ని పరిచయం చేశామని చెప్పారు. 7 హబ్‌లు, 25 సర్క్యూట్లతో సంవత్సరం పొడవునా, బహుళ-థీమ్ పర్యాటకాన్ని ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ప్రధాన జాతీయ పర్యాటక పథకాల కింద 8 ప్రాజెక్టులు సాధించా మని వివరించారు. ఈవెంట్స్ క్యాలెండర్‌ను రూపొందించి అన్ని జిల్లాల్లో సంవత్సరం పొడవునా ఈవెంట్లు నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్మాణ దశలోని గృహాలను జియో ట్యాగింగ్ చేయడానికి మొబైల్ యాప్‌ను రూపొందించడం జరిగింది. ప్రతి దశలో బిల్లుల విడుదలపై లబ్ధిదారులకు సమాచా రం పంపడం జరుగుతుందని తెలిపారు.

# ఇక ప్రతి ఫైలూ..ఈ ఫైలే

- ఫిజికల్ విధానానికి పూర్తిగా స్వస్తి పలకాలి
- అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే జరగాలి
- మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌కే ప్రాధాన్యం
- ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని

అమరావతి(చైతన్యరథం): జిల్లాల్లోని ప్రతి ప్రభుత్వ కార్యాల యంలోనూ ఇకపై ప్రతి ఫైలు కూడా ఈ-ఫైలుగానే నిర్వహిం చాలని, జనవరి 15వ తేదీ తర్వాత ప్రజలకు అన్ని సేవలు ఆన్ లైన్‌లోనే అందించనున్నామని ఈ దిశగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఐటీ, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని సూచించారు. ఈ-ఆఫీసు, ఆర్టీజీ కార్యకలాపాలపైన ఆయన జిల్లా కలెక్టర్ల సదస్సులో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వంలో దాదాపుగా అన్ని ఫైళ్లు ఈ-ఫైలు రూపంలోనే నిర్వహిస్తున్నారని అయితే జిల్లాలో ఇప్పటికీ కొన్ని కార్యాల యాల్లో కొంతమంది ఫిజికల్ ఫైళ్లు నడుపుతున్నారని తెలిపారు. ఈ విధానానికి ఇక పూర్తిగా స్వస్తి పలకాలని ఇకపై అన్ని ఫైళ్లు ఈ ఫైళ్లుగానే నిర్వహించాలని సూచించారు. జనవరి 15వ తేదీ నుంచి ప్రజలకు ప్రభు త్వం అందించే సేవలన్నీ కూడా ఆన్‌లైన్‌లోనే అందించాలని లక్ష్యంగా పెట్టు కుందన్నారు. ఈ ఆన్‌లైన్‌లో అందించే సేవల్లో మనమిత్ర వాట్సాప్ గవ ర్నెన్స్ ద్వారా సేవలం దించడమే మన మొదటి ప్రాధాన్యం కావాలన్నారు. ఆర్టీజీఎస్‌లో డేటా లేక్ సిద్ధంగా ఉందని, ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మరింత సులభతరం చేసుకోవడానికి వీలుగా ప్రస్తుతం తాము 98 యూస్ కేసెస్ రూపొందించే ప్రయత్నం జరుగు తోందని తెలిపారు.

**ఏటా 5 వేల మందికి క్వాంటం టెక్నాలజీపై శిక్షణ**

రాష్ట్రంలో ఏటా 5 వేల మందికి క్వాంటం టెక్నాలజీలో శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అమరావతి క్వాం టం వ్యాలీకి సంబంధించి ఇప్పటికే రూ.2,847 కోట్ల పెట్టుబ డులకు 29 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. గూగుల్ కాకుండా మిగిలిన ఇతర సంస్థలు కూడా రాష్ట్రంలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నాయని చెప్పారు. రూ.2,97,707 కోట్ల పెట్టుబడులతో డేటా సెంటర్లు ఏర్పాటు చేయడానికి పలు సంస్థలు ముందు కొచ్చాయని వీటికి సంబం ధించి భూ సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్లను కోరారు.

**జిల్లాల్లో ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేయాలి**

పెట్టుబడులు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ మాట్లాడుతూ ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో 13.26 లక్షల కోట్ల విలువైన 538 పైగా అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అన్ని జిల్లాల్లో ఆయా ప్రాజెక్టులు గ్రౌండ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 175 ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేయాల్సి ఉందని వాటికి నెలరోజుల్లోగా శంకుస్థాపనలు చేయాలని కలెక్టర్లను కోరారు. జిల్లా కలెక్టర్లు భూ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించి ఆయా ప్రాజెక్టులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాల న్నారు. ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటుతో అసెట్ క్రియేషన్‌తో పాటు పెద్దఎత్తున స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు లభిస్తాయని తెలిపారు.

**అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫేస్ రికగ్నిషన్ విధానం**

మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాలపై ఆ శాఖ కార్యదర్శి సూర్యకుమారి ప్రజంటేషన్ ఇస్తూ అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు.

**మహిళల ఆర్థిక సాధికారతకు కార్యక్రమాలు**

సెర్ప్ సీఈవో వి.కరుణ పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో మాట్లాడుతూ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలు విజయ వంతంగా పనిచేస్తూ మహిళలు వివిధ రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. బాంబూ మిషన్, మిల్లెట్ మిషన్, మోరింగా మిషన్, ఆక్వా బేస్డ్ సీవీడ్ కల్టివేషన్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతోందన్నారు. అదే విధంగా వ్యక్తిగత లైవ్లీ హుడ్ కార్యక్రమం కింద డ్రోన్ దీదీలు, ఎగ్ క్రాట్ దీదీలు, ఏజెంట్ దీదీలు (నిత్యావసర సరుకుల విక్రయం), నేటివ్ అరకు కాఫీ విక్రయం వంటివి ద్వారా మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు, సర్క్యులర్ ఎకానమీ కింద జూట్ బ్యాగుల తయారీ వంటి ప్రాజెక్టులతో ప్రోత్సహించడం జరుగుతోందని వివరించారు.

**ఎస్సీ కాంపొనెంట్ నిధులతో వసతులు**

సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల కార్యదర్శి ఎం.ఎం.నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల్లో ఎస్సీ కాంపొనెంట్ నిధులతో తగిన వసతులు కల్పించాలని కలెక్టర్లను కోరారు. ఎస్సీ ఆదర్శ గ్రామాల్లో వివిధ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలని సూచించా రు. నైపుణ్య శిక్షణ మరియు ఉన్నతి కార్యక్రమం కింద 1590 ఎస్సి యువతకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఉన్నతి 2.0 కార్యక్రమాన్ని జనవరిలో ప్రారంభించ డం జరుగుతుందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి మాట్లాడుతూ లక్ష ఎకరాల్లో కాఫీ పంట సాగుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. వచ్చే 2030 నాటికి 2.6 లక్షల ఎకరాల్లో కాఫీ సాగుకు ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రజలకు హార్టీకల్చర్ లైవ్లీ హుడ్ ప్రాజెక్టు కింద పసుపు, డైరీ డెవలప్మెంట్,రబ్బరు చెట్ల పెంపకం ప్రాజెక్టులను చేపట్టినట్లు తెలిపారు. 10 వేల మంది యువతకు నైపుణ్య శిక్షణకు చర్యలు చేపట్టామని చెప్పారు. లైవ్లీ హుడ్ ఇంప్లిమెంట్స్ కింద సుమారు 20 కోట్లతో వివిధ పనిముట్లు అందిస్తున్నట్లు చెప్పారు.

# తీరు మారకపోతే అగచాట్లు తప్పవు

## వైసీపీ నేతలపై రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారు నాయక్ ఎదురుదాడి



పల్నాడు, (చైతన్యరథం): రాష్ట్ర వైద్యరంగలో కలిగే పెనుమార్పులు..వాటి ఉత్తమ ఫలితాలు ప్రజలకు అందకూడదన్న దురుద్దేశంతోనే జగన్ అండ్ కో ఇన్నాళ్లూ పీపీపీపై దుమ్మెత్తిపోశారని ఎం దారు నాయక్ ఎదురుదాడి చేశారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారు నాయక్ బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దారు నాయక్ మాట్లాడుతూ " పీపీపీ విధానంపై పార్లమెంట్ స్థాయీ సంఘం సిఫార్సులు.. సదరు విధానాన్ని దేశమంతా అమలు చేయాలన్న ఆలోచన దిశగా తీసుకున్న నిర్ణయాలు.. రాష్ట్రంలో పీపీపీ విధానం అమలుపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీకి చెంపపెట్టు అనే చెప్పాలి. ప్రభుత్వ హక్కుల్ని పరిరక్షించే పీపీపీపై రాజకీయ లబ్ధికోసమే ఇన్నాళ్లూ జగన్ అండ్ కో దుమ్మెత్తి పోశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో రాష్ట్ర వైద్యరంగంలో తలెత్తే పెనుమార్పులు.. వాటియొక్క సత్ఫలితాలు ప్రజలకు చేరువకాకూడదు..కూటమిప్రభుత్వానికి మంచిపేరు రాకూడదన్నదే వైసీపీ దురుద్దేశం.మొత్తం దేశమే సమర్థించే నిర్ణయాన్ని చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్రంలో అమలు చేయడాన్ని భరించలేకే జగన్ అండ్ కో ఇన్నాళ్లు పీపీపీపై విషప్రచారం చేశారని పార్లమెంట్ స్థాయీ సంఘం సిఫార్సులతో నిజమైంది. ప్రైవేట్ వైద్య కళాశాలల్లో పెరిగిపోయిన వైద్యవిద్య ఖర్చును తగ్గించి, మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు చేరువ చేయాలన్న ప్రభుత్వ సత్సంకల్పానికి జగన్ అడ్డుతగిలాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి వైద్యవిద్య అభ్యసించడంకోసం విదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడే పరిస్థితి లేకుండా రాష్ట్రంలోనే ఉన్నతమైన ప్రమాణాలతో నాణ్యమైన వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని తప్పుపట్టిన వైసీపీనేతలు ఇప్పుడేం సమాధానం చెబుతారు? కరోనాను బ్లీచింగ్, పారాసెట్మాల్ తో తగ్గించవచ్చన్న అజ్ఞానులకు, ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసి, ప్రభుత్వ ఆసుపత్రులను దోపిడీ కేంద్రాలుగా మార్చుకున్న అసమర్థులకు పీపీపీకి, ప్రైవేటీకరణకు అర్థం తెలుస్తుందనుకోవడం ప్రజల పిచ్చితనం పాటి జాతీయ కోటాతో పనిలేకుండా కన్వీనర్ కోటాలో సగం మెడికల్ సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటాయనే కనీస ఆలోచన వైసీపీకి లేకపోవడం సిగ్గుచేటు. ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేయడం.. జనంతో ఛీ కొట్టించుకోవడం.. మరో దుష్ప్రచారానికి తెరతీయడం వైసీపీకి అలవాటుగా మారింది. ప్రజాభీష్టానికి అతీతంగా వాస్తవ విరుద్ధ రాజకీయాలను, పనిచేసే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడాన్ని నమ్ముకున్నంత కాలం వైసీపీకి నగుబాట్లు..జగన్ కు భరించలేని తలపోట్లే మిగులుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్, ఎస్సీ నాయకులు జయరాం తదితరులు పాల్గొన్నారు.




# రబీ రైతులకు విత్తనాల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కురుపాం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నాడు వ్యవసాయ శాఖ గుమ్మలక్ష్మీపురం సబ్‌డివిజన్ పరిధిలోని రైతులకు రబీ సీజన్‌కు అవసరమైన విత్తనాలను ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకువచ్చి దిగుబడులు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రబీ సాగు సకాలంలో ప్రారంభించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, డుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల వ్యవసాయ అధికారులు శంకర్రావు నాగేశ్వరరావు, నాయకులు రాజేష్, బలరాం, మురళి, నాగేశ్వరావు, బాలు, మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.






## మండల పభుత్వ ఉన్నతపాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

పెద్దాపురం, (చైతన్యరథం): ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనని శాసనసభ్యులు నిమ్మకాయ చినరాజప్ప, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరుబాబురాజుగారు డివైఈవో ( ప్రభాకర శర్మ, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరం గారు, ప్రధానోపాధ్యాయులు రవి గారు కెనడి, , శాస్త్రి, నాగు, సత్తిబాబు, సతీష్, ఆరిఫ్, వీరబాబు కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలల్లో మెరుగైన వైద్య సేవలు

## ధవళేశ్వరం పీహెచ్‌సీలో నూతన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



ధవళేశ్వరం, (చైతన్యరథం): ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని రాజమండ్రి రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. కొత్తగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లాలో ప్రథమంగా ఈ బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించడం విశేషం అన్నారు. ఈ నూతన భవనంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ పరీక్షలు, స్టోర్ రూమ్, హెచ్‌ఎంఐఎస్, రిపోర్టింగ్ రూమ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ భవనం నిర్మాణానికి ప్రభుత్వం సమకూర్చిన రూ.50 లక్షలతో పాటు, శాసనసభ్యుల సిఫార్సు మేరకు ఇంటర్నేషనల్ పేపర్ మిల్ లిమిటెడ్ సంస్థ సిఎస్‌ఆర్%-%1 నిధుల కింద సుమారు రూ.11 లక్షలు వెచ్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలల్లో ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉన్న వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పీహెచ్‌సీల్లో వైద్య సేవలతో పాటు మందులు, రక్త పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాలు తెలియక చాలా మంది ప్రజలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అధిక ఖర్చులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు ప్రధానంగా నిర్వహించడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సీజేరియన్ ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. సాధారణ ప్రసవాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు.ఈ ఆసుపత్రికి మినరల్ వాటర్ ప్లాంట్ అవసరం ఉందని తెలుపగా, దానిని కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రూ.11 లక్షలతో పాటు మొత్తం రూ.20 లక్షలతో అదనపు బ్లాక్ మరియు వేచి ఉండే గది నిర్మాణానికి సిఎస్‌ఆర్ విధానంలో పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయించేందుకు తాము చొరవ తీసుకుంటామని భరోసా ఇచ్చారు.వైద్య ఖర్చుల వల్ల ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలను గుర్తించి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో గత 17 నెలల్లో రూ.3 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం హయాంలో ఎన్‌టీఆర్ వైద్య సేవ కింద చికిత్సకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని, గత ప్రభుత్వం హయాంలో బాకీగా ఉన్న రూ.2600 కోట్లను విడతల వారీగా చెల్లింపులు చేస్తున్నట్లు వివరించారు. వైద్య అధికారులు మాట్లాడుతూ, ఈ నూతన భవనం ప్రారంభంతో ధవలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మరింత ఎక్కువ మంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, తలారి మూర్తి, పుక్కళ్ళ రాజు, ఆళ్ల ఆనందరావు, బీర ప్రకాష్, గుర్రాల వెంకట్రావు, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్‌వివి సత్యనారాయణ, డాక్టర్ రోహిత, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్, ఏఎన్‌ఎంలు, సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, వివిధ కేడర్లకు చెందిన ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఫలించిన సంకల్పం... అభయమిచ్చిన కేంద్రమంత్రి గడ్కరీ

## ఎంపీ పురందేశ్వరితో ఢిల్లీ వెళ్లిన ఎమ్మెల్యే మద్దిపాటి



గోపాలపురం, (చైతన్యరథం): శాసనసభ్యుడు, మద్దిపాటి వెంకట రాజు, రాజమండ్రి ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి, ఢిల్లీలో కేంద్ర రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కలిసి, జాతీయ రహదారులపై అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్ల విస్తరణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎం. నాగులపల్లి నుంచి ఫ్లైఓవర్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరించాలని అడిగారు. పుల్లలపాడు వద్ద అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని కోరారు. నల్లజర్ల నుంచి శ్రీలక్ష్మి థియేటర్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. అచ్చినపాలెం నుంచి నల్లజర్ల వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ, అనంతపల్లి నుంచి టోల్ ప్లాజా వరకు సర్వీస్ రోడ్డు విస్తరించాలని విన్నవించారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి, ఆయా రోడ్డు విస్తరణ పనులపై తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రయత్నం సఫలీకృతం కావడంలో సహకరించిన రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అతి త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.



# డీసీఎం పవన్ కళ్యాణకు ఎమ్మెస్ రాజు కృతజ్ఞతలు


మడకశిర, (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధి కోసం, గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడం కోసం, దెబ్బతిన్న రోడ్లను పునర్నిర్మించడం కోసం రూ.10.96 కోట్ల నిధులను విడుదల చేసిన ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్‌ను తమ కార్యాలయంలో మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ రాజును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మడకశిరను గాలికొదిలేశారని, రోడ్లు మొత్తం అస్తవ్యస్తంగా ఉన్నా పట్టించుకోలేదని పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. కూటమి పాలనలో గ్రామీణాభివృద్ధికోసం, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైన విధంగా నిధులు ఇవ్వడం చాలా ఆనందదాయకమని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు.



ఎంపీ పురందేశ్వరికి సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

# సేవాదృక్పథంతో పని చేయాలి

## అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు, (చైతన్యరథం): చాగల్లు మండలం చాగల్లు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చాగల్లు మండలంలో గల అంగన్వాడీ టీచర్లకు ఫోన్లు అందజేశారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గంలోని 223 మంది అంగన్వాడీ టీచర్లకు, 8 మంది సూపర్వైజర్లకు, బీపీసీ ఒక్కరికీ కలిపి 232 మొబైల్స్ అందించనున్నామని తెలిపారు. ఫోన్లు ద్వారా పోషణ ట్రాకర్, బాల సంజీవిని యాప్ల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ వివరాలు, సేవల అమలు స్థితిని అంగన్వాడీ టీచర్లు నేరుగా నమోదు చేయవచ్చని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం డిజిటల్‌గా నమోదు కావడం వల్ల పనితీరులో నాణ్యత పెరగడంతో పాటు ప్రభుత్వానికి తక్షణ సమాచారం అందుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, సీడీపీవో నాగలక్ష్మి, బొల్లిన శివ నాగేంద్ర, చాగల్లు గ్రామ అధ్యక్షులు దొంగ రామకృష్ణ, యంట్రప్రగడ అబ్బులు, తాళ్లూరి ప్రసాద్, ఎంపీటీసీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతోనే గిరిజనులకు న్యాయం

## రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్

భీమవరం, (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలన గిరిజన సమాజానికి నిర్లక్ష్యం, అణచివేత, అవమానాలను మాత్రమే మిగిల్చిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. గిరిజనులకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కులు, సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా రద్దు చేసి, వారి భవిష్యత్తును చీకట్లోకి నెట్టిన పాలనగా వైసీపీ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. గోదావరి జిల్లాల పర్యటనలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జిల్లా టీడీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, భీమవరం ఏఎంసీ డైరెక్టర్ బండి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సదస్సులో డాక్టర్ నరహరి వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో గిరిజనులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై గిరిజన సమాజ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా నరహరి ప్రసాద్ మాట్లాడుతూ, వైఎస్ జగన్ రెడ్డి ప్రభుత్వం గిరిజనులకు భూమి హక్కులు, ఉపాధి, విద్య, ఆరోగ్య రంగాల్లో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. గిరిజనులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ఎన్నికల సమయానికే గిరిజనులను గుర్తుకు తెచ్చుకునేదని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ప్రభుత్వంలో యువ నాయకులు, రాష్ట్ర మంత్రి లోకేష్ గిరిజనులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని నరహరి వరప్రసాద్ స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను తిరిగి అమలు చేయడమే కాకుండా, గిరిజనుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మరింత బలమైన సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగం పూర్తిగా పునరుజ్జీవం పొందిందని తెలిపారు.



గిరిజనుల సమస్యలకు తాత్కాలిక హామీలు కాదు, శాశ్వత పరిష్కారాలే లక్ష్యంగా టీడీపీ ముందుకు సాగుతోందని, గిరిజనుల అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న గిరిజనులు తమ సమస్యలను నేరుగా నరహరి వరప్రసాద్ వినిపించగా, వాటిని సావధానంగా విన్న ఆయన ప్రతి సమస్యను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి గిరిజనులకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, ఉండి ఏఎంసీ డైరెక్టర్ బండి నాగరాజు, గిరిజన సంఘాల నాయకులు సాల వెంకటేశ్వరరావు, ఇతర గిరిజన సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**వసతి గృహాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి, పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సవిత**

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతిలోని పద్మావతి గృహంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీ భరత్ కుమార్ రెడ్డి మరియు ఇతర బీసీ వెల్ఫేర్ అధికారులతో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవిత గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, జిల్లాలోని బీసీ హాస్టల్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లలో నివసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ఫుడ్ మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రమైన భోజనం తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

వచ్చే పరీక్ష ఫలితాల్లో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, వార్డెన్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వసతి ఏర్పాట్లు, భోజన నాణ్యతపై తరచూ తనిఖీలు నిర్వహించాలని, ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు.



**ఆప్కోలో సేల్స్ పెంచాలి**

ఆప్కో ఉత్పత్తుల విక్రయాలను గణనీయంగా పెంచే దిశగా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవిత సూచించారు. తిరుపతిలో ఆప్కో అధికారి శ్రీ రమేష్‌తో నిర్వహించిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఆప్కో ఉత్పత్తుల డిజైన్లను ఆధునికీకరించడంతో పాటు, యువతను ఆకర్షించే కొత్త మోడల్స్ రూపొందించాలని సూచించారు. ఆన్‌లైన్ మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంల ద్వారా ఆప్కో ఉత్పత్తులను రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సూచించారు. అలాగే కొన్నిచోట్ల ఆప్కో షాపులు శిథిలావస్థకు చేరుకున్నాయని వెంటనే ఆయా షాపులను మరమ్మతులు చేసి, ఆకర్షణీయంగా ఆధునీకరించాలని అధికారులకు సూచించారు.

**లేపాక్షి ఎంపోరియం సేల్స్ పెంపుపై మంతి సవిత సమీక్ష**

లేపాక్షి ఎంపోరియం సేల్స్ గణనీయంగా పెంచే దిశగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని మంత్రి సవిత లేపాక్షి మేనేజర్ తిరుమల బీపీ వెంకటేషన్ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న అమ్మకాల పరిస్థితి పై సమీక్షించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ హస్తకళలకు దేశవ్యాప్తంగా మంచి పేరు ఉంది. లేపాక్షి ఎంపోరియం ద్వారా కళాకారుల ఉత్పత్తులకు సరైన మార్కెట్ కల్పించాలి. డిజిటల్ మార్కెటింగ్, ఆన్‌లైన్ సేల్స్, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచారం నిర్వహించి అమ్మకాలు పెంచాలి" అని సూచించారు. అలాగే, కొత్త డిజైన్‌లతో ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకురావాలి. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో డిస్కౌంట్ ఆఫర్లు ఇవ్వాలని, యువతను ఆకర్షించే విధంగా షోరూమ్ లేఅవుట్ మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు.

# మత్తు రహిత సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు**



ఆముదాలవలస, (చైతన్యరథం): మత్తు రహిత సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన "అభ్యుదయం సైకిల్ యాత్ర" గొప్ప సామాజిక ఉద్యమమని ఆయన అభివర్ణించారు. శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం పట్టణం లో ఈ రోజు నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మత్తు పదార్థాలు వ్యక్తి జీవితాన్నే కాదు, కుటుంబం, సమాజం భవిష్యత్తునూ నాశనం చేస్తాయని హెచ్చరించారు. ?ప్రతి పౌరుడు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ఉందని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని కూన రవికుమార్ గారు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మత్తు వ్యతిరేక ఉద్యమం విస్తరించాలని అన్నారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ గారుజిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ యాత్రను విజయవంతం చేశారు. మత్తు రహిత సమాజ సాధనకు ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# క్రీస్తు బోధనల అనుసరణ అవశ్యం

**ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్**

పెనమలూరు, (చైతన్యరథం): నియోజకవర్గం కంకిపాడు గ్రామంలో సెమీక్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, క్రీస్తు పుట్టినరోజును ఆహ్వానిస్తూ సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం కొన్ని సంవత్సరాలుగా పెనమలూరు నియోజకవర్గంలో డిసెంబర్ మాసంలో ఎక్కువగా పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. క్రిస్మస్ పండుగ ఏ ఒక్క కులానికి వర్గానికి కాకుండా ప్రతి ఒక్కరు జరుపుకునేలా ప్రపంచవ్యాప్తంగా కాంతులతో మెరిసిపోతుందనీ, అటువంటి పండుగ వాతావరణంలో క్రైస్తవ సోదరసోదరీమణులు నన్ను కూడా మీ కుటుంబాలలో వ్యక్తిగా భావించిలిఆహ్వానించడం ఎంతో లిఆనందం కలిగిస్తుందని తప్పకుండా నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి పెద్దకొడుకులా , క్రీస్తుబోధనల వలె,తోడుగా నిలుస్తామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు, క్రైస్తవ కుటుంబసభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



# నిరుపేదలకు టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేల ఉపాధి కల్పన



నెల్లూరు, (చైతన్యరథం): పండ్లు, కూరగాయలు లాంటి చిరు వ్యాపారాలు చేసుకొని జీవనం సాగించే నిరు పేదలు తోపుడు బండ్లతో స్వయం ఉపాధి పొందవచ్చని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని వీపీఆర్ నివాసంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె 5 మంది చిరు వ్యాపారస్థులకు ఆమె తోపుడు బండ్ల పంపిణి చేశారు. కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు, బుచ్చి, కోవూరు మండలాలలో ఒక్కొక్కరికి ఇందుకూరు పేట మండలం ముదివర్తిలో ఇద్దరు లబ్ది దారులకు కలిపి మొత్తం 5 మందికి ఆమె తోపుడు బండ్లు అందచేశారు. నిరు పేదలు వాళ్ళ

**చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ**

కాళ్ళ మీద వాళ్లు నిలబడేలా స్వయం ఉపాధి:కల్పించడం కోసమే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో తోపుడు బండ్ల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఎవరి దగ్గరో పని చేసే అవసరం లేకుండా చిన్న పెట్టుబడితో ఆత్మాభిమానంతో బతికేందుకు ఇదొక గొప్ప అవకాశమన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న ఈ చిరు సహాయం తోపుడు బండ్లు అందుకున్న నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆకాంక్షించారు. అనంతరం తోపుడు బండ్లు అందుకున్న చిరు వ్యాపారులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, రాష్ట ఎమ్మెస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోవూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, బుచ్చి పట్టణ కౌన్సిలర్ లక్ష్మి కాంతమ్మ, టిడిపి సీనియర్ నాయకులు జెట్టి మదన్ కుమార్ రెడ్డి, కరకట్ట మల్లికార్జున, బత్తల రమేష్. బండి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు మొబైల్స్ పంపిణీ




కదిరి, (చైతన్యరథం): పట్టణం ఐసిడిఎస్ కార్యాలయం నందు అంగన్వాడి టీచర్స్ కు గతంలో ఇచ్చిన మొబైల్ ఫోన్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంగన్వాడీల సమస్యను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నూతన 5జీ మొబైల్ ఫోన్లు సమకూర్చింది. దీంతో గురువారం కదిరి పట్టణంలోనీ అంగన్వాడీలకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా నూతన మొబైల్ ఫోన్లను అలాగే అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లలకు ఫ్రీ స్కూల్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక , టిడిపి నాయకులు బహువుద్దీన్, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పర్యావరణం పట్ల అవగాహన పెరగాలి



నెల్లూరు, (చైతన్యరథం): పర్యావరణం పట్ల అవగాహన పెంచేందుకు స్థానిక ఎమ్మెస్ఎం హై స్కూల్లో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన పర్యావరణ అవగాహన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కోటంరెడ్డి సంధ్య పుస్తకాలు పంపిణీ చేసి విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టామని విద్యార్థుల్లో పర్యావరణ పట్ల అవగాహన పెరిగే విధంగా పుస్తకాలు రాసిన స్టూడెంట్ శ్రీరామ్ భీమరాజుకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు పర్యావరణ పట్ల అవగాహన పెంచుకొని ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని, ప్లాస్టిక్ బాటిల్తో నీళ్లు తాగకుండా గ్లాసు సీసాలు మెటల్ బాటిల్స్ తో నీళ్లు తెచ్చుకొని తాగాలని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం కారణంగా పర్యావరణం దెబ్బతినడమే కాకుండా క్యాన్సర్ వ్యాధి ప్రబలడానికి ప్రధాన కారణంగా ప్లాస్టిక్ తయారైందని, విద్యార్థులందరూ ఈ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివి దాంట్లో ఉన్నటువంటి డ్రాయింగ్స్ వేసి మీతోటి విద్యార్థులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ అమెరికాలో 12 స్టాండర్డ్ అనగా ఇక్కడ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదివే శ్రీరామ్ భీమ్ రాజ్ మంచి ఆశయంతో పుస్తకాలను తయారు చేశారని, ఆ పుస్తకాలను క్షేత్రస్థాయిలో పాఠశాలల్లో విద్యార్థులకు పంచి అవగాహన కల్పించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడడమే తన ధ్యేయంగా ఈ పుస్తకాన్ని రాశారని, ఇంత మంచి పుస్తకాలు రాసినటువంటి శ్రీరామ్ భీమరాజుకు హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను అన్నారు. ఈ పుస్తకాలను కడపలోని మాకు మిత్రుడైన జర్నలిస్ట్ రఘునాథ్ గారు మాకు పంపించి ఒక మంచి పాఠశాలలో పంపిణీ చేయమంటే ఈరోజు మన ఎమ్మెస్ స్కూల్లో ఈ పుస్తకాలను పంపిణీ చేశామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ గారు మాట్లాడుతూ ఈ పుస్తకం ఎంతో సమాచారం కూడుకున్నదని విద్యార్థులందరూ దీని క్షుణ్ణంగా చదివి పర్యావరణం పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు ఆకుల హనుమంతరావు, అంచూరు శ్రీనివాసులు నాయుడు, పసుపులేటి మల్లికార్జునరావు, సుభాన్ భాష, ఆమంచర్ల ప్రభాకర్, నవులూరు శ్రీకృష్ణ, రెడ్డి, శ్రీనివాసరావు, మోహన్ నాయుడు, శ్రీహరి, ఫణి, గౌసియా, అలీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు చంద్రశేఖర్, విశ్వం, రషీద్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.



రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న మంత్రి సవిత



విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

# అంగన్‌వాడీ కార్యకర్తల కష్టాలు తెలిసిన సీఎం చంద్రబాబు

## 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు, (చైతన్యరథం): పోషణ్ ట్రాకర్ యాప్ లో డైలీ యాక్టివిటీస్ అప్ డేట్ చేసేందుకై అంగన్ వాడీ కార్యకర్తలకు 5జీ స్మార్ట్ ఫోన్లు అందజేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. అంగన్ వాడీల కష్టాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు మానవత్వంతో స్పందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక అంగన్ వాడిల ఉద్యోగ విరమణ తరువాత 1 లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెన్ఫిట్ కల్పిచామన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అడిగిన అంగన్ వాడీలపై గత వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని గుర్తుచేశారు. అంగన్ వాడి కార్యకర్తలంటే స్టేటస్ పరంగా చిన్న ఉద్యోగమే అయినా చాలా బరువు బాధ్యతలు వున్న ఉద్యోగమన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ కార్యాలయంలో 4 మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ స్మార్ట్ ఫోన్లు అందచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడారు. బిడ్డ పుట్టక ముందు గర్భిణీలకు ఆరోగ్యం పై అవగాహన పౌష్టికాహార





పంపిణితో పాటు కాన్పు అయ్యాక బాలింతలకు సూచనలు సలహాలు యిస్తూ బుడి బుడి నడకల చిన్నారులకు అక్షరాభ్యాసం చేసే అంగన్ వాడి కార్యకర్తలకు ఆమె అభినందనలు తెలిపారు. అంగన్ వాడిలంటే తనకెంతో గౌరవమని అందుకే గత వైసిపి పాలనలో అంగన్ వాడి కార్యకర్తలపై పెట్టిన ఎత్తివేయమని అసెంబ్లీలో గళం విప్పానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్ వాడీల కష్టాన్ని గుర్తించి మానవత్వంతో స్పందించారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఉద్యోగ విరమణ చేసిన తర్వాత 1లక్ష రూపాయలు, ఆయాలు 60 వేలు ప్రయోజనం పొందేలా గ్రాట్యుటీ చెల్లింపునకు ఉత్తర్వులిచ్చారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల పక్షాన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలన్నీ ఇప్పుడు అన్‌లైన్‌లో జరుగుతున్న నేపథ్యంలో ఇన్నాళ్లు పాత మొబైల్స్‌తో పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా డైలీ యాక్టివిటీస్ అప్ డేట్ చేస్తూ అంగన్ వాడీ కార్యకర్తలు పడుతున్న అవస్థలు గుర్తించి ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు సామ్ సంగ్ 5జీ స్మార్ట్ ఫాన్స్ అందచేస్తున్నామన్నారు. కోవూరు నియోజకవర్గంలోని కోవూరు మండలం 86, విడవలూరు మండలం 75, కొడవలూరు మండలం 81, బుచ్చిరెడ్డి పాళెం మండలానికి 78 4 మండలాలకు సంబంధిన అంగన్వాడీలకు మొత్తం 320 సామ్ సంగ్ 5జీ స్మార్ట్ ఫాన్స్ అందచేశారు. గ్రామాలలో గడప గడపకు వెళ్లి సేవలందించే అంగన్‌వాడీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి చదువురాని గ్రామీణులకు వివరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు.

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హెనా సుజన్, సీడీపీవో శారద, తహసీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, పెన్నా డెల్టా చైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టీడపీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, కోవూరు, వేగూరు గ్రామ సర్పంచ్లు యాకసిరి విజయమ్మ, కరేటి అమరావతి జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులివెందుల టీడీపీలోకి భారీ చేరికలు

## కండువా కప్పి ఆహ్వానించిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి



పులివెందుల, (చైతన్యరథం): కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండలంలో, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైసీపీ కీలక నేత దేరంగుల చంద్రశేఖర్ గారు సహా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ పార్టీ కండువాలు కప్పి నూతనంగా చేరిన నాయకులను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజావ్యతిరేక విధానాలతో వైసీపీ పార్టీ నుంచి విసిగిపోయిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ బలం రోజు రోజుకు పెరుగుతోందని, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలకు విశ్వాసం మరింత బలపడుతోందని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం, బాధ్యతలు కల్పిస్తూ, పులివెందుల అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

## నిరసన సెగ తగిలేది నాకు కాదు అతనికే తగులుతుంది : పులివెందుల టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి



వేంపల్లె, (చైతన్యరథం): మండలంలో పెద్ద ఎత్తున వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరుతుండటాన్ని చూసి ఓర్వలేక సతీష్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని పులివెందుల టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి ఎద్దేవా చేశారు. నిరసన సెగ తగిలేది నాకు కాదు.. ప్రజల ఆదరణ కోల్పోతున్న వైసీపీకే ఆ సెగ తగులుతోందన్నారు. అమ్మగారిపల్లెలో తనకు బాణాసంచా పేల్చి, పూలవర్షంతో ఘనస్వాగతం పలికారని ఇది జీర్ణించుకోలేకే అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. నాకు నిరసన సెగ తగిలిందని వైసీపీ చంకలు గుద్దుకుంటోంది కానీ, ఇళ్లను ఖాళీ చేయించి బలవంతంగా జనాన్ని రప్పించారని, తాము స్వచ్ఛందంగా రాలేదని ఆ జనాలే చెప్పిన వీడియోను సభలో అందరికీ చూపించామన్నారు. దీన్ని బట్టే ఎవరికి ఆదరణ ఉందో అర్థమవుతోంది. మొన్నటి ఎన్నికల్లో అమ్మగారిపల్లెలో మాకు కేవలం 40 ఓట్లు వచ్చాయి. ఆ ఊరిలో మొత్తం ఉన్నది 200 ఓట్లు. కానీ ఇప్పుడు అక్కడ కీలక వైసిపి నాయకుడు, లాయర్ ఈశ్వర్ రెడ్డి టీడీపీలో చేరారు. దీంతో మా బలం పెరిగింది. ఇప్పుడు అక్కడ వైసీపీకి సమానంగా మాకు బలం ఉం

త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల పర్యటనకు రానున్నారని తెలిపారు. ఆయన వచ్చేలోపు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. పులివెందుల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారు. రాబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

# పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలి

## టీడీపీ కొత్త కమిటీలకు కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పిలుపు

కదిరి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నూతన టౌన్ కమిటీ, మండల కమిటీలను కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ ప్రకటించారు. కదిరి పట్టణం వీఆర్ ఫంక్షన్ హాల్‌లోజరిగిన పత్రికా సమావేశంలో నూతన టౌన్ మండల కమిటీలను ప్రకటించారు. పట్టణ అధ్యక్షులుగా డైమండ్ ఇర్ఫాన్‌ని యధావిధిగా కొనసాగించడం జరిగింది. కదిరి రూరల్ మండల అధ్యక్షులుగా రేకే హరికృష్ణ గారిని నూతన మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది గాండ్లపెంట మండల అధ్యక్షులుగా గొడ్డు వెలుగుల ప్రసాద్ గారిని నూతన మండల పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్ పి కుంట మండల అధ్యక్షుడిగా శ్రీ రాముల నాయుడు నూతనంగా ఎన్నుకోవడం జరిగింది తలుపుల మండలం పార్టీ అధ్యక్షుడిగా మేడ శంకర్‌ను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. నల్లచెరువు మండల పార్టీ అధ్యక్షుడిగా రాజశేఖర్‌ను యధావిధిగా కొనసాగించడం జరిగింది. తనకల్లు మండల పార్టీ అధ్యక్షుడిగా తొట్లపల్లి రెడ్డి శేఖర్ ఒడ్డిని యధావిధిగా కొనసాగించడం జరిగింది. పార్టీ పదవులు పొందిన వారిని అభినందిస్తూ నూతనంగా ఎన్నుకోబడిన మండల పార్టీ అధ్యక్షుడు యధావిధిగా కొనసాగించారు. టౌన్ మండల అధ్యక్షులు బాధ్యతగా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించి ఎల్లప్పుడూ ప్రజలలో ఉండాలని కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి పీవీ పవన్ కుమార్ రెడ్డి, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వారాజ్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలకు టెక్నాలజీ తోడు

## ఆలూరులో స్మార్ట్‌ఫోన్ల పంపిణీ చేసిన టీడీపీ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి

ఆలూరు, చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన "పోషణ్ అభియాన్"లో భాగంగా, ఆలూరు నియోజకవర్గవ్యాప్తంగా 321 అంగన్‌వాడీ కార్యకర్తలకు అత్యాధునిక స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలూరు టీడీడీ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి పాల్గొని కార్యకర్తలకు ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా వైకుంఠం మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత, 5జీ ఫోన్ల ద్వారా డేటా డిజిటలైజేషన్ రియల్ టైమ్ పర్యవేక్షణ సులభమన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి ఈ ఫోన్లు దోహదపడతాయన్నారు. పని భారం తగ్గుతుందన్నారు. రిజిస్టర్ల నిర్వహణ భారం తగ్గి, సేవలందించడం వేగవంతమవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58,000 మంది కార్యకర్తలకు ఈ ఫోన్లను అందించడం ద్వారా ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు.





రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న మంత్రి సవిత



అనంతపురం క్యాంప్ కార్యాలయానికి వివిధ సమస్యలు, కారణాలపై విచ్చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో సమావేశమైన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత




## మంటగలిసిన మానవత్వం..

**- బైక్‌పై ఆసుపత్రికి వెళుతున్న దంపతులకు ప్రమాదం**
**- కిందపడిన భర్తను కాపాడాలని చేతులు జోడించి వేడుకోలు**
**- ముందుకురాని వాహనదారులు**

బెంగళూరు నగరంలో హృదయవిదారక ఘటన చోటు చేసుకుంది. బనశంకరి ప్రాంతంలోని బాలాజీ నగర్ నివాసి అయిన, 34 ఏళ్ల గ్యారేజ్ మెకానిక్ వెంకట రమణన్ అర్ధరాత్రి 3:30 గంటల ప్రాంతంలో తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడ్డారు. గతంలో ఆయనకు ఒకసారి స్వల్ప గుండెపోటు వచ్చింది. దీంతో ఆయన భార్య రూపా వెంటనే ఆయన్ను బైక్‌పై ఆసుపత్రికి తరలించింది. మొదటి ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్ అందుబాటులో లేరని, రెండో ఆసుపత్రిలో ఈసీజీ చేసి మైల్డ్ హార్ట్ అటాక్ అని చెప్పి.. జయదేవ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. అంబులెన్స్ ఏర్పాటు చేయకపోవడంతో మళ్లీ బైక్‌పై బయలుదేరిన దంపతులు దారిలో ప్రమాదానికి గురయ్యారు. వెంకటరమణన్ రోడ్డుపై పడిపోయి నొప్పితో కొట్టుమిట్టాడాడు. రక్తంతో నిండిన రూపా చేతులు జోడించి వెళ్లే వాహనాలను ఆపి సాయం కోరింది. సీసీటీవీ దృశ్యాల్లో ఆమె ఆర్తనాదాలు రికార్డయ్యాయి. కానీ చాలాసేపు ఎవరూ ఆగలేదు. అనంతరం ఓ క్యాబ్ డ్రైవర్ ఆగి ఆసుపత్రికి తరలించాడు. అయితే అప్పటికే వెంకటరమణన్ మరణించాడు. 'నా భర్తకు ఎవరూ సాయం చేయలేదు. రక్తంతో నిండి చేతులు జోడించి వేడుకున్నా ఎవరూ రాలేదు' అని రూపా ఆవేదన వ్యక్తం చేసింది. అయితే, ఇంతటి దుఃఖంలోనూ కుటుంబం ఆయన కళ్లు దానం చేసి మరొకరికి చూపు ఇచ్చింది. వెంకటరమణన్‌కు ఐదేళ్ల కుమారుడు, 18 నెలల కూతురు ఉన్నారు. ఈ ఘటన ఆసుపత్రుల నిర్లక్ష్యం, అంబులెన్స్‌ల లేమి, ఆపదలో ఉన్నవారి పట్ల ప్రజల ఉదాసీనతను ఎత్తి చూపింది.

## ఇకపై ఆ సర్టిఫికెట్ ఉంటేనే ఢిల్లీలో పెట్రోల్, డీజిల్

**తప్పనిసరి చేసిన ప్రభుత్వం**

దేశ రాజధాని ఢిల్లీలో గాలి కాలుష్యం రోజు రోజుకు పెరుగుతూపోతోంది. జనం శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో అల్లాడిపోతున్నారు. నిన్న (మంగళవారం) ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400గా రికార్డు అయింది. దీంతో 'ది ఢిల్లీ పొల్యూషన్ కంట్రోల్ కమిటీ' గాలి కాలుష్యాన్ని తగ్గించటం కోసం కఠిన చర్యలు తీసు కుంటోంది. ఇందులో భాగంగానే ఢిల్లీ వ్యాప్తంగా బొగ్గు, వంట చెరుకుతో తయారు చేసే తందూరీ రోటీలపై బ్యాన్ విధించింది. డీపీసీసీ నిర్ణయం ప్రకారం సిటీలోని హోటల్స్, రెస్టారెంట్లు, తిను బండారాలు అమ్మే షాపులు తందూరీ రోటీలను తయారీ కోసం గ్యాస్ లేదా కరెంట్‌ను మాత్రమే వాడుకోవాలి.

**పీయూసీసీ ఉన్న వాహనాలకే ఇంధన అమ్మకాలు..**

కాలుష్య నివారణలో భాగంగా వాహనాలపై కూడా ఢిల్లీ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ ఉన్న వాహనాలకు మాత్రమే ఇంధనాన్ని అమ్మనుంది. ఈ మేరకు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా కీలక ప్రకటన చేశారు. పీయూసీ సర్టిఫికెట్ లేని వాహనాలకు ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతాల్లోని పెట్రోల్ స్టేషన్‌లలో పెట్రోల్ కానీ, డీజిల్ కానీ అమ్మరని తేల్చి చెప్పారు. జీఆర్‌ఏపీ 3, 4 సందర్భంగా ఢిల్లీ బయట రిజిస్టర్ అయిన బీఎస్ 4 కంటే తక్కువ స్టాండర్డ్ కలిగిన వాహనాలు ఢిల్లీలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.

**నేటి నుంచే కొత్త రూల్**

'ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నిషన్ .. ఆన్‌గ్రౌండ్ చెక్స్ ద్వారా వాహనాలకు సంబంధించిన పీయూసీసీ స్టాటస్, ఎమిషన్ క్యాటగిరీ చెక్ చేస్తాం. పీయూసీసీ సర్టిఫికెట్ లేని వారు.. బీఎస్ 4 కంటే తక్కువ స్టాండర్డ్ వాహ నాలను వాడుతున్న వారు పెట్రోల్ బంకుల దగ్గర, సరిహద్దు అధికారులతో గొడవలకు దిగవద్దని సూచించారు. గురువారం నుంచి కొత్త రూల్ అమల్లో ఉంటుంది. గత నవంబర్ నెలలో ఏక్యూఐ 20 పాయింట్లు తగ్గింది. గాలి కాలుష్యాన్ని తగ్గించటం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. 9 నుంచి 10 నెలల్లో గాలి కాలుష్యాన్ని పూర్తిగా తగ్గించటం ఏ ప్రభుత్వానికైనా అసాధ్యమైన పని. ఆమ్ ఆద్మీ పార్టీ కారణంగానే కాలుష్యమనే రోగం ఢిల్లీకి వచ్చింది. గాలి కాలుష్యం గురించి ప్రజలందరికీ క్షమాపణ చెబుతున్నా' అని అన్నారు.

# బంగ్లా హైకమిషనర్‌కు భారత్ సమన్లు

◆ **ఈశాన్య రాష్ట్రాలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలపై చర్యలకు ఉపక్రమణ**



ఈశాన్య రాష్ట్రాలపై బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్సీపీ) నాయకుడు హస్నాత్ అబ్దుల్లా ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంపై భారత్ చర్యలకు ఉపక్రమించింది. బంగ్లాను అస్థిరపరిస్తే.. సెవన్ సిస్టర్స్(7 ఈశాన్య రాష్ట్రాలు)ను ముక్కలు చేస్తామని బహిరంగంగా హెచ్చరించారు హస్నాత్ అబ్దుల్లా. ఈ విషయమై ఆ దేశ హైకమిషనర్ మహ్మద్ రియాజ్ హమీదుల్లాకు సమన్లు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించింది ఇండియా. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. బంగ్లాదేశ్‌లో భద్రతా పరిస్థితులు క్షీణించడంపై హమీదుల్లా ముందు ఆందోళన వ్యక్తం చేసింది భారత విదేశాంగ శాఖ. ఢాకాలోని ఇండియన్ ఎంబస్సీపై బంగ్లాదేశీయులు బెదిరింపులకు పాల్పడటాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. బంగ్లాలో ఇటీవల జరిగిన సంఘటనలకు సంబంధించి ఇండియాపై తప్పుడు కథనాలను పూర్తిగా తిరస్కరిస్తున్నట్టు స్పష్టం చేసింది. ఈ ఘటనలకు సంబంధించి తాత్కాలిక ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించకపోవడం లేదా సరైన ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరమని భావిస్తూ అసంతృప్తి వ్యక్తం చేసింది. భారత్.. బంగ్లాదేశ్‌తో సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. ఆ దేశంతో శాంతి, స్థిరత్వాన్ని కోరుకుంటున్నామని.. శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు గుర్తు చేసింది. తాత్కాలిక ప్రభుత్వం తన దౌత్య బాధ్యతలకనుగుణంగా బంగ్లాలోని భారత మిషన్లు, పోస్టుల భద్రతను నిర్ధారించాలని ఆశిస్తున్నట్టు స్పష్టం చేసింది ఇండియా. కాగా.. గతేడాది విద్యార్థుల ఆందోళన తర్వాత బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా రాజీనామా చేశారు. నాటి నుంచి భారత్– బంగ్లా సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి నాయకులు పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే వీటిని ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది భారత్.

# శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు రాష్ట్రపతి



శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు హైదరాబాద్‌కు చేరుకున్నారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలింసిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీలో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# 10 గంటల ముందే రిజర్వేషన్ చార్ట్ ప్రిపరేషన్

**- రైల్వే శాఖ కీలక నిర్ణయం**
**- ప్రయాణాల్లో అనిశ్చితి తొలగించేందుకే..**



రైలు ప్రయాణాల్లో అనిశ్చితి తొలగించడానికి రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రైలు బయల్దేరడానికి 4 గంటల ముందు తయారు చేసే రిజర్వేషన్ చార్టును ఇకపై దాదాపు 10 గంటల ముందుగానే ఖరారు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి చార్ట్ ప్రిపరేషన్ షెడ్యూల్ను రైల్వే బోర్డు అప్డేట్ చేసింది. దాదాపు 10 గంటల ముందే టికెట్ స్టేటస్ను చెక్ చేసుకోవడం ద్వారా ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవడానికి వీలు కలుగుతుంది. కొత్త టైమింగ్స్ ప్రకారం.. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బయల్దేరే రైళ్లకు తొలి చార్టును ముందురోజు రాత్రి 8 గంటలకల్లా రూపొందించాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 2.01 గంటల నుంచి రాత్రి 11.59 గంటల వరకుబీ అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు బయలుదేరే రైళ్ల తొలి చార్టును కనీసం 10 గంటల ముందు రూపొందించాలని రైల్వే బోర్డు తెలిపింది. కొత్త షెడ్యూల్ ప్రకారం చార్టుల తయారీకి సత్వరమే చర్యలు తీసుకో వాలని అన్ని జోనల్ కార్యాలయాలకు లేఖ రాసింది. దీనివల్ల చివరి నిమిషంలో ప్రయాణికులు కంగారుపడాల్సిన అవసరం ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి.

**వాలెట్ డబ్బులు విత్ డ్రా కుదరదు: రైల్వే మంత్రి**

ఐఆర్సీటీసీ వాలెట్ డిపాజిట్ చేసిన సొమ్మును విత్ డ్రా చేయడం కుదరదని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టంచేశారు. ఆ మొత్తంతో కేవలం టికెట్లు మాత్రమే కొనుగోలు చేయగలమని చెప్పారు. ఆ ఖాతా పూర్తిగా క్లోజ్ చేసిన సందర్భంలో మాత్రమే అందులో ఉన్న మొత్తం బ్యాంక్ ఖాతాకు బదిలీ అవుతుందని చెప్పారు. ఈ మేరకు లోక్సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్‌కు సంబంధించి ఆర్బీఐ జారీ చేసిన నిబంధనలు విత్రాకు అంగీకరించవని స్పష్టం చేశారు.

# ఇక భారత్ 'ట్యాక్సీ' యాప్

**- కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం**
**- జనవరి 1 నుంచి అందుబాటులోకి సేవలు**

కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణి కుల సౌలభ్యం కోసం కొత్తగా ట్యాక్సీ యాప్‌ను తీసుకొచ్చింది. 2026 జనవరి 1 నుంచి ఈ సేవలు అందుబాటులోకి వస్తున్న ట్టు కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం.. ప్రైవేట్ సంస్థలైన ఉబర్, ఓలా క్యాబ్‌లు అందిస్తున్న సేవలకు ధీటుగా ఈ యాప్‌ను నిర్వహించనుంది. ఈ యాప్‌లో సేవలందించేందుకు ఇప్పటికే సుమారు 56 వేల మంది డ్రైవర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు కేంద్రం వెల్లడించింది. దీంతో ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. అయితే తొలుత పైలెట్ ప్రాజెక్ట్ కింద ఢిల్లీలో ఈ యాప్ సేవల ను అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఆ తర్వాత దేశంలోని మిగిలిన ప్రాంతాలకూ విస్తరిస్తామని తెలిపింది. ఈ నిర్ణయంతో అటు వినియోగదారులకు, ఇటు వాహన డ్రైవర్లకు మేలు చేకూరనుంది.

# ఆ తొమ్మిది టోల్‌ప్లాజాలను తీసేయండి

**ఢిల్లీలో కాలుష్యం దృష్ట్యా సుప్రీంకోర్టు ఆదేశం**

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి ఏటా శీతాకాలంలో తీవ్రస్థాయికి చేరుకుంటున్న వాయు కాలుష్య సమస్యపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సంక్షోభం వార్షిక లక్షణంగా మారిందని, దీన్ని శాశ్వతంగా పరిష్కరించేందుకు దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమని పేర్కొంది. కాలుష్యానికి వాహనాలు ప్రధాన కారణాల్లో ఒకటిగా గుర్తించిన న్యాయస్థానం, ఢిల్లీలోకి ప్రవేశించే సరిహద్దుల్లోని టోల్ ప్లాజాలు ట్రాఫిక్ ఆటంకాలు, క్యూలకు దారితీసి కాలుష్యాన్ని పెంచుతున్నాయని గుర్తించింది. ఈ నేపథ్యంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాకు నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ సరిహద్దుల్లోని 9 టోల్ ప్లాజాలను తాత్కాలికంగా మార్చాలని లేదా సస్పెండ్ చేయాలని ఆదేశించింది. పీక్ వింటర్ నెలల్లో (అక్టోబర్ 1 నుంచి జనవరి 31 వరకు) టోల్ సేకరణను నిలిపివేయాలని, జనవరి 31 వరకు టోల్ ప్లాజాలు లేకుండా చూడాలని కోర్టు సూచించింది. టోల్ ప్లాజాలను 50 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని, ఇది ట్రాఫిక్ డైవర్ట్ చేసి కాలుష్యాన్ని తగ్గిస్తుందని పేర్కొంది. అదనంగా, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ తమ దీర్ఘకాలిక చర్యల ప్రణాళికను పునఃసమీక్షించి, దశలవారీగా అమలు చేయాలని ఆదేశించింది. కాలుష్య సమస్యకు ఏకకాలిక కారణాలు లేవని, నిపుణులు మాత్రమే శాశ్వత పరిష్కారాలు సూచించగలరని న్యాయస్థానం అభిప్రాయపడింది.

## ట్రంప్ కొత్త రూల్స్..

# భారత ఐటీకి భారీ షాక్




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసల విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం భారత ఐటీ కంపెనీలు, ఐటీ ఔట్‌సోర్సింగ్, స్టాఫింగ్ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

వీసా ఫీజు నిబంధన.. నైపుణ్యవంతమైన విదేశీ ఉద్యోగుల నియామకానికి అతిపెద్ద అడ్డంకిగా మారింది. ట్రంప్ పోకడవల్ల భారత బహుళజాతి కంపెనీలు భారీగా నష్టపోతాయన్నది బ్లూమ్‌బెర్గ్ న్యూస్ విశ్లేషణ. మే 2020నుంచి మే 2024 మధ్యకాలంలో ప్రధాన కంపెనీలు కొత్తగా నియమించుకున్న హెచ్ 1బి వీసా ఉద్యోగులలో దాదాపు 90శాతం మందికి ఫీజు వర్తిస్తుందని అంచనా. ప్రధానంగా ఇన్ఫోసిస్ (10,400), టీసీఎస్ (6,500), కాగ్నిజెంట్ (5,600) మంది ఉద్యోగులకు హెచ్1బీ వీసా ఫీజు నిబంధన వర్తిస్తే, ఆ కంపెనీలకు బిలియన్ డాలర్లకు పైగా అదనపు ఖర్చు తప్పదు. ఫీజు అమలులో చట్టపరమైన సవాళ్లున్నా.. వీసా డిమాండ్ గణనీయంగా తగ్గుతుందని, అనేక ఉద్యోగాలు విదేశాలకు తరలిపోతాయని ఐటీ పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. 'అసాధారణ ప్రతిభ కలిగిన విదేశీయులు అవకాశాలను కోల్పోతారనే భయముంది' అని ఐటీ కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇమ్మిగ్రేషన్ అటార్నీ జోనాథన్ వాస్డెన్ వ్యాఖ్యానించారు. అయితే.. 'గత కొన్నేళ్లుగా వీసాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించాం. కొన్ని ప్రత్యేక సాంకేతిక ఉద్యోగాలకు మాత్రమే ఉపయోగిస్తున్నాం' అని కాగ్నిజెంట్ ప్రతినిధి వెల్లడించారు. సాధారణంగా, హెచ్ 1బీ వీసా ద్వారానే విదేశీయులు అమెరికాలో ఉద్యోగాలు పొందుతారు. ఏటా అందుబాటులో ఉండే 85,000 వీసా స్లాట్లలో అధిక భాగం టెక్, ఐటీ కంపెనీలవే.

నైపుణ్యవంతమైన విదేశీయులను చౌకగా నియమించుకుంటూ.. స్థానికులకు దెబ్బకొట్టేందుకు ఈ ప్రోగ్రామ్‌ను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. 'అమెరికా వ్యాపారాలకు అధిక నైపుణ్యం కలిగిన కార్మికులను పొందడానికి.. వ్యవస్థను దుర్వినియోగం చేసి వేతనాలను తగ్గించే కంపెనీలను అడ్డుకోడానికి ఇది సహాయపడుతుంది' అని వైట్‌హౌస్ ప్రతినిధి టేలర్ రోజర్స్ వ్యాఖ్యానించారు. అయితే, వీసా ఫీజు పెంపు నిర్ణయాన్ని అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి వ్యాపార సంఘాలు కోర్టుల్లో సవాల్ చేయగా.. కేసుపై విచారణ జరగనుంది. చాలా కంపెనీలు న్యాయస్థానాల తీర్పు కోసం వేచి చూడకుండానే తమ నియామక ప్రణాళికలను మార్చుకుంటున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరిగే వీసా లాటరీ, ఈ ఫీజు ఎంతవరకు విజయవంతమైందో తెలియజేస్తుంది. కొత్త ఖర్చులు, లాటరీ నిబంధనలలో మార్పుల వల్ల వచ్చే ఏడాది లాటరీ దరఖాస్తులు 30 నుంచి 50శాతం వరకూ తగ్గుతాయని అంచనా. 'ట్రంప్ యంత్రాంగం లక్ష డాలర్ల రుసుము, వెయిటెడ్ లాటరీ నిబంధనలతో కలిసి హెచ్-1బి లాటరీకి సంబంధించి మార్కెట్ ప్రవర్తనను మార్చే కొత్త ప్రోత్సాహకాలను సృష్టించింది" అని వ్యాఖ్యానిస్తున్న టెక్ ఎక్స్‌పర్ట్సూ లేకపోలేదు.

# మా నాన్నను ఇక చూడమేమో

## ఇమ్రాన్ ఖాన్ తనయుల ఆందోళన



ప్రస్తుతం జైల్లోవున్న పాక్ మాజీ ప్రధాని ఇమ్రానాఖాన్‌తో మాట్లాడి చాలా నెలలైందని అతని తనయులు ఖాసీం, సులేమాన్ ఖాన్లు ఆవేదన వ్యక్తంచేశారు. తమ తండ్రిని జైలు నిర్బంధ గదిలో ఉంచి మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఓ వార్తా సంస్థకిచ్చిన ఇంటర్వ్యూలో ఖాసీం మాట్లాడుతూ.. 'ఆయన్ను రెండేళ్లకు పైగా నిర్బంధ గదిలో ఉంచారు. మురుగు నీరిస్తున్నారు. హెపటైటిస్‌తో చనిపోతున్న ఖైదీల మధ్య ఆయనున్నారు. అక్కడి పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. ఎవరితో మాట్లాడే అవకాశమివ్వకుండా.. ఏకాంతంగా ఉంచారు. ఆయనను బయటకు తీసుకొచ్చేందుకు ఏమార్గం కన్పించడం లేదు. అయినా మా నమ్మకం ఇంకా అలానే ఉంది. ప్రస్తుతం పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి. ఆయనను మళ్లీ ఎప్పటికీ చూడలేమేమో అని ఆందోళన చెందుతున్నాం' అన్నారు. ఇక, సులేమాన్ మాట్లాడుతూ.. రోజులో ఎక్కువసేపు తన తండ్రి నిర్బంధ గదిలోనే గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇమ్రాన్ ఇప్పుడు పూర్తిగా ఒంటరిగా ఉన్నారని ఇటీవల సైనికాధికారులు ప్రకటించినట్టు చెప్పారు. అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా.. ఆయన జైలు జీవితం ఉందన్నారు. ఇదిలాఉండగా ఇమ్రాన్ జైలులోనే మృతి చెందారంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఆయనను కలిసే అవకాశం కల్పించాలంటూ కుటుంబసభ్యులు, ఇమ్రాన్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం కూడా అడియాలా జైలు ముందు భారీ నిరసన తెలిపారు. కాగా.. ఇమ్రాన్ సోదరి ఉజ్మా ఖానుమ్ మాజీ ప్రధానిని ఇటీవల కలిశారు. ఆయన జైలులో సురక్షితంగానే ఉన్నారని ఆమె తెలిపారు.

## పని మానేసి.. ప్రియురాలితో చక్కర్లా?

### ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ వైఖరిపై విమర్శలు



అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో ఇటీవల కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. దుండగుడిని పట్టుకునేందుకు యూఎస్ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తన ప్రియురాలు అలెక్సీస్ విల్కిన్స్‌తో కలిసి ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొనడంపై తీవ్ర చర్చ జరుగుతుంది. పటేల్‌పై నెట్టింట విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విశ్వవిద్యాలయంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా.. మరో తొమ్మిదిమంది గాయపడ్డారు. నిందితుడి కోసం ఫెడరల్ ఏజెంట్లు, స్థానిక పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. అతడి సమాచారం అందించిన వారికి 50వేల డాలర్లు ఇస్తామని ఎఫ్‌బీఐ ప్రకటించింది. ఈ నేపథ్యంలో కాష్‌పటేల్, ఆయన ప్రియురాలు పాల్గొన్న పాడ్‌కాస్ట్‌కు సంబంధించిన టీజర్‌ను అధ్యక్షుడు ట్రంప్ సలహాదారు స్టీఫెన్ మిల్లర్ సతీమణి విడుదల చేశారు.

ఇది నెట్టింట వైరల్ అవుతుంది. దీంతో పటేల్ బ్యూరోకు సంబంధించిన అత్యవసర బాధ్యతలకంటే వ్యక్తిగత విషయాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారంటూ విమర్శలు వస్తున్నాయి. కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ ఈ పాడ్‌కాస్ట్ టీజర్ను షేర్ చేస్తూ.. పటేల్‌పై విరుచుకుపడ్డారు. బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులకు పాల్పడిన నిందితుడు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నాడన్నారు. అతడిని ఎఫ్‌బీఐ అధికారులు ఇంకా పట్టుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పన్ను చెల్లింపుదారుల డబ్బుతో నడిచే ప్రైవేటు జెట్లో తన స్నేహితురాలితో కలిసి ప్రయాణించడానికి, పాడ్‌కాస్ట్‌లో పాల్గొనడానికి మాత్రం ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్‌కు సమయం ఉందంటూ ఎద్దేవా చేశారు.

మరికొంతమంది కూడా ఇలాంటి విమర్శలే చేశారు. ఇక, గతంలోను పటేల్‌పై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. ఆయన వ్యక్తిగత పర్యటనలకు ప్రభుత్వ జెట్‌ను వినియోగించడంపై పలువురు విమర్శలు చేశారు.

## స్పృహలోకొచ్చిన నవీద్!

### సిడ్నీ కాల్పుల ఘటన.. హాస్పిటల్ బెడ్‌పైనే అరెస్ట్

ఆస్ట్రేలియా 'బోండీ బీచ్' ఉగ్రదాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. 15మందిని బలితీసుకున్న మారణహోమానికి కారకుడు 25 ఏళ్ల నవీద్ అక్రమ్.. ఎదురు కాల్పుల్లో గాయపడి కోమాలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. ఇప్పుడితను స్పృహలోకి రావడంతో పోలీసులు.. హాస్పిటల్ బెడ్‌పైనే అరెస్ట్ చేశారు. నిందితుడిపై ఉగ్రవాద చర్యతోపాటు మొత్తం 59 నేరారోపణలను ఆస్ట్రేలియా ప్రభుత్వం నమోదు చేసింది. కాల్పుల్లో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లిన నవీద్.. మంగళవారం మధ్యాహ్నం స్పృహలోకి వచ్చినట్టు అధికార్లు తెలిపారు. అతను కళ్లు తెరవగానే హాస్పిటల్ బెడ్‌పైనే సిద్ధంగా ఉన్న డిటెక్టివ్‌లు అతడిని అధికారికంగా అదుపులోకి తీసుకున్నారు. నవీద్ అక్రమ్‌పై ఆస్ట్రేలియా పోలీసులు అత్యంత కఠినమైన 59 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వీటిలో ఒక ఉగ్రవాద చర్య, 15 హత్యలు, 40 హత్యాయత్నం కేసులున్నాయి. అంతేకాకుండా జనసమ్మర్థం ఉన్న ప్రాంతంలో పేలుడు పదార్థాలను అమర్చడం, తీవ్ర హాని కలిగించే ఉద్దేశంతో ఆయుధాలను వాడటం, ఉగ్రవాద చిహ్నాలను బహిరంగంగా ప్రదర్శించడం వంటి తీవ్రమైన ఆరోపణలను అతను ఎదుర్కొంటున్నాడు. నిందితుడు చట్టపరమైన ప్రక్రియలను అర్థం చేసుకునే స్థితిలో ఉన్నాడని.. వైద్యులు ధృవీకరించిన తర్వాతే పోలీసులు అరెస్ట్ ప్రక్రియను పూర్తి చేశారని అధికార్లు వెల్లడించారు.

**ఫిలిప్పీన్స్‌లో శిక్షణ?**

బోండీ బీచ్ మారణకాండ కారకుడైన.. పోలీసు కాల్పుల్లో హతుడు 50 ఏళ్ల సాజిద్ అక్రమ్ స్వస్థలం హైదరాబాద్ అన్నది సంచలనం రేకెత్తించిన విషయం. 1998లో ఉపాధి కోసం ఆస్ట్రేలియా వెళ్లిన సాజిద్.. అక్కడే యూరోపియన్ మహిళను పెళ్లాడి స్థిరపడ్డాడు. అతని కుమారుడే నవీద్. సాజిద్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే కలిగి ఉన్నాడని.. అయితే గత 27 ఏళ్లలో కేవలం ఆరుసార్లు మాత్రమే హైదరాబాద్‌కు వచ్చాడని తెలంగాణ పోలీసులు ధృవీకరించారు. తండ్రీకొడుకులు నవంబర్ 1నుంచి 28 వరకు ఫిలిప్పీన్స్‌లో పర్యటించినట్టు దర్యాప్తులో తేలిన అంశం. అక్కడ వీరు ఇస్లామిక్ స్టేట్ సానుభూతిపరులను కలిశారని, సైనిక తరహా శిక్షణ తీసుకున్నట్టు ఆస్ట్రేలియా నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. అయితే వీరి రాడికలైజేషన్‌కు భారత్‌తో గానీ, తెలంగాణతోగానీ ఎటువంటి సంబంధం లేదని తెలుస్తోంది. ఘటనను తీవ్రంగా పరిగణిస్తోన్న ఆస్ట్రేలియా.. నిందితుడికి అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో ఉన్న సంబంధాలపై లోతైన విచారణ సాగిస్తోంది.

## మరో 20 దేశాలపై..

# ట్రంప్ ట్రావెల్ బ్యాన్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జాతీయ భద్రతను సాకుచూపుతూ మరో 20 దేశాలకు ట్రావెల్ బ్యాన్‌ను విస్తరించారు. అందులో భాగంగా పాలస్తీనియన్ అథారిటీపైనా ప్రయాణ ఆంక్షలు విధిస్తున్నట్టు ప్రకటించారు. ఈ ఏడాది ఆరంభంలో విధించిన ఆంక్షలకు అదనంగా వీటిని చేర్చడంతో.. అమెరికా ప్రవేశంపై పరిమితులు ఎదుర్కొంటున్న దేశాల సంఖ్య ఇప్పుడు రెట్టింపైంది. ఈ జనవరి 1నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి.

తాజా ఉత్తర్వుల ప్రకారం.. ఐదు దేశాల పౌరులపై అమెరికా పూర్తిస్థాయి నిషేధాన్ని విధించింది. ఇందులో బుర్కినా ఫాసో, మాలి, నైజర్, దక్షిణ సూడాన్, సిరియాలున్నాయి. వీటితోపాటు పాలస్తీనియన్ అథారిటీ జారీ చేసిన ప్రయాణ పత్రాలు ఉన్నవారు అమెరికాకు వలస రాకుండా పూర్తి నిషేధం విధించారు. గతంలో పాక్షిక ఆంక్షలున్న లావోస్, సియెర్రా లియోన్ దేశాలనూ ఇప్పుడు పూర్తి నిషేధిత జాబితాలోకి చేర్చారు. మరో 15 దేశాలపై పాక్షిక ఆంక్షలు విధించారు. ఇందులో నైజీరియా, సెనెగల్, టాంజానియా, అంగోలా, జాంబియా, జింబాబ్వేవంటి ఆఫ్రికా దేశాలతోపాటు కరేబియన్ దేశాలైన డొమినికా, ఆంటిగ్వా అండ్ బార్బుడాలూ ఉన్నాయి. ఈ నిర్ణయానికి ప్రధానం కారణంగా అమెరికా భద్రతా లోపాలను చూపిస్తోంది. ఆయా దేశాల్లో అవినీతి ఎక్కువగా ఉండటం, నకిలీ పౌర పత్రాలు, నేర చరిత్రను తనిఖీ చేసే వీలు లేకపోవడంవంటి అంశాలను వైట్ హౌస్ ప్రస్తావించింది. అంతేకాకుండా వీసా గడువు ముగిసినా అమెరికాలోనే ఉండిపోవడం, తమ దేశ పౌరులను తిరిగి తీసుకెళ్లడానికి ఆయా ప్రభుత్వాలు నిరాకరించడం వంటి కారణాల వల్ల ఈ కఠిన చర్యలు తప్పలేదన్నట్టు ఇప్పటికే వెల్లడించింది. ముఖ్యంగా గత నెలలో వాషింగ్టన్ డీసీలో ఇద్దరు నేషనల్ గార్డ్స్ సిబ్బందిపై అఫ్గాన్ పౌరుడు జరిపిన కాల్పుల ఘటన తర్వాత, వలస విధానాలను మరింత కఠినతరం చేయాలని ట్రంప్ నిర్ణయించడం తెలిసిందే.

# ఐపీఎల్ పూర్తి జట్లు



**రాయల్ చాలెంజర్స్ బెంగళూరు**

రజత్ పాటిదార్ (కెప్టెన్), విరాట్ కోహ్లి, దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, కృనాల్ పాండ్యా, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, జాకబ్ బెథెల్, జోష్ హేజిల్‌వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, నువాన్ సింగ్, భువనే శ్వర్ కుమార్, అభినందన్ సింగ్, సుయాష్ శర్మ, వెంకటేష్ అయ్యర్, జాకబ్ డఫీ, సాత్విక్ దేస్వాల్, మంగేష్ యాదవ్, జోర్డాన్ కాక్స్, విక్కీ ఓస్వాల్, విహాన్ మల్హోత్రా, కనిష్క్ చౌహాన్.

**సన్‌రైజర్స్ హైదరాబాద్**

కమిన్స్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, స్మరణ్, ఇషాన్ కిషన్, క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, కమిందు మెండిస్, హర్షల్ పటేల్, బ్రైడన్ కోర్సే, జయదేవ్ ఉనద్కత్, ఎషాన్ కుమార్ అన్సూత్, ఎషాన్ మలింగ, ఓంకార్ తర్మలే, అమిత్ కుమార్, ప్రఫుల్ హింగే, క్రేన్స్ ఫుల ్ట్రా, లియామ్ లివింగ్‌స్టోన్, శివమ్ మావి, జాక్ ఎడ్వర్డ్స్.

**రాజస్థాన్ రాయల్స్**

రవీంద్ర జడేజా, సామ్ కర్రాన్, డోనోవన్ ఫెరీరా, సందీప్ శర్మ, శుభమ్ దూబే, వైభవ్ సూర్యవంశీ, లువాన్-డ్రే ప్రిటోరియస్, షిమ్రోన్ హెట్మెయర్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, ర్యాన్ పరాగ్, యుధ్వీర్ సింగ్, టుస్ జోఫ్రేనా అర్షపన్ చరక్, అర్షపన్ చరక్, రవి బిష్ణోయ్, సుశాంత్ మిశ్రా, యశ్‌రాజ్ పుంజా, విఘ్నేష్ పుత్తూరు, రవి సింగ్, అమన్ రావ్, బ్రిజేష్ శర్మ, ఆడమ్ మిల్నే, కుల్దీప్ సేన్

**కోల్‌కత్తా నైట్ రైడర్స్**

అజింక్య రహానే, అంగ్క్రిష్ రఘువంశీ, అనుదు రాయ్, హర్షిత్ రాణా, మనీష్ పాండే, రమణదీప్ సింగ్, రింకు సింగ్, రోవ్‌మన్ పావెల్, సునీల్ నరైన్, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి, కామెరూన్ గ్రీన్, టిపతిర్ అలెన్, టీజా, అల్లెన్ ప్రశాంత్ సోలంకి, రాహుల్ త్రిపాఠి, టిమ్ సీఫెర్ట్, ముస్తాఫిజుర్ రెహమాన్, సార్థక్ రంజన్, దక్ష్ కమ్రా, రచిన్ రవీంద్ర, ఆకాష్ దీప్.

**ముంబయి ఇండియన్స్**

హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, ర్యాన్ రికిల్టన్, రాబిన్ మింజే, రాజ్ బావా, రఘు శర్మ, మిచెల్ సాంట్నర్, కార్బిన్ బాష్, నమన్ ధీర్, జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, అల్లా గఫాంజర్, అశ్వనీ కుమార్, విల్ జాక్ రుధర్ షెహర్, దీపక్ చహర్, మార్కండే, శార్దూల్ ఠాకూర్, క్వింటన్ డికాక్, డానిష్ మలేవార్, మహ్మద్ ఇజార్, అథర్వ అంకోలేకర్, మయాంక్ రావత్.

**పంజాబ్ కింగ్స్**

ప్రభాసిమ్రాన్ సింగ్, ప్రియాంష్ ఆర్య, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), శశాంక్ సింగ్, నేహాల్ వధేరా, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్‌జోయ్, మార్కో యన్సెన్, హర్‌ప్రీత్ బ్రార్, యుజ్వేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, ముషీర్ ఖాన్, పాలా అవినాష్, హర్నోర్, ఎమ్ షెన్‌వి, హర్నోర్, హర్నోర్, బార్ట్‌లెట్, లక్కీ ఫెర్గూసన్, వైషాక్ విజయ్‌కుమార్, యశ్ ఠాకూర్, విష్ణు వినోద్, కూపర్ కొన్నోలీ, బెన్ ద్వార్షుయిస్, ప్రవీణ్ దూబే, విశాల్ నిషాద్.

**గుజరాత్ టైటాన్స్**

శుభమన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, కుమార్ కుషాగ్రా, అనుజ్ రావత్, జోస్ బట్లర్, నిశాంత్ సింధు, వాషింగ్టన్ సుందర్, గ్లెన్ ఫిలిప్స్, అర్షద్ ఖాన్, షారూఖ్ ఖాన్, రాహుల్ తెవాటియా, కగిసో రబాడా, మహ్మద్ సిరాజ్, పర్షిద్ సింగ్ బి, మాన్ సిరాజ్, పర్షిద్ శర్మ, రబాడా, ఇషాంత్ కృష్ణ, ఇషాంత్ సుతార్, సాయి కిషోర్, జయంత్ యాదవ్, అశోక్ శర్మ, జాసన్ హోల్డర్, టామ్ బాంటన్, పృథ్వీ రాజ్ యర్రా, ల్యూక్ వుడ్.

**లక్నో సూపర్ జెయింట్స్**

అబ్దుల్ సమద్, ఆయుష్ బదోని, ఐడెన్ మర్‌క్రామ్, మాథ్యూ బ్రిట్జ్‌కే, హిమ్మత్‌సింగ్, రిషబ్ పంత్ (కెప్టెన్), నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్, షాబాజ్ అహ్మద్, అర్షిన్ కులకర్ణి, మయాంక్ యాదవ్, అవేశ్ ఖాన్, మయాంక్ యాదవ్, అవేష్ ఖాన్, ప్రిన్స్ సిద్ధ్‌ఖాన్, డిమాగ్రన్ సిద్ధర్ ఖాన్, డి. సింగ్, మహమ్మద్ షమీ, అర్జున్ టెండూల్కర్, వనిందు హసరంగా, అన్రిచ్ నోకియా, ముకుల్ చౌదరి, నమన్ తివారీ, అక్షత్ రఘువంశీ, జోష్ ఇంగ్లిస్.

**ఢిల్లీ క్యాపిటల్స్**

నితీష్ రాణా, అభిషేక్ పోరెల్, అజయ్ మొండల్, అశుతోష్ శర్మ, అక్షర్ పటేల్, దుష్మంత చమీర, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, మాధవ్ తివారీ, మిచెల్ స్టార్క్, సమీర్ రిజ్వీ, టి నటరాజన్, త్రిపురాన విజయ్, ట్రిస్టన్ డివిడిబ్ నిగమ్, ట్రిస్టన్ స్టబ్స్, బెంత్ రాజ్, ఎమ్. నబీ, పాతుమ్ నిస్సాంక, లుంగీ ఎన్గిడి, సాహిల్ పరాఖ్, పృథ్వీ షా, కైల్ జేమీసన్.

**చెన్నై సూపర్‌కింగ్స్**

రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ఆయుష్ మాత్రే, ధోనీ, సంజూ శాంసన్, డెవాల్డ్ బ్రీవిస్, ఉర్విల్ పటేల్, శివమ్ దూబే, జామీ ఓవర్టన్, రామకృష్ణ ఘోష్, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్, గుర్జప్నీత్ సింగ్, శ్రేయాస్ గోపాల్, ముఖేష్ చౌదరి, నాథన్ ఎల్లిస్, అకీల్, షార్ట్ విస్సేన్, అకీల్, షార్ట్ హెుస్సేన్, మఠన్ ఎల్లిస్, ప్రత్క్ శర్మ, సర్ఫరాజ్ ఖాన్, మాట్ హెన్రీ, రాహుల్ చాహర్, జాక్ ఫౌల్క్స్ ఉన్నారు.

## ఐపీఎల్‌లో ఎంపీ కొడుకు..ధర ఇదే..

అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసే కొన్ని సంఘటనలు జరిగాయి. ముఖ్యంగా కోల్‌కతా నైట్‌రైడర్స్ భారీ బిడ్డింగ్స్‌తో ఆశ్చర్యపరిచింది. రూ. 64.30 కోట్ల భారీ పర్సుతో వేలంలోకి దిగిన కేకేఆర్.. మొత్తం 13 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. కేకేఆర్ ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను ఏకంగా రూ.25.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసి సంచలనం సృష్టించింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ రికార్డు సృష్టించాడు. అలానే చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఇద్దరు అన్ క్యాప్డ్ ప్లేయర్లను చెరో రూ.14 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. మొత్తంగా ఐపీఎల్ 2026 మినీ వేలం పలువురు ప్లేయర్లకు కాసుల పంట పండించింది. ఈ వేలంతో ఓ ఎంపీ కొడుకు ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. కోల్‌కతా జట్టు కొనుగోలు చేసిన మొత్తం 13 మంది ఆటగాళ్లలో స్వతంత్ర ఎంపీ రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ కుమారుడు సార్థక్ రంజన్ కూడా ఉన్నాడు. 29 ఏళ్ల సార్థక్‌ను రూ.30 లక్షల కనీస ధరకు కోల్‌కతా కొనుగోలు చేసింది. అతడు ఐపీఎల్‌కు ఎంపిక కావడం ఇదే తొలిసారి. ఇతడు దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీ తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఇక తన కుమారుడు ఐపీఎల్‌కు ఎంపిక కావడం పట్ల పప్పు యాదవ్ ఆనందం వ్యక్తం చేశాడు. పప్పు యాదవ్ బీహార్ లోని పూర్ణియా పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 2024 ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందాడు.

## సర్ఫరాజ్‌ఖాన్ ఎమోషనల్ పోస్ట్

అబుదాబీ వేదికగా ఐపీఎల్ మినీ వేలం జరిగింది. ఈ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో భారత బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్ చేరారు. అతడిని రూ. 75 లక్షల కనీస ధరకు సొంతం చేసుకుంది. దాదాపు రెండేళ్ల తర్వాత తిరిగి ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇవ్వనుండటంతో సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ చేశారు. నాకు కొత్త జీవితాన్ని ఇచ్చినందుకు సీఎస్‌కేకు చాలా చాలా ధన్యవాదాలు' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక వీడియోకు క్యాప్షన్ ఇచ్చాడు.



## టాస్ పడకుండానే నాలుగో టీ20 రద్దు

లక్నో వేదికగా భారత్ , సౌతాఫ్రికా మధ్య ఇవాళ(బుధవారం) జరగాల్సిన నాలుగో టీ20 టాస్ పడకుండానే రద్దైంది. పొగమంచు కారణంగా మ్యాచ్ మొదలుకాకుండానే ముగిసిపోయింది. లక్నో నగరంతో పాటు మ్యాచ్ జరిగే స్టేడియాన్ని పొగమంచు కమ్మేయడంతో పలుమార్లు మైదానానికి వచ్చిన అంపైర్లు.. పరిస్థితిని పర్యవేక్షించారు. ఇవాళ సాయంత్రం 6.30 నిమిషాలకు టాస్ పడాల్సి ఉండగా.. పొగ మంచు కారణంగా తొలుత ఆలస్యమైంది. ఈ క్రమంలో వరుస విరామాల్లో అంపైర్లు వచ్చి సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా 6.50 నిమిషాలకు ఓసారి.. 7.30 నిమిషాలకు మరోసారి, 8 గంటలకు.. అనంతరం 8.30 నిమిషాలకు..



మైదానంలోకి వచ్చిన అంపైర్లు పరిస్థితిని సమీక్షించారు. ఈ క్రమంలో పిచ్‌పై కవర్లు కప్పి ఉంచాలని సూచించారు. అనంతరం 9 గంటలకు మరోసారి అప్లైరు రివ్యూ చేశారు. ఈ క్రమంలో మ్యాచ్ జరుగుతుందని ప్రేక్షకులు భావించారు. ఈసారి 9.25 నిమిషాలకు మరోసారి రివ్యూ చేస్తామని చెప్పి మైదానం వీడారు. ఈ క్రమంలో... 9.25 నిమిషాలకు మరోసారి మైదానంలోకి వచ్చి పరిస్థితి పరిశీలించిన తర్వాత మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో అభిమానులు నిరాశగా వెనుదిరిగారు. ఈ మ్యాచ్ రద్దు కావడంతో ఐదో టీ20 మ్యాచ్ ఇరు జట్లకు కీలకం కానుంది. డిసెంబర్ 19న అహ్మదాబాద్ వేదికగా ఐదో టీ20 మ్యాచ్ జరగనుంది.



## అలెక్స్ కేరీ సెంచరీ..ఆస్ట్రేలియా 326/8

యాషెస్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా మూడో టెస్టు మ్యాచులో ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ తలపడుతున్నాయి. ఐదు టెస్టు మ్యాచుల సిరీస్‌లో ఇప్పటికే రెండు గెలిచిన ఆసీస్ 2-0తో ముందంజలో ఉంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్.. తొలి రోజు ఆట ముగిసేసరికి 83 ఓవర్లు ఆడి 8 వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. ఆసీస్ వికెట్ కీపర్ అలెక్స్ కెరీ(106) అద్భుతమైన సెంచరీ నమోదు చేశాడు. స్టీవ్ స్మిత్ అనారోగ్యానికి గుర్వడంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన ఉస్మాన్ ఖవాజా(82) సూపర్ నాక్ ఆడాడు. అందివచ్చిన అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకున్నాడు. జోస్ ఇంగ్లిస్(32) పర్వాలేదనిపించాడు. ట్రావిస్ హెడ్(10), జేక్ వెదర్లాడ్ (18), లుబుషేన్(19), కామెరూన్ గ్రీన్(0), పాట్ కమిన్స్(13) తీవ్రంగా నిరాశపర్చారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి మిచెల్ స్టార్క్ 13, నాథన్ లైయన్ 0 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో



జోఫ్రా ఆర్చర్ 3, బ్రైడన్ కార్స్, విల్ జాక్స్ తలో రెండు, జోష్ టంగ్ ఒక వికెట్ పడగొట్టారు.

**కామెరూన్ డకౌట్**

అబుదాబీ వేదికగా మంగళవారం ఐపీఎల్ 2026 మినీ వేలం జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేలంలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్ భారీ ధర పలికాడు. రూ.25.20 కోట్లకు కేకేఆర్ జట్టు సొంతం చేసుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన విదేశీ ప్లేయర్ గా గ్రీన్ రికార్డు సృష్టించాడు. అతడి ప్రదర్శనపై అందరూ ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. అయితే వేలం ముగిసిన కొన్ని గంటల వ్యవధిలోనే తన పేలవ ప్రదర్శనతో క్రికెట్ ఫ్యాన్స్‌ను నిరాశపరిచాడు. రూ.25.20 కోట్ల ధర పలికిన కామెరూన్.. యాషెస్‌లో డకౌట్ అయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కామెరూన్ గ్రీన్ తన పరుగుల ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. 2 బంతులు ఎదుర్కొని జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో బ్రైడన్ కార్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఐపీఎల్ 2026 వేలలో భారీ ధర పలికిన గ్రీన్..డకౌట్ కావడంపై నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఐపీఎల్‌లో కూడా ఇలానే ఆడుతావా? కోల్‌కతా జట్టు భయపడుతోంది అంటూ పోస్ట్‌లు పెడుతున్నారు. గాయం కారణంగా గత ఐపీఎల్ సీజన్‌కు దూరంగా ఉన్న గ్రీన్.. ఈసారి కేకేఆర్ తరపున బరిలోకి దిగనున్నాడు. అయితే కామెరూన్ తనదైన రోజున ఒంటి చేత్తో జట్టును గెలిపించగలడు.

**◆ ఐపీఎల్‌లో రూ.25 కోట్లు..**

**కామెరూన్ గ్రీన్ డకౌక్**

**నల్ల బ్యాడ్జీలతో**

**ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ క్రికెటర్లు**

యాషెస్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్టు ప్రారంభమైంది. ఇరుజట్ల ప్లేయర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆటలో పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం 6.30 (స్థానిక కాలమానం ప్రకారం) ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బోండీ బీచ్‌లో యూదుల హనుక్కా వేడుక లక్ష్యంగా ఇద్దరు దుండగలు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడి.. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో మృతిచెందిన వారికి సంతాపం తెలుపుతూ ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ ఆటగాళ్లు చేతికి నల్ల బ్యాండ్లు ధరించారు. అలాగే స్టేడియంలోని ఇరు దేశాల జెండాలను సగం ఎత్తులోనే ఎగురవేశారు.


# ఏఐ చెత్తకు సపోర్ట్ చేయకండి

టెక్నాలజీని ఇతరులకు ఇబ్బంది కలిగించేలా దుర్వినియోగం చేయొద్దని నటి శ్రీలీల కోరారు. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను ప్రోత్సహించొద్దని అభ్యర్థించారు. 'నిజం చెప్పాలంటే ఇలా మాట్లాడటం అసౌకర్యమే. కానీ, దీని వెనుక ఉద్దేశం నెరవేరుతుందని ఆశిస్తున్నా' అంటూ ఎక్స్ వేదికపై పోస్ట్ పెట్టారు. "సోషల్ మీడియా ఖాతాదారులకు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నా. ఏఐతో సృష్టించే చెత్తకు సపోర్ట్ చేయకండి. టెక్నాలజీని అసభ్యతకు వాడటం దారుణం. టెక్నాలజీ అభివృద్ధితో జీవనం సులభమవ్వాలిగానీ, క్లిష్టంగా మారకూడదని నా అభిప్రాయం. ప్రతి అమ్మాయీ -ఎవరో ఒకరికి కూతురో.. మనవరాలు, సోదరి, స్నేహితురాలు, సహోద్యోగో అయి ఉంటారు. కళను తమ వృత్తిగా స్వీకరించి ఉండవచ్చు. ఇండస్ట్రీలో భాగస్వామి అయినందుకు సంతోషపడుతూ, రక్షణతో కూడిన వాతావరణం ఉందన్న నమ్మకాన్ని వారికి ఇవ్వాలి" అని కోరారు. "నాకున్న బిజీ షెడ్యూల్స్ కారణంగా ఆన్‌లైన్‌లో ఏం జరుగుతుందో



తెలుసుకోలేకపోతున్నా. అలాంటి కొన్నింటిని నా శ్రేయోభిలాషులు నా దృష్టికి తీసుకొచ్చారు. వారికి ధన్యవాదాలు. చాలా విషయాలను పెద్దగా పట్టించుకోను. నాకంటూ ఒక ప్రపంచముంది. అందులో జీవిస్తా. కానీ, నా దృష్టికి వచ్చిన విషయం మాత్రం నన్ను బాధించింది. నాతోటి నటీమణులు కూడా ఇలాంటి పరిస్థితే ఎదుర్కోవడం చూస్తున్నా. అందుకే నాతోపాటు, వారందరి తరపున నేను మీముందుకు వచ్చా. ప్రేక్షకులపై నాకు గౌరవం, నమ్మకం ఉన్నాయి. అందుకే, మాకు అండగా నిలబడమని అభ్యర్థిస్తున్నా. ఇక్కడి నుంచి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు" అని శ్రీలీల పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది సామాజిక మధ్యమాల్లో వైరల్ అవుతోంది.పలువురు నెటిజన్లు ఆమెకు మద్దతుగానిలుస్తూ కామెంట్లు పెడుతు న్నారు. ఏఐ సాయంతో సృష్టిస్తున్న అసభ్య కంటెంట్‌ను ప్రోత్సహించ వద్దని కోరుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే ఇటీవల ఆమె 'మాస్ జాతర'తో ప్రేక్షకులను పలకరించారు. శివ కార్తికేయన్‌తో కలిసి ఆమె నటించిన'పరాశక్తి' విడుదల కావాల్సి ఉంది. పవన్, హరీశ్ శంకర్ మూవీ -ఉస్తాద్ భగత్‌సింగ్ కూడా విడుదలకు సిద్ధమవుతోంది.

# రవి ప్రాజెక్టుకు చిరు వాయిస్?




రవితేజ హీరోగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లు. అయితే, సినిమాలో రవితేజ పాత్రను మెగాస్టార్ చిరంజీవి తన వాయిస్ ఓవర్‌తో పరిచయం చేయబోతున్నారట. సినిమాలో రవితేజ పాత్ర గురించి కొన్నిచోట్ల వాయిస్ ఓవర్ వస్తూ ఉంటుందని.. ఈ వాయిస్ ఓవర్‌ను మెగాస్టార్ చెప్పబోతున్నాడని టాక్. పైగా మెగాస్టార్ వాయిస్ ఓవర్ సినిమాపై బలమైన ముద్రను వేస్తోందని తెలుస్తోంది. ఇదిలావుంటే.. సినిమా డిజిటల్, శాటిలైట్ డీల్స్ కూడా పూర్తి అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. జీ గ్రూప్ భారీ మొత్తానికి సినిమా హక్కులను సొంతం చేసుకుందట. జీ 5 ఈ చిత్రాన్ని ప్రసారం చేయనుంది. జీ తెలుగు మరియు జీ సినిమా ఈ సినిమాని ప్రసారం చేయనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పిస్తున్న చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి.

# ఆస్కార్ షార్ట్స్‌లో 'హోమ్ బౌండ్'




ఇషాన్ కట్టర్, విశాల్ జెత్వా, జాన్వీకపూర్ కలిసి నటించిన సినిమా 'హోమ్ బౌండ్'. 'ది బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్' విభాగంలో భారత్ తరపున 'ఆస్కార్ 2026'కు అధికారిక ఎంట్రీ పొందిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా మరో ముందడుగు వేసింది. ఆస్కార్ ఎంపికలో కీలకమైన షార్ట్స్ జాబితాలో చోటు దక్కించుకొంది. ఈ విషయాన్ని నిర్మాణసంస్థ అధికారికంగా ప్రకటించింది. ఇది భారతీయ సినీరంగానికి మైలురాయి అని పేర్కొంది. తాజాగా 12 విభాగాల్లో పోటీ పడుతోన్న చిత్రాల షార్టులిస్టును అకాడమీ ప్రకటించింది. అందులో 'హోమ్ బౌండ్' ఉండడంతో సినీప్రియులు సంబర పడుతున్నారు. 'ది బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్' విభాగంలో మొత్తం 15 చిత్రాలను షార్ట్ లిస్ట్ చేశారు. తుది జాబితాలో వీటిని 5కు తగ్గించనున్నారు. తుది జాబితా జనవరి 22న ప్రకటించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 15న జరగనున్న ఆస్కార్ అవార్డుల వేడుకలో ఆ ఐదులో ఏదోక చిత్రం ఆస్కార్‌ను సొంతం చేసుకుంటుంది. ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డుల బరిలో తమ చిత్రం ఉండడంతో 'హోమ్ బౌండ్' టీమ్ ఆనందం వ్యక్తం చేసింది. నిర్మాత కరణ్ జోహార్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. సినిమాను ఆదరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలీసు కావాలనే తమ కలను సాధించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు కుల, మత వివక్షకు వ్యతిరేకంగా ఇద్దరు స్నేహితులు చేసిన పోరాటమే ఈ సినిమా కథాంశం. నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన ఏకైక భారతీయ చిత్రమిదే. ప్రస్తుతం ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

## విజయ్ ప్రాజెక్టులో
# ప్రీతి ముకుందన్

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా దర్శకుడు రవికిరణ్ కోలా తెరకెక్కించనున్న సినిమా 'రౌడీ జనార్దన'. తాజాగా ఈ ప్రాజెక్టునుంచి వినిపిస్తున్న అప్‌డేట్ ప్రకారం.. సినిమాలో స్పెషల్ సాంగ్‌ను డిజైన్ చేశారట. ఈ సాంగ్ కోసం కన్నప్ప ఫేమ్ 'ప్రీతి ముకుందన్'ని ఎంపిక చేసినట్టు టాక్. ఆమె ఈసాంగ్‌తో పాటు చిన్న పాత్రలోనూ కనిపించనుందట. మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది ప్రీతి ముకుందన్. మరిప్పుడు విజయ్ దేవరకొండతో స్టెప్స్ వేయడానికి రెడీ అవుతుంది యంగ్ బ్యూటీ. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు నిర్మిస్తున్న సినిమాలో సీనియర్ హీరో రాజశేఖర్ కూడా నటిస్తోన్న సంగతి తెలిసిందే. కాగా సినిమా కథ గ్రామీణ నేపథ్యంలో సాగనుంది. సినిమాలో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ నటించనుంది. సినిమాపై భారీ అంచనాలున్నాయి. సినిమాలో చాలా ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయన్నది చిత్రబృందం చెప్తోన్న మాట.

# ఇక.. ఆ ట్రెండ్ ఫాలో కాను

బిలియనీర్ల పెళ్లిళ్లలో ఇకపై తాను డ్యాన్స్ చేయనని బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా బిలియనీర్లు వారి వివాహ వేడుకల్లో సెలబ్రిటీలతో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారని.. ఈ ట్రెండ్‌ను ఇకపై తాను ప్రోత్సహించాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. బాలీవుడ్ అగ్రహీరోలు షారుక్‌ఖాన్, సల్మాన్ ఖాన్, రణ్‌వీర్ సింగ్‌లు ఇప్పటికీ ఆ ట్రెండ్‌ను ఫాలో అవుతున్నప్పటికీ.. తాను మాత్రం వారిలా డ్యాన్స్ చేయాలని అనుకోవడం లేదని వెల్లడించారు. "కెరీర్ ప్రారంభంలో వివాహ వేడుకల్లో పాల్గొని సరదాగా ఆడిపాడేవాడిని. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారాయి. అలా చేయడం నాకు అసౌకర్యంగా అనిపిస్తోంది. దానికి నా వయసు కూడా ఒక కారణం కావొచ్చు. మనల్ని మనం ఎంటర్టైనర్లుగా భావించి బంధువులు కానివారి పెళ్లిళ్లలో డ్యాన్స్ వేస్తే మన కుటుంబీకులు కూడా ఇబ్బందిపడతారు" అని సైఫ్ వెల్లడించారు. ఇటీవల ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన బిలియనీర్ కుమార్తె



పెళ్లిలోనూ పలువురు వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు పాల్గొన్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటులు హృతిక్ రోషన్, షాహిద్ కపూర్, రణబీర్ కపూర్లతో పాటు.. మాధురీ దీక్షిత్, జాన్వీకపూర్, కృతి సనన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తదితరులు ఆ వివాహ మహోత్సవంలో పాల్గొని సందడి చేశారు.

# 'ఓహ్'!.. అదే నా ధైర్యం!

తెలంగాణ శివారు మంచిర్యాలలోని మారుమూల ప్రాంతం రేచిని నుంచి బయలుదేరిన కుర్రాడు -తన కలను ఆవిష్కరిస్తూ తీసిన సినిమా 'ఓహ్!'. ఈనెల 19న థియేటర్లకు వస్తోంది. ట్రైలర్ కట్‌తోనే తాను చెప్పదలచుకున్న కాన్సెప్టును ఆడియన్స్ ముందుపెట్టి.. సినిమాకు జడ్జిమెంట్ ఇవ్వడంటోన్న సర్వ శాఖల -'లక్కీ'.. ఓహ్!పై పూర్తి నమ్మకంతో ఉన్నాడు. కొత్త దర్శకుడిగా ఎలా ఫీలవుతున్నారన్న ప్రశ్నకు. "సింపుల్‌గా హ్యాపీ. బట్, ఇదంతా రియల్ టీమ్ ఎఫర్ట్, స్పిరిట్. మా ప్రమోషన్స్‌కంటే సోషల్ మీడియాలో ప్రమోషన్స్ ఎక్కువ ఉండటం మా అదృష్టం. అఫ్‌కోర్స్ కథలో సహజత్వం, లాలిత్యం బాగా కనెక్టైందన్న భావన కలుగుతోంది. కులూ, మనాలిలాంటి లొకేషన్స్ చాలామంది చూపించినా.. నా ఫ్రేమ్స్ కాస్త భిన్నంగా ఉన్నాయని అంతా అంటుంటే.. ఉక్కిరిబిక్కిరి అవుతున్నా. 'సినిమా అంటే ఇది కదా! ఫ్రెండ్‌షిప్ ఇలా ఉండాలికదా' అంటూ యూత్ కామెంట్లు పెడుతుంటే.. 'ఓహ్! అని నేనే అనుకుంటున్నా (నవ్వుతూ). ఉద్యోగం వదిలి సినిమావైపు రావడానికి.. రొటీన్ కారణమేనా? అన్న ప్రశ్నకు.. ప్లీజ్, రొటీన్ అనొద్దు. తెగించి దిగినవాడు చాలా సవాళ్లే ఎదుర్కోవాలి. అలాంటి సవాళ్లు నాకూ తప్పలేదు. సినిమా వినోదమే, కాదనను. అంతకుమించి జీవితాన్ని పంచుకోవడంగా చూస్తున్నా. రేచిని గ్రామంనుంచి హైదరాబాద్ చేరేవరకూ.. నేను చూసిన ప్రతి మనిషి కథ.. ప్రతి భావోద్వేగాన్నీ కథలుగా చెప్పాలనిపిస్తోంది" అన్నాడు లక్కీ. ఫ్యామిలీ ప్రోత్సాహమెంత? అన్న ప్రశ్నకు.."ఇది మాత్రం సేమ్. ఇండస్ట్రీకి వెళ్తానంటే చాలామందిలాగే నా ఫ్యామిలీ కూడా భయపడింది. కానీ పట్టుదల చూసి ప్రోత్సహించింది. సినిమా తీయడానికి కథ గుండెల్లో ఉంటే చాలన్న ధైర్యంతో హైదరాబాద్‌కి వచ్చాను. కెమెరామెన్‌గా.. నిర్మాతగా.. దర్శకుడిగా.. క్రమశిక్షణతో అనుభవం సంపాదించిన తరువాతే.. చిన్న బడ్జెట్‌తో నా కథను ప్రేక్షకులకు చెప్పే ప్రయత్నం చేస్తున్నా" అంటున్నాడు 'ఓహ్!' దర్శకుడు లక్కీ ఏకారి.

